సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.

న్యూస్-9 ®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 123 | వెల : 4 | శుక్రవారం 18 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

- రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా
- గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం



**న్యూఢిల్లీ,ఏప్రిల్17 :** గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న

వివరాలు 2లో

# బిజెపిని ఓడించడమే మా ప్రథమ లక్ష్యం

- కేసులతో కాంగ్రెస్ అగ్రనేతలను ఇరికించేయత్నం
- ఇడి కార్యాలయం ముందు ధర్నాలో మీనాక్షి నటరాజన్

**హైదరాబాద్,ఏప్రిల్17 :** బీజేపీని ఓడ గొట్టడమే మా లక్ష్యం అని కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చెప్పారు. నేషనల్ హెరాల్డ్ కేసు చార్జ్‌షీట్‌లో రాహుల్ గాంధీ, సోనియా గాంధీల పేర్లు చేర్చడంపై కాంగ్రెస్ శ్రేణులు అగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వెంకట్, మాజీ ఎంపీ విహెచ్‌తో పాటు- తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ



తప్పుడు వ్యవహారాలపై పోరాటం చేస్తుం దని ప్రకటించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోడీకి తగిన సందేశాన్ని

వివరాలు 2లో

### జగన్ అక్రమాస్తుల కేసులో

# కీలక పరిణామం

- దాల్మియా సిమెంట్‌ఆస్తులను అటాచ్ చేసిన ఇడి



**అమరావతి,ఏప్రిల్ 17:** జగన్ అక్రమా స్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసు కుంది. దాల్మి యా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది.

వివరాలు 2లో

# యంగ్ గ్లోబల్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు



**అమరావతి,ఏప్రిల్ 17:** దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు

వివరాలు 2లో

# రాష్ట్రంలో అభివృద్ధికి ఊతమివ్వండి

- మెట్రో విస్తరణకు రూ.11,693 కోట్లు రుణమివ్వండి
- జైకా ప్రతినిధులతో సిఎం రేవంత్ భేటీ



**హైదరాబాద్,ఏప్రిల్17:** రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జైకా తో చర్చలు జరిపింది. జపాన్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ జైకా ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ముఖ్య మంత్రితో పాటు- ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావే శంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం

వివరాలు 2లో



2లో

## ఎస్సీ వర్గీకరణపై ఎపి ప్రభుత్వం ఆర్డినెన్స్

- సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ

# ఆయారామ్..గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే

- ఇందిర నుంచే ఫిరాయింపుల దుర్మార్గం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్17:** పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయి ంపుల సంస్కృతి తీసుకొచ్చిందే ఇందిరాగాంధీ అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ...ఫిరాయింపుల ద్వారా అపహాస్యం చేశారని అన్నారు. ఈ దేశంలో ఆయా రామ్.. గయా రామ్ ఫిరాయింపుల సంస్కృతిని తీసుకువచ్చింది హర్యానాలో నాటి

వివరాలు 2లో



# ఆక్రమిత కాశ్మీర్ నుంచి ఖాళీ చేయండి

- పాక్‌కు అల్టిమేటమ్ ఇచ్చిన భారత్

**న్యూఢిల్లీ,ఏప్రిల్17:** కశ్మీర్ గురించి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం గట్టిగా జవాబు ఇచ్చింది. చట్టవిరుద్ధంగా ఆక్రమించిన కాశీ÷-మర్ భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్ తో దాయాదికి ఉన్న సంబంధమని స్పష్టం చేసింది. ముందుగా ఆక్రమిత కాశ్మీర్‌ను కాళీ చేయాలని డిమాండ్ చేసింది. విదేశీ భూభాగం జీవనాడి ఎలా అవుతుందని, కశ్మీర్ భారత భూభాగం, అంతర్భాగమని తేల్చిచెప్పింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడారు పాకిస్థాన్ రాజధాని

వివరాలు 2లో

# భూభారతితో ప్రతి రైతుకు భద్రత

- గతంలో ధరణిలో అనేక మోసాలు
- లోపాలు సరిదిద్ది పారదర్శక చట్టం తెచ్చాం
- భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి



**నారాయణపేట,ఏప్రిల్17:** ధరణి చట్టం ద్వారా రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు భవిష్యత్తులో రాకుండా భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతులకు భద్రత కల్పిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూములున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పొంగులేటి అన్నారు. ధరణిలో తమ భూమి నమోదు కాలేదని భారాస నేతలే చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్‌లో 'భూభారతి'పై

వివరాలు 2లో

# కాంగ్రెస్ నేతలను బిజెపి భయపడుతోంది

- అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు
- 2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్,ఏప్రిల్17:** కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జీషీట్ కు నిరసనగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్ర్య ఉద్యమంలో

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట -టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

# యంగ్ గ్లోబల్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయడుకు సీఎం చంద్ర బాబు నాయుడు స్పందించారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మన దేశానికి.. మరి ముఖ్యంగా మన తెలుగు జాతికి గర్వ కారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నారంటూ రామ్మోహన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇది దేశంలోని యూవతకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన రాష్ట్రంతోపాటు- దేశ పురోగతికి కృషి చేస్తూ.. ప్రపంచ వేదికపై భారత్ స్వరాన్ని వినిపిస్తూ.. ఆయన నిరంతరం విజయాలను సాధించాలని కోరుకొంటు-న్నట్లు- సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ ఏడాది జనవరిలో యూరప్‌లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగిం ది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సీఎం చంద్ర బాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, టీ-జీ భరత్‌లు హాజరయ్యారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కేంద్రమంత్రులు సైతం వెళ్లారు. వారిలో కేంద్ర మంత్రి రామ్మో హన్ నాయుడు ఉన్నారు. అయితే ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్టానికి భారీగా పెట్టు-బడులు వచ్చాయి.

# జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

(మొదటి పేజీ తరువాయి)

కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నాయని సీబీఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సీబీఐ 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది. రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు, రూ.55 కోట్లు- హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు- అభియోగం మోపింది. సీబీఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన అస్తులను అటాచ్ చేసింది.

# కాంట్రాక్ట్ టీచర్ల గాంధీభవన్ ముట్టడి

## - పోస్టులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

**హైదరాబాద్,ఏప్రిల్17):** తెలంగాణ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ గాంధీభవన్‌ను ముట్టడించారు. మొత్తం 12 విశ్వవిద్యాలయాల్లో సుమారు 1,400 మంది కాంట్రాక్ట్ టీచర్లు పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రా క్ట్ టీ-చర్స్ జేఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ సామర్ల విజయేందర్ రెడ్డి నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాటలను మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది గడుస్తున్నా, ఈ విషయంపై ఏ ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంట్రాక్ట్ టీ-చర్లు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారని, తమ కుటు-ంబాలను పోషించలేని దుస్థితి నెలకొన్నదని ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు కూడా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, అందుకే చివరికి రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇప్పటి-కై-నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, తమ హామీలను నిలబెట్టు-కుని యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్


# బిజెపిని ఓడించడమే మా ప్రథమ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

పంపినట్లు ఆమె తెలిపారు. మోడీ సర్కార్ కక్షపూరిత రాజకీయాలు చేస్తూ, రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చింది. ఇప్పుడు దేశంలో ఆందోళన పరిస్థితి నెలకొంది. భవిష్యత్తు తరానికి మంచి జరుగుతుందో లేదో అనే భయం ప్రజల మదిలో పెరిగిందన్నారు. కుంభమేళా సందర్భంలో కూడా కుల వివక్ష చూపించారని మండిపడ్డారు. హిందూ రాష్ట్రంలో పేద గుడిసెలో నివసించే ప్రజలను చెత్త వేసేదగ్గర, డంపింగ్ యార్డ్ వద్ద ఉంచుతారు. ఈ సమయములో వారు హిందువులా కాకుండా మానవత్వాన్ని కోల్పోతారని ఆమె అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడినప్పుడు, కేంద్రం వారిని ఈడీ కేసులతో వేధించడంతో పాటు విచారణలు పెట్టి హరితమైన పరిస్థితులను తయారు చేస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కులగణన , ఎస్సీ వర్గీకరణలాగా రాహుల్ గాంధీ దేశమంతటా ఇదే విధానం కోరుకుంటు-న్నారని ఆమె తెలిపారు. ఈ దేశంలో సమానత్వాన్ని, సామాజిక న్యాయం అందించాలంటే కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె అన్నారు. నేషనల్ హెరల్డ్, ఒక నాన్ ప్రాఫిట్ సంస్థగా, అవినీతి లావాదేవీలు జరపలేదని చెప్పడం వాస్తవమేనని, కానీ ఈడీ మాత్రం మనీలాండరింగ్ కేసులు ఎక్కించేసిందని ఆమె మండిపడ్డారు. ఇటు-వంటి పరిస్థితులు గతంలో కూడా ఉండే, అప్పట్లో ఇందిరా గాంధీ పోరాటం చేశారు. ఇప్పుడు మన వంతు అని ఆమె వ్యాఖ్యానించారు. ట్రంప్ నిర్ణయాలపై మోడీ ఎందుకు మౌనంగా ఉంటు-న్నారు? ఆయన ట్రంప్ స్నేహితుడే కదా. అయితే, ట్రంప్ నిర్ణయాలతో దేశానికి నష్టం జరుగుతుంటే మోడీ ఎందుకు మాట్లాడకుండానే ఉంటారు? అని ఆమె ప్రశ్నించారు. ధనికుడు అయినా, పేదుడు అయినా, వారి ఓటు- విలువ ఒక్కటే అని, సామాజిక న్యాయం అందరికీ సమానంగా అందాలంటే, కొత్త నినాదంతో ముందుకు సాగాలన్నారు అదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆమె తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా పోరాటమని ఆమె ఉద్ఘాటించారు.

# ఎస్సీ వర్గీకరణపై ఎపి ప్రభుత్వం ఆర్డినెన్స్

## ● సిఎస్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ



**అమరావతి, ఏప్రిల్ 17:** చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో గురువారం రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మరోపైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు- ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ పక్రియ పూర్తి కావడానికి సహకరించినందుకు వారికి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. 16వ తేదీన వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన, న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పక్రియలో అతి ముఖ్యమైన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

# భూభారతితో ప్రతి రైతుకు భద్రత

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ధరణి లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు. వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. భూభారతి బిల్లు అసెంబ్లీలో పెడితే మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాం. భూ భారతి చట్టం దేశంలోనే రోల్‌మోడల్ కాబోతోంది. ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకే ప్రజలు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారు. ఒక్క రూపాయి లేకుండా దరఖాస్తు చేసే అవకాశం వచ్చింది. పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది. గతంలో కొల్లగొట్టిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతాం. అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు ఇస్తాం. కోర్టులో లేని భూముల సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరిస్తాం. గతంలో పాసు పుస్తకం ప్రకారం కాకుండా భూమి ఎక్కువో.. తక్కువో ఉండేదని పొంగులేటి అన్నారు. అయితే నాటి ధరణికి, నేటి భూభారతికి పోలికే లేదన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పథకాల అమలును ప్రతిపక్షాలు ఓర్వడం లేదన్నారు. ధరణిలో సమస్యలున్నాయి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చెప్పారన్నారు. ధరణిని అడ్డం పెట్టు-కుని బీఆర్ఎస్ లక్షలాది ఎకరాలు కొల్లగొట్టిందని ఆరోపించారు. భూ భారతితో సమస్యలు తీరుస్తామన్నారు పొంగులేటి శ్రీనివాస్. ఒక్క పైసా చెల్లించకుండానే భూ సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. అధికారులే ప్రజల దగ్గరకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. పేదల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల భూ సమస్యలను తెలుసుకోవడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో నాలుగు మండలాలు పైలట్ ఎంపిక చేసాం. మద్దూరు నేలకొండపల్లి ములుగు కామారెడ్డి జిల్లా కలెక్టర్లు అన్నీ మండల పర్యటించి భూభారతిపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. మే 1 నుంచి ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని రాష్ట్రవ్యాప్తంగా మిగతా 28 జిల్లాలో పైలట్ మండలాలుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారు. జూన్ 2న నాలుగు పైలెట్ మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు. మోడల్ మండలాల మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోకి రెవెన్యూ అధికారులు సందర్శిస్తారని అన్నారు. స్థానిక నాయకులు, అధికారులు కార్యమ్రంలో పాల్గొన్నారు.

# ఆక్రమిత కాశ్మీర్ నుంచి ఖాళీ చేయండి

(మొదటి పేజీ తరువాయి)



ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ.. కశ్మీర్ విషయంలో మా వైఖరి సరైనది. ఆ ప్రాంతం మా జీవనాడి. దానిని మేం మర్చిపోలేమని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే భారత్ స్పందన వచ్చింది. ఈ అంశంలో మనదేశం ఎప్పటికప్పుడు తన వైఖరిని బలంగా వినిస్తోంది. కఆక్రమిత కాశ్మీర్ నుంచి పాక్ వెళ్లిపోవడమే ఇప్పుడున్న ప్రధాన డిమాండ్ అన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పొరుగుదేశం అక్కడ ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నడిపిస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు. అందుకే ఆ ప్రాంతంలో ఉగ్రవాద వ్యాపారాన్ని సాగిస్తోందన్నారు. ఇటీవల ఐరాస వేదికగా భారత్ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితిలో శాంతి పరిరక్షణ సంస్కరణలపై జరుగుతున్న చర్చల్లో జమ్మూకశ్మీర్‌పై అనవసర ప్రస్తావన తీసుకొచ్చిన దాయాదికి న్యూదిల్లీ గట్టిగా చురకలంటించింది.భారత కేంద్రపాలిత ప్రాంతమైన కశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధి మరోసారి అనవసర వ్యాఖ్యలు చేశారు. ఇలా పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం వల్ల వారు చేసే చట్టవిరుద్ధ వాదనలు నిజమైపోవు. ఇలాంటి ప్రయత్నాలతో వారు ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరు. జమ్మూకశ్మీర్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఈ ప్రాంతంలోని కొంత భూభాగం ఇప్పటికీ పాక్ ఆక్రమణలోనే ఉంది. దాన్ని ఖాళీ చేయాల్సిందేనని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ హితవు పలికారు.ప్రపంచ ఉగ్రవాద

# రాష్ట్రంలో అభివృద్ధికి ఊతమివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షిం చేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్లు-. రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రో తో పాటు- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరియు కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు-, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ఆయారామ్..గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరా గాంధీ. 2004లో కాంగ్రెస్ పార్టీతో కలిసి మేం పోటీ- చేశాం. 26 మంది ఎమ్మెల్యేలు మా పార్టీ తరపున గెలిస్తే అందులో పది మందిని కాంగ్రెస్ పార్టీ గుంజుకుంది. తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్. మొన్నటికి మొన్న మా ఎమ్మెల్యేలను కూడా కాంగ్రెస్ గుంజుకుంది అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ పడగొట్టాల్సిన అవసరం లేదు. ప్రజల్లోనే తిరుగుబాటు వచ్చి కూలిపోతుంది. రేవంత్ రెడ్డి చేస్తున్న లుచ్చా పనులకు ప్రజలే బుద్ధి చెప్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి. రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా ఉండాలి. అలా అయితే మరో 20 ఏళ్ల వరకు ఎవరు కాంగ్రెస్‌కు ఓటు వేయరు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచన ఎజెండా మాకు లేదు. అవసరమైతే ఈ ప్రభుత్వాన్ని ప్రజలే రోడ్డుపై నిలదీస్తారు.. ఇంతకంటే పెద్ద పెద్ద నియంతల్ని ప్రజలు మట్టిలో కలిపారు అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఓ పిరికి సన్నాసి. దర్శనం వెంకటయ్య అనే ఒక దళిత వృద్ధున్ని తీసుకుపోయి జైల్లో పెట్టించాడు. సోషల్ మీడియా కంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉంది. ప్రజలు విమర్శిస్తే ఫీడ్ బ్యాక్ లాగా తీసుకోవాలి. అదే ప్రజాస్వామిక స్ఫూర్తి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ నేతలను బిజెపి భయపడుతోంది

(మొదటి పేజీ తరువాయి)



నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మల్సీ అద్దంఇక దయాకర్ విమర్శించారు. బ్రిటీష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ-పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన కుటుంబాన్ని ఈ రోజు కక్షపూరితంగా టార్గెట్ చేయడాన్ని అడ్డగొట్టాలని, ప్రజలు దీనిపై స్పందించాలని దయాకర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సొంత ఇల్లు లేకపోయినా, దేశాన్ని త్యాగాలు చేస్తూ సేవ చేస్తున్నారు. అలాంటి వారి పై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఒక్కటవుతారని హెచ్చరించారు. 2029లో బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి గద్దె దించి తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్ర దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని రాజకీయంగా తొలగించాలన్న కుట్ర అని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్

# శ్రీ సిద్ధార్థ లో విద్య-చిన్నారుల ఉత్తమ ర్యాంకులకు అడ్డా




**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట చుట్టు ప్రక్కల మండలాల తల్లి దండ్రులకు ముఖ్య గమనిక విస్సన్నపేట, నూజివీడు,తిరువూరు,విద్యారంగ చరిత్రలో నాడు,నేడు,రేపు ఎప్పటికీ శ్రీ సిద్ధార్థ దే అగ్రస్థానం,గత 36 సంవత్సరాలుగా కేజీ నుండి పీజీ వరకు ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులు ఇక్కడ చదివి అనేక రంగాలలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని ఈ ఈ విద్యా సంస్థలో చదివిన ప్రతి విద్యార్థిని విద్యార్థి అత్యుత్తమ శిఖరాలను అందిపుచ్చుకొని బంగారు భవిష్యత్తు సాధించి ఖండాంతరాలలో రాణిస్తున్నారు అని చెప్పటంలో సందేహం లేదు, గ్రామీణ స్థాయిలో కార్పొరేట్ కి దీటుగా నిలబడిన శ్రీ సిద్ధార్థ కి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించటం అనేది శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థ కి వెన్నతో పెట్టిన విద్య,బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో విద్యను అందించటం ఒక్క శ్రీ సిద్ధార్థ కే సాధ్యం,ఇలాంటి విద్యా సంస్థ విస్సన్నపేటలో నెలకొల్పటం వలన ఎందరో విద్యార్థులకు చదువును దగ్గర చేసిన ఘనత శ్రీ సిద్ధార్థ చైర్ పర్సన్ శ్రీ మేడా మోహనరావుకి దక్కుతుందని ఈ విద్యా సంస్థలో చదివిన పూర్వ విద్యార్థులు ప్రస్తావించటం గమనార్హం.విద్యార్థులకు మంచి విద్యను అందించే ఏకైక విద్యా సంస్థ శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థ మాత్రమే అలాగే అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఉండటం ప్రత్యేక విశేషం ప్రతి విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ,సువిశాల క్రీడా మైదానం అధునాతన విద్యా ప్రమాణాలతో డైరెక్టర్స్ మేడా హర్షా,దీప్తి ల సారథ్యంలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థలో మీ చిన్నారులను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వెయ్యాలని సౌకర్యవంతమైన హాస్టల్ వసతి ఉండటం అదృష్టంగా భావించి ఇక్కడ చదివిన పూర్వ విద్యార్థినీ విద్యార్థులు భావిస్తున్నారు.

# అక్రమ మట్టి తోలకాలపై ఉక్కు పాదం

## తహశీల్దార్ కె లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని విస్సన్నపేట మండలం వీరరాఘవపురం గ్రామంలో గాజుల చెరువులో అక్రమముగా మట్టి తోలుతున్నారు అనే సమాచారంతో రెవెన్యూ సిబ్బంది వెంటనే సంబంధిత స్థలానికి సిబ్బంది వెళ్లి పుట్రేల గ్రామానికి చెందిన వ్యక్తి యొక్క జెసిబి వాహనాన్ని పట్టుకొని మండల కార్యాలయానికి కేసు నిమిత్తం తీసుకురటం జరిగింది,మండలంలో ఎవరైనా అక్రమంగా మట్టి తోలకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆధారాలతో కూడిన అనుమతి లేనిదే ఎలాంటి మట్టి తౌలకాలు జరపరాదని తహసిల్దార్ లక్ష్మీ కళ్యాణి తెలిపారు.

# విస్సన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలన యంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** తిరువూరు నియోజకవర్గంలోని విస్సన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలన టానికి విచ్చేసిన తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆసుపత్రి వైద్యుల సమావేశంలో ఆసుపత్రి యొక్క విధి విధానాలు గురించి అడిగి తెలుసుకోవటం జరిగింది ఈ సందర్భంగా ఆసుపత్రికి కావలసిన పరికరాలు అలాగే మౌలిక సదుపాయాలు గురించి వైద్యులు వివరించటం జరిగింది ఇందులో భాగంగా విద్యుత్తు లోవోల్టెగ్ సమస్యను, ఎక్స్ రే లాబొరేటరీ ఏర్పాటు,ఆసుపత్రి పాత బిల్డింగ్ యొక్క అవశ్యకతను మెరుగుపరచుట,అబులెన్స్ ఏర్పాటు,రేడియాలజీ మొదలగు వాటి గురించి చర్చించటం జరిగింది సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేసి అభివృద్ధి చేయటానికి ప్రయత్నం చేస్తాను అని శాసన సభ్యులు చెబుతూ ఇంకేమైనా సమస్యలు అవసరాలు ఉంటే తమ దృష్టికి తేవాలని తెలియచేసారు.అనంతరం రోగులను పలుకరించి ఆరోగ్యం సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మురుగుల ప్రసాద్,సాంబారు నాగలక్ష్మి,గరిమెళ్ళ లోకేశ్వరరావు,బదరీనాథ్,స్టాలిన్,యం ప్రభాకర్,బిజెపి జిల్లా నాయకులు మరియు జర్నలిస్టు మేడా కమలాకర్, జనసేనా అధ్యక్షులు యాసిన్,బిజెపి మండల అధ్యక్షులు మధు, జనసేన వీర మహిళా మౌలిక,నందమూరి వెంకటేశ్వరరావు,కిషోర్,హరీష్, గరిమెళ్ళ.రామ్మోహన్,యం నవీన్,నారాయణ,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో మాస్టర్ అరుణ్ కార్తీక్ బర్త్‌పుడి




**కీసర, ఏప్రిల్ 17(న్యూస్ 9):**పద్దెనిమిది దేశాల నుండి 1046 మంది సంగీతకారులు కీబోర్డ్‌లో "సరలీ-స్వరాస్" ఆడటంతో పాటు ఆన్‌లైన్‌లో ఒక్క గంటలో అప్‌లోడ్ చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో దమ్మాయిగూడకు చెందిన మాస్టర్ అరుణ్ కార్తీక్ బర్త్‌పుడి స్థానం సంపాదించారు. ఈ నెల 14న హైదరాబాద్‌లో మణికొండలోని తన గురువు డి. వేణుగోపాల్ చేతుల మీదుగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సర్టిఫికేట్, బంగారు పతకాన్ని అందుకున్నారు. గత డిసెంబరు ఒకటిన హోలెల్ మ్యూజిక్ స్కూల్ నిర్వహించిన ఆన్‌లైన్ సంగీత పోటీలలో ఆయన పాల్గొన్నారు. అరుణ్ కార్తీక్ కీసరలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్నాడు.

# కంచగచ్చిబౌలిలో పచ్చదనాన్ని పునరుద్ధరిస్తారా ? లేక జైలుకెళ్తారా?



**హైదరాబాద్ :** కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిలో రాష్ట్ర ప్రభుత్వం చెట్లు కొట్టేసే అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దీనితో ఏప్రిల్ 3న సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఈ అంశంపై సుప్రీం ఆదేశాల మేరకు 263 పేజీలతో కూడిన సుదీర్ఘ అఫిడవిట్‌ను తెలంగాణ ప్రభుత్వం సమర్పించింది. సుమోటో కేసుతోపాటే బీ ద చేంజ్ వెల్ఫేర్ సొసైటీ సైతం దాఖలు చేసిన పిటిషన్లపై బుధవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మాసిహలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. "కంచగచ్చిబౌలిలోని వందెకరాలను పునరుద్ధరిస్తారా ? లేక జైలుకెళతారా?" అంటూ అధికారులను సూటిగా ప్రశ్నించింది. చెట్ల నరికివేతను సమర్థించుకోవద్దని హెచ్చరించింది. కంచ గచ్చిబౌలిలో చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? లేదా? అనే ప్రశ్నకు సూటిగా జవాబివ్వాలని నిలదీసింది. "మీరు పెద్దఎత్తున చెట్లను కొట్టివేస్తే ఆవాసం కోసం జంతువులు పరుగులు తీశాయి. వాటిని వీధికుక్కలు తరిమాయి. దీనికి సంబంధించిన వీడియోలు చూసి మాకెంతో ఆందోళన కలిగింది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది."పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభివృద్ధికి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం అవసరం. ఇష్టమొచ్చినట్టు పర్యావరణాన్ని ధ్వంసం చేస్తామంటే ఊరుకునేది లేదు. ఆ వందెకరాలనూ ఎలా పునరుద్ధరిస్తారో చెప్పండి. లేదంటే జైలుకెళ్లేందుకు సీఎస్ సహా అధికారులు సిద్ధంగా ఉండాలి. అక్కడే కొలను దగ్గర ఆరు నెలల్లో తాత్కాలికంగా జైలు నిర్మించి అందరినీ అందులో ఉంచుతాం." అంటూ తీవ్రస్థాయిలో మండిపడింది. తెలంగాణలో వాల్టా చట్టం ఉందని, దాన్ని సైతం విస్మరించారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనికి జస్టిస్ గవాయి అనుమతులు తీసుకోకపోతే సీఎస్ సహా సంబంధిత అధికారులు అందరినీ జైళ్లకు పంపించాల్సి ఉంటుందని హెచ్చరించారు. చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారో లేదో చెప్పాలని, అంతేతప్ప వందెకరాల్లో చెట్లను తొలగించడాన్ని సమర్థించుకోవద్దని హెచ్చరించారు.పర్యావరణ పరిరక్షణలో రాజీ పడే ప్రసక్తే లేదని విచారణ సందర్భంగా ధర్మాసనం స్పష్టం చేసింది. "చెట్ల నరికివేత తీవ్రమైన అంశం. పర్యావరణ పరిరక్షణకు వ్యతిరేకంగా చెట్లను నరికివేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పండి. వారాంతపు సెలవుల్లో మూడు రోజుల్లో అంత హడావుడిగా చెట్లు కొట్టాల్సిన అవసరం ఏమొచ్చింది? డజన్ల కొద్దీ బుల్‌డోజర్లతో అడవిని వంద ఎకరాల్లో అత్యవసరంగా తొలగించాల్సిన అత్యవసమేంటో చెప్పండి? సరిహద్దుకు సులభమైన అనుసంధానం కల్పించే, దళాల కదలికను తెలిపే చార్‌ధామ్ రోడ్ల వంటి ముఖ్యమైన ప్రాజెక్టుల కోసం కూడా కేంద్ర ప్రభుత్వం ఈ కోర్టులో సంవత్సరాల తరబడి పోరాడాల్సి వచ్చింది.మహారాష్ట్రలో సచివాలయ నిర్మాణం కేసు రెండు దశాబ్దాలుగా సుప్రీంకోర్టులో ఉంది" అని పేర్కొంది. ముంబై, చెన్నై, హైదరాబాద్ వంటి మహా నగరాల్లోని అటవీ భూములను కాపాడుకోపోతే ఎలా? అని ధర్మాసనం ప్రశ్నించింది. తమకు ప్రభుత్వాల గురించి ఆందోళన లేదని.. కేవలం మూడు రోజుల్లో 100 ఎకరాలను నాశనం చేయడానికి డజన్ల కొద్దీ బుల్‌డోజర్లను మోహరించడం గురించి మాత్రమే తాము ఆందోళన వ్యక్తం చేస్తున్నామని పేర్కొంది. "అవసరమనుకుంటే.. వందెకరాలే కాదు, అక్కడ 2,400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టొద్దని ఆదేశాలివ్వాల్సి వస్తుంది" అని ధర్మాసనం హెచ్చరించింది.

# మున్సిపల్ శుభ్రత పనులపై అలసత్వం వహిస్తే ఇక సహించబోయేది లేదు

**- ప్రతి 48 గంటలకొకసారి పట్టణ పరిశుభ్రత పనుల పురోగతిపై సమీక్ష సమావేశం ఉంటుంది, అలసత్వం వహించిన వారిపై శాఖా పరమైన చర్యలు ఉంటాయి....**



**మిర్యాలగూడ 17 ఏప్రిల్,( న్యూస్ : 9 )** నల్లగొండ మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం నందు గురువారం సంబంధిత ప్రభుత్వ అధికార సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ లతో మిర్యాలగూడ పట్టణంలోని పారిశుధ్యం,డ్రైనేజ్,వాటర్, ఎలక్ట్రికల్ సప్లయ్,స్ట్రీట్ లైట్స్ మొదలగు ఇతర కార్యక్రమాల పురోగతిపై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ప్రజలు రద్దీగా ఉండే ప్రధాన ప్రాంతాలైన డాక్టర్స్ కాలని,నేతాజీ కూరగాయల మార్కెట్, బస్టాండ్ తోపాటుగా ఇతర ప్రదేశాల్లో డ్రైనేజ్,చెత్త లేకుండా పరిశుభ్రత ఉండాలని సూచించారు.అలాగే పట్టణంలో స్ట్రీట్ లైట్స్ లేని ప్రతీ వార్డ్ లో వీలైనంత త్వరగా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని పట్టణంలో దోమలు అధికంగా ఉన్నాయని పలువురు ఫిర్యాదు చేస్తున్నారు కావున పట్టంలోని ప్రధాన కాలువలను జెసిబిలతో శుభ్రం చేయాలని సూచించారు.అంతేకాకుండా పట్టణంలో నీటి సమస్యలు ఎక్కడ ఉన్నా తక్షణమే పరిష్కరించాలని ప్రతిసారి మీటింగ్ లో చెప్పడం తిరిగి వెళ్లి పోవడం జరుగుతుందని కానీ పట్టణంలో ఆశించినంతగా మార్పు కనిపించట్లేదని అసహనం వ్యక్తం చేస్తూ ఇకపై అలా ఉండదని సంబంధిత అధికారులకు,సిబ్బందికి తెలియజేస్తూ తమ విధుల పట్ల అలసత్వం వహిస్తే వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తీవ్రంగా హెచ్చరించారు.అలాగే ప్రతి 48 గంటలకు ఒకసారి డే బై డే మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనుల తోపాటుగా పరిశుభ్రతపై సమీక్ష సమావేశాలు జరుగుతాయని ఈ సమావేశంలో రోజువారి చేసిన పనుల పురోగతిపై మాకు నివేదికలు అందించాలని ఆదేశించడం జరిగింది.ఈ మూడు నెలల్లో మిర్యాలగూడ పట్టణంలో మార్పు ఖచ్చితంగా కనిపించాలని అంతేకాకుండా ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా పనిచేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటుగా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో మోసం చేసి లైంగిక దాడి

## నిందితుడికి పదేళ్ల శిక్ష



**రాచకొండ కమిషనరేట్, ఏప్రిల్ 17(న్యూస్ 9):** ప్రేమ పేరుతో మైనర్ బాలికను మోసం చేసి వివాహం చేసుకుని, లైంగిక దాడికి పాల్పడిన జంగం నరేందర్ అనే నిందితుడికి పోక్సో చట్టం ప్రకారం పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రంగారెడ్డి జిల్లా ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. 2018లో ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న నరేందర్, అదే ప్రాంతానికి చెందిన మైనర్ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. అనంతరం ప్రేమ పేరుతో బాలికను అపహరించి వివాహం చేసుకున్నాడు. ఆపై ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై నమోదైన కేసులో నిందితుడు నరేందర్‌ను దోషిగా నిర్ధారిస్తూ న్యాయస్థానం ఈ తీర్పును వెల్లడించింది. కోర్టు నిందితుడికి రూ. 30,000 జరిమానా విధించడంతో పాటు, బాధితురాలికి రూ. 4,00,000 పరిహారం అందించాలని ఆదేశించింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సునీత మరియు డి. రఘు వాదనలు వినిపించారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయ ట్రస్టీ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం



**ఉప్పల్, ఏప్రిల్ 17(న్యూస్ 9):**కాప్రా డివిజన్ లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయ ట్రస్టీ బోర్డు ధర్మకర్తలు, గురువారం ప్రమాణ స్వీకారం చేశారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు దేవాలయ ఈ.ఓ కృష్ణమాచారి, ఇన్స్పెక్టర్ ప్రణీత్ ధర్మకర్తలుగా పొట్టు బాబురావు, పడమటి మల్లారెడ్డి, గుడి సత్యనారాయణ, ఉప్పల వినోద్ కుమార్, ఊర్ల శ్రీధర్ రెడ్డి, బాపది నరేందర్ గౌడ్ లతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, పజ్జూరి పావని రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నాగ శేషు, సీనియర్ నాయకులు కొత్త అంజి రెడ్డి, రాఘవ రెడ్డి, కేశెట్టి ప్రసాద్, పెద్ది నాగరాజు గుప్తా, పెద్ది శ్రీనివాస్ గుప్తా, నాగరాజు, భూపాల్ రెడ్డి అజీజ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం పై రైతుల కోసం నిర్వహించే అవగాహన సదస్సు



**హనుమకొండ జిల్లా...**హసన్పర్తి మండల పరిధి లోని ఎర్రగట్టుగుట్ట బాలాజీ గార్డెన్స్ నందు హసన్పర్తి మండల రైతులకు భూభారతి చట్టం పై రైతుల కోసం నిర్వహించే అవగాహన సదస్సు కార్యక్రమంలో గౌరవ హనుమకొండ జిల్లా శ్రీమతి పి ప్రావీణ్య ఐఏఎస్ గారితో కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతి ని తీసుకువచ్చారని అన్నారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు. భూమిని రైతులు, ప్రజలు ప్రాణప్రదంగా చూసుకుంటారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతుల కంట కన్నీరు పెడితే రాజ్యానికి అరిష్టమంటారని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. మీకు ఇచ్చిన మాటనునిలబెట్టుకుంటానని చెప్పారు. భూ పంచాయతీలు చేయవద్దని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. భూములకు సంబంధించిన అంశాలపై తనకు అవగాహన ఉందని, పలు సెక్షన్లు తెలుసునని అన్నారు. న్యాయంగా ఉన్న మీ సమస్యల పరిష్కారం కోసం నిలబడతానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి ఆర్డీవో రమేష్ రాథోడ్, ఎమ్మార్వో ప్రసాద్, ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి ఏవో అనురాధ, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి, పెగడపల్లి , వంగపహాడ్ సొసైటీల చైర్మన్లు జిల్లా ఉదయ రెడ్డి, చల్లా గోపాల్ రెడ్డి, మెరుగు రాజేష్ గౌడ్, ఆత్మకూర్ మార్కెట్ డైరెక్టర్లు రాజీవ్ గాంధీ, రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్రెడ్డి మహిళా అధ్యక్షురాలు జోరిక పూలక్కా, మండల గ్రామస్థాయి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు....

# కాకతీయ యూనివర్శిటీ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హన్మకొండ:** ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారికి ఘన స్వాగతం పలికిన విద్యార్థులుఅలరించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలుహనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కాకతీయ యూనివర్శిటీ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ... ఓరుగల్లు కు మణిహారంగా పేరుపొందిన కాకతీయ విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింత పెంచాలే విద్యార్థులు చదువుల్లో రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను, ఉపాధ్యాయుల ఆంక్షాంక్షలను నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్యానికి పెద్దపీట వేస్తుందని ఎంపీ తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తును చేరుకోవాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశించిన పే బ్యాక్ టు సొసైటీ ఆశయ సాధనలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు.యూనివర్సిటీ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధవి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై ఎపి ప్రభుత్వం ఆర్డినెన్స్

**అమరావతి,ఏప్రిల్17:** చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో గురువారం రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు- ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ- అయ్యారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బిజెపి రాజకీయ వేధింపులకు నిరసనగా ఈ.డి కార్యాలయం ముందు ధర్నా





**హైదరాబాద్ :** ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో బిజెపి రాజకీయ వేధింపులకు నిరసనగా ఈ.డి కార్యాలయం ముందు ధర్నాలో పాల్గొన్నా తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీ జంగా రాఘవ రెడ్డి గారు.నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో శ్రీమతి సోనియా గాంధీ, శ్రీ రాహుల్ గాంధీ గార్లలపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదును ఖండిస్తూ నిరసిసగా హైదరాబాద్ ఈ.డి కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో టీపీసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్,టీపీసీసీ ఇంచార్జ్ సెక్రటరీ విశ్వ నాథం,టీపీసీసీ టీపీపీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర మంత్రులు,శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో కలిసి ధర్నాలో పాల్గొని మోదీ ప్రభుత్వని వ్యతిరేకంగా నినాదాలు చేశారు..శ్రీ రాహుల్ గాంధీ గారిపై పెరుగుతున్న ఆరాధన చూడలేక, రాజకీయపరంగా కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే దమ్ములేక మా పార్టీ అగ్రనాయకులపై కక్షపూరిత కేసులు బనాయిస్తున్నారని అని అన్నారు..బిజెపి ప్రభుత్వం,నరేంద్ర మోడీ గారు ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి, ప్రజా సంక్షేమాన్ని మర్చిపోయి, ప్రతిపక్ష పార్టీలపై కేసులు పెట్టే పనిలో ఉన్నారని అన్నారు..స్వాతంత్ర సమరంలో త్యాగం చేసి, భారతదేశ సర్వసంపదను సమకూర్చినది కాంగ్రెస్ పార్టీ అన్నారు..నేషనల్ హెరాల్డ్ పత్రిక విషయంలో శ్రీమతి సోనియా గాంధీ,శ్రీ రాహుల్ గాంధీ గార్ల పేర్లును ఛార్జిషీట్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు..

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు ఘనంగా ప్రారంభించారు..





**హనుమకొండ జిల్లా....** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామం నందు పాక్స్ వారు నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు ఘనంగా ప్రారంభించారు....తొలుత ఎమ్మెల్యే నాగరాజు గారిని గ్రామ నాయకులు, రైతులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు...అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు సన్న వడ్లు అధికంగా పండిస్తూ బోనస్ పొందిన రైతును ఎమ్మెల్యే నాగరాజు గారు ఘనంగా సన్మానించారు....ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-.. ఈ పాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రం రైతులకు అనేక ప్రయోజనాలు అందించబోతోంది. గ్రామీణ ప్రాంత రైతులు తమ ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకెళ్లకుండా, ఇక్కడి నుంచే విక్రయించుకునే సదుపాయం కలుగుతుంది. దీని ద్వారా రవాణా ఖర్చులు, మిడిల్ మెన్ల జోక్యం తగ్గి, నికర లాభం రైతులకు చేరుతుంది. ప్రభుత్వ తాలూకా మద్దతు ధరపై నేరుగా ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతులకు న్యాయమైన ఆదాయం లభిస్తుంది.. ప్రతి క్వింటాలకు రైతులకు పారదర్శకంగా చెల్లింపులు జరగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారుల నుండి నివేదికలు పొందాం. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అంకితంగా పనిచేస్తోంది. ఒక్కొక్క పంటకు తగిన మద్దతు ధర కల్పించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో పాక్షిక విజయాన్ని సాధించామని గర్వంగా చెబుతున్నాం. ఈ కేంద్రం ద్వారా ఆదాయ మార్గాలు మెరుగవుతాయి..ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభంతో స్థానిక రైతుల పంటలకు మంచి మార్కెట్ లభిస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఇది ప్రధాన పాత్ర పోషించనుంది. పాలకుర్తి నియోజకవర్గం అంతటా ఇలాంటి కేంద్రాల సంఖ్యను పెంచాలని మేము కృషి చేస్తున్నాం. అన్నదాతలకు సేవ చేయడం గర్వకారణంగా భావిస్తున్నాం..
ఈ కార్యక్రమంలో పలువురు రైతులు మాట్లాడుతు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తమకు ఉపశమనం కలిగిస్తున్నాయని అభినందనలు తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రం రైతులకు ఆర్థికంగా ఎంతో ఉపశమనాన్ని కలిగించనుంది..
ఈ కార్యక్రమంలో పాక్స్ ఛైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ ఛైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, స్థానిక కార్పొరేటర్ గూగులోతు దివ్యరాణి, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు సునీల్, పాక్స్, ఏఎంసీ డైరెక్టర్స్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు....

# మోదీ అమరావతి సభకు 4 లక్షల మంది

## అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని పర్యటన షెడ్యూల్ ఖరారు
## 2వ తేదీ సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులు ప్రారంభం




**అమరావతి:** రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభానికి మే 2 తేదీన ప్రధాని మోదీ రానున్న విషయం తెలిసిందే. పీఎం పర్యటనపై సీఎస్ కె. విజయానంద్ సమీక్ష నిర్వహించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ప్రధాని సభకు సుమారు 5 లక్షల మంది ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన వేదిక వద్ద 50 వేల మంది కూర్చునేలా, లక్ష మంది రోడ్ల వెంబడి నిలబడి ప్రధానికి స్వాగతం పలికేందుకు, అలాగే మిగతా వారు వివిధ ప్రాంతాల్లో ఉండి వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రధాని మోదీ పర్యటన షెడ్యూల్: అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ పర్యటన షెడ్యూల్ ఖరారు అయింది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించనున్నారు. సచివాలయం వెనక బహిరంగసభ వేదికను ప్రభుత్వం ఎంపిక చేసింది. అక్కణ్నుంచే పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రధాని నిర్వహించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది.
వీఐపీలతో పాటు ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేందుకు 9 రహదార్లను గుర్తించామని, ఆయా రహదార్లలో ఎక్కడా ట్రాఫిక్? సమస్య కలగకుండా తగిన తగిన చర్యలు తీసుకుంటామని సీఎస్ విజయానంద్ అన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఏలూరు, ప్రకాశం సమీప జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. వేసవి దృష్ట్యా ప్రధాని పర్యటనకు వచ్చే ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులెవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉందని సీఎస్ స్పష్టం చేశారు.అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పీఎం మోదీ రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సచివాలయం వెనుక 250 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాన వేదికను తూర్పు అభిముఖంగా ఉండేలా రెడీ చేస్తున్నారు. వర్షం పడినా కూడా ఇబ్బంది లేకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయనున్నారు. ఈ నెల 28వ తేదీ నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. వీఐపీ పార్కింగ్‌కు 10 ఎకరాలు, వేదికల కోసం 28 ఎకరాలు కేటాయించారు.
ప్రముఖుల కోసం 4 హెలీప్యాడ్లు: ప్రధానితో పాటు ఇతర ప్రముఖుల కోసం 4 హెలీప్యాడ్లు అవసరమని అధికారులు భావిస్తున్నారు. సచివాలయం ఎదుట ముఖ్యమంత్రి ఉపయోగించే మూడు హెలీప్యాడ్లు ఉన్నాయి. వీటికి అదనంగా మరొకటి రెడీ చేయాలని నిర్ణయించారు. రైతుల లే ఔట్‌లో నాలుగో హెలీప్యాడ్ రెడీ చేయాలని నిర్ణయించారు. సభకు వచ్చేవారి కోసం 40 ఎకరాల్లో టెంట్లు వేయనున్నారు. ఎకరాకు 6 వేలు చొప్పున మొత్తం 2.40 లక్షల మంది కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు.
హెలీప్యాడ్ నుంచి వేదిక వరకు ఇరు వైపులా రైతులు, మహిళలు నిలబడి ప్రధాని మోదీకి పూలు చల్లుతూ స్వాగతం పలకనున్నారు. సచివాలయం ఎదుట ఉన్న హెలీప్యాడ్లు, సభాప్రాంగణాన్ని ఇప్పటికే అధికారులు పరిశీలించారు. రహదారి మార్గంలో అడ్డుగా ఉన్న విద్యుత్తు తీగలను, చెట్లను వేరే చోటుకు మార్చనున్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చుట్టూ ఉన్న రాజధాని రహదారులను తాత్కాలికంగా సిద్ధం చేయనున్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**వరంగల్** :వరంగల్ ఎనమాముల మార్కెట్ లో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి చేయూతనిస్తూ.. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పర్చిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మీడియాతో మాట్లాడు తూ...మహిళల ను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈ మహిళా శక్తి క్యాంటీన్ లో దోహదపడతాయని అన్నా రు. అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలని నిర్వాహకులను కోరారు. ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, గతంలో డ్వాక్రా మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలకు 0 వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ నీదే అని నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి తొలి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి, గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, మార్కెటింగ్ జె.డి శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ,

# కంటతడి పెట్టిన ఎమ్మెల్యే నాగరాజు గారు...

**వరంగల్ :** నా భర్త ప్రాణాలు కాపాడిన మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కృతజ్ఞత తెలియజేసిన రేణిగుంట్ల రమ... గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు గారు స్థానికంగా మహిళ రేణిగుంట్ల రమ అయ్యా మీరు ముఖ్యమంత్రి సహాయ నిధి ఇచ్చిన 5 లక్షల రూపాయల వల్ల నా భర్త రమేష్ గారు బ్రతికాడు అయ్యా అని కంటతడి పెట్టుకుంటూ చెప్పడంతో ఆ మాట విన్న ఎమ్మెల్యే నాగరాజు గారు కన్నీరు మున్నీరు అయ్యారు...
నా భర్త కు ఎల్ఓసి 5లక్షల తో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గారికి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.... అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-
అనారోగ్యాలకు గురైన వారు ప్రైవేటు ఆసుపత్రులుగా కాకుండా నా దగ్గరికి వస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిమ్స్ ఆస్పత్రికి ఎల్ఓసి మంజూరు చేయిస్తాననీ పేదల అందరూ డబ్బులు వృధా చేసుకోకుండా ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీకి గురికాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి నీ సద్వినియోగం పరుచుకోవాలన్నారు.....

# ఏపీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన!



**అమరావతి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి రానున్నారు. రాజధాని పనుల పున రుద్ధరణ కోసం మే 2న రానున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు.
తుళ్లూరు మండలం వెలగ పూడిలో ఉగాది రోజున పీ4 కార్యక్రమం జరిపిన ప్రదేశం లోనే ప్రధానమంత్రి కార్య క్రమం కూడా నిర్వహించను న్నారు. ఈ సందర్భంగా అక్కడ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నారని సమాచారం. ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని మంత్రులను సీఎం చంద్ర బాబు కోరారు. ఇప్పటికే సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాల తుది డిజైన్లను ప్రభుత్వం ఆమోదించింది. మూడేళ్లలో ఎట్టి పరిస్థితుల్లో వీటి నిర్మాణం పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు. మంత్రుల చాంబర్లు, సంబంధిత హెచ్‌వోడీ కార్యాలయాలు ఒకేచోట ఉండేలా నిర్మాణాలు కొనసాగాలని సూచించారు. అంసెబ్లీలో అంతర్గత వసతులు ఎలా ఉండాలన్న అంశంపై స్పీకర్‌తోపాటు మంత్రులు పి.నారాయణ, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, లోకేశ్ సభ్యులుగా ఓ కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు

# రైతులకు భూ భారతి చట్టం పై నిర్వహించే అవగాహన సదస్సు

**హనుమకొండ జిల్లా....** ఐనవోలు మండల కేంద్రము లోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ నందు ఐనవోలు మండల రైతులకు భూ భారతి చట్టం పై నిర్వహించే అవగాహన సదస్సు కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రావీణ్య గారు మరియు టెస్కాబ్ ఛైర్మన్ శ్రీ మార్నేనీ రవీందర్ రావు గారితో కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు....ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-.... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి స్థానంలో నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం అనేది రైతులకు ఒక వరం లాంటిదని అన్నారు.గత ప్రభుత్వం గత పాలకులు రైతుల నుండి ఎలాంటి సూచనలు తీసుకోకుండా ఆదరాబాదరగా ధరణి పోర్టల్ ను ప్రారంభించి రైతులకు అన్యాయం చేసినారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏర్పాటుచేసిన ధరణి పోర్టల్ వారి నాయకుల యొక్క స్వలాభం కోసమే అని అన్నారు. ఆనాడు పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడే నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధణిని బంగాళాఖాతంలో విసిరేస్తామని చెప్పినాడని చెప్పినట్లుగానే ధరణి స్థానంలో భూ భారతిని తీసుకొచ్చి రైతులకు ఒక మంచి అవకాశం కల్పించారన్నారు. భూమిపై ఎవరికి ఎలాంటి హక్కులు ఉన్నాయో



తెలిపే రికార్డు ఈ భూభారతి పోర్టల్ అనిఇందులో ఆరు మాడ్యూల్స్ ఉన్నాయి అని అన్నారు.భూ హక్కుల రికార్డును రూపొందించి, నిర్వహించడం, హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, వివాదాస్పద భూముల జాబితా పరిష్కారం, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కు అవకాశం, భూముల సర్వే చేసి మ్యాపింగ్ రైతు చేతికి అందించడం వారసత్వంగా వచ్చిన భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కు అవకాశం కల్పించింది, వారసత్వ భూముల రిజిస్ట్రేషన విషయంలో అప్పీళ్లకు అవకాశం అనేవి ఈ ఆరు మాడ్యూల్స్ లో ఉంటుంది అని అన్నారు.ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్ కు అవకాశం అనగా సివిల్ లేదా రెవెన్యూ కోర్టు, లోక్ అదాలత్ అవార్డు, వివిధ మార్గాల ద్వారా పొందిన భూమికి హక్కులు సంభవిస్తే రికార్డులను సరిచేసి పట్టాదారు పాస్ పుస్తకం అందిస్తారు.ఈ భూ భారతి చట్టం గురించి అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పినట్టుగా ప్రజలలోకి తీసుకెళ్లి దీనిపై అధికారులు, నాయకులను కల్పించాలని గ్రామాలలో ఉన్న రైతులకు అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు...ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో ఇంచార్జ్ రఘుపతి రెడ్డి, ఆర్టీవో రమేష్ రాథోడ్, మండల్ స్పెషల్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారి సునీల్ కుమార్, ఎమ్మార్వో విక్రమ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహరెడ్డి , హాసన్పర్తి పాక్స్ ఛైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, మండల మహిళ అధ్యక్షురాలు ఎలీషా, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళా అభ్యున్నతికి పెద్దపీట...

మహిళా ఆర్థిక అభివృద్ధికి ఈ పథకం గొప్ప అవకాశం....
మహిళలను కోటీశ్వరులు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి గారి లక్ష్యం...
మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు గారు..



**వరంగల్ జిల్లా...** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎనుమాముల పరిధి లోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో స్వరాజ్యం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య గారు , వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్యా శారద దేవి గారితో కలిసి ప్రారంభించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...తొలుత క్యాంటీన్ నిర్వాహకులు ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాగరాజు గారిని పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు...అనంతరం ఎమ్మెల్యే నాగరాజు క్యాంటీన్ నిర్వాహకులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి మంచిగా పని చేసుకుని ఆర్థిక అభివృద్ధిలో ముందుకు సాగాలని పలు సూచనలు సలహాలు చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ....మహిళలను పారిశ్రామికవేత్తలను చేసి ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు..మహిళలు ఉపాధి పొంది,ఆదాయాన్ని పెంచుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని తెలిపారు. మహిళమణులు ఈ క్యాంటీన్ బాగా నడుపుకొని మరియు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం ఉపాధి పొందడానికి స్వశక్తి మహిళలకు మహిళా శక్తి క్యాంటీన్లను ఉపయోగపడతాయని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి గారు మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ తెలంగాణ ప్రభుత్వం 2025-26వార్షిక బడ్జెట్‌లో మహిళా సాధికారికతకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది అని అన్నారు...ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ బొమ్మినేని రవీందర్, కార్పొరేటరర్లు తూర్పాటి సులోచన - సారయ్య, జున్ను శీభరాణి - అనిల్, 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతి యాజ్, మెప్మా పి.డి రేణుక, సీఈవో శ్రీలత, టిఎంసి రమేష్, ఆర్పీలు సుకన్య, శ్రీలత, అధికారులు క్యాంటీన్ నిర్వాహక మహిళలు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# టైమ్ 100' ప్రభావంతమైన జాబితాలో భారత్ కు దక్కని చోటు



**బంగ్లాదేశ్ :**ప్రపంచవ్యాప్తంగా ప్రభావితం చేసే ప్రభావశీలుర జాబితాను ప్రఖ్యాత మ్యాగ్ జైన్ 'టైమ్' టాప్ 100 మంది జాబితాను ప్రకటించింది. రంగం ఏదైనా కానీ ప్రపంచాన్ని ప్రభావితం చేయటమే కొలబద్ధగా ప్రభావంతమైన వారిని ఎంపిక చేశారు. ఆశ్చర్యానికి గురి చేసే అంశం ఏమంటే.. ఈ ఏడాది టాప్ 100 జాబితాలో భారతీయులు ఒక్కరంటే ఒక్కరు కూడా లేకపోవటం విశేషం.అదే సమయంలో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ ప్రభావంతమైన వ్యక్తుల్లో ఒకరిగా పేర్కొంటూ జాబితాలో చోటు ఇవ్వటం గమనార్హం. 2025 ఏడాదికి అత్యంత ప్రభావవంతమైన 100 మంది వ్యక్తుల జాబితాలో రాజకీయ నాయకులు.. ఐకాన్స్.. ఆర్టిస్ట్స్.. ఇన్నోవేటర్స్.. ఇలా పలు విభాగాలుగా విభజించి లిస్టును తయారు చేశారు.నేతల విభాగంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. యూకే పరధాని కీర్ స్టార్మర్.. డోజ్ అధినేత ఎలాన మస్క్.. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్.. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ లు ఉన్నారు. ఇదిలా ఉండగా.. ఏ విభాగంలోనూ భారతీయులకు చోటు దక్కకపోవటం ఈసారి జాబితా ప్రత్యేకతగా చెప్పాలి. భారత దేశానికి చెందిన ఎవరికి ఈ జాబితాలో చోటు దక్కలేదు కానీ.. భారత సంతతికి చెందిన రేష్మ కెవల్ రామణి టైమ్ జాబితాలో ఉన్నారు. ఆమె.. వర్టెక్స్ ఫార్మా సీఈవోగా వ్యవహరిస్తున్నారు. అమెరికాలోని అతి పెద్ద బయోటెక్నాలజీకి తొలి మహిళా సీఈవోగా ఎంపికై అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు.నిజానికి ప్రతి ఏటా టైమ్ ప్రకటించే ప్రభావశీలుర జాబితాలో భారతీయులకు స్థానం దక్కుతుండేది. గత ఏడాది విషయానికి వస్తే.. బాలీవుడ్ నటి అలియాభట్.. రెజ్లర్ కం ఒలింపిక్ పతక విజేత సాక్షి మాలిక్ కు చోటు దక్కింది. అంతకు ముందు 2023లో ప్రముఖ తెలుగు దర్శకుడు రాజమౌళి.. బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్ కు చోటు లభించింది. అందుకు భిన్నంగా ఈసారి మాత్రం ఏ ఒక్కరికి చోటు దక్కకపోవటం షాక్ కు గురి చేసేలా మారింది.

# సుజనా సర్.. బిజీ బిజీ.. ఏం చేస్తున్నారంటే



**విజయవాడ:**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు.. సుజనా చౌదరి బిజీబిజీగా మారిపోయారు. నియోజకవర్గంలో పనుల మాట అలా ఉంచితే.. కీలక వ్యవహారాల్లో ఆయన తీరిక లేకుండా ఉన్నార న్నది పార్టీ నాయకులు చెబుతున్న మాట. ప్రస్తుతం కాంట్రాక్టులు దక్కించుకునే క్రమంలో చాలా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని కమల నాథులు చెవులు కొరుక్కుంటున్నారు. గతంలో నియోజకవర్గానికి ప్రాధాన్యం ఇచ్చారు.ఆయన ఎన్నికైన మొదట్లో.. రాజకీయంగా దూకుడు చూపించారు. నియోజకవర్గంలో జాబ్ మేళాలు, మురుగునీటి కాల్వల శుద్ధి, ప్రజలకు చేరువలో ఉండడం వంటివి చేశారు. కానీ.. తర్వాత తర్వాత.. రూటు మార్చేశారన్నది.. స్థానిక ప్రజలు కూడా చెబుతున్న మాట. ఇప్పుడు ఎమ్మెల్యే కార్యాలయం ఉన్నా.. దాని లో చిన్నస్థాయి నాయకులు మాత్రమే ఉంటున్నారు. పైగా.. సమాధానం చెప్పేవారు కూడా కరువయ్యార ని చెబుతున్నారు.అంతేకాదు.. బీజేపీ కంటే ఎక్కువగా టీడీపీ నాయకులతోనే కలివిడిగా ఉంటున్నారన్న చర్చ కూడా ఉంది. అదికూడా.. చోటా మోటా నాయకులను మాజీ ఎమ్మెల్సీలను పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. కేవలం ఉన్నస్థాయిలో ఉన్న మంత్రులు, ఇతర సీనియర్ నాయకులతో మాత్రమే.. టచ్‌లో ఉంటున్నారన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. సహజంగానే వ్యాపార వేత్త అయిన సుజనా.. వాటికి ప్రాధాన్యం ఇవ్వడం తప్పుకాదు.కానీ.. అదే పనిగా పెట్టుకుని గత 8 నెలల నుంచి కూడా..

వ్యవహరిస్తున్నారన్నది ప్రజల టాక్. మొదట్లో బాగానే ఉన్నా.. తర్వాత.. తర్వాత.. మాత్రం మార్పు కనిపించిందని అంటున్నారు. ప్రస్తుతం తమ సమ స్యలు పట్టించుకునే.. పరిస్థితి కూడా లేదని వారు వాదన వినిపిస్తుండడం గమనార్హం. దీంతో సుజనా పరిస్థితి.. ఒకరకంగా ఇబ్బందిగానే ఉందని అంటున్నారు. మరి ఈ పరిస్థితి మారుతుందో లేదో చూడాలి. ఏదేమైనా.. ప్రస్తుతం సుజనాచౌదరి పరిస్థితి ఏం జరుగుతుందో చూడాలి.

# "ఆంధ్రా ఆంధ్రా తెలంగాణ" గళమెత్తిన మరో ఎమ్మెల్యే



**విశాఖ:**విశాఖ నుంచి విమాన సర్వీసులు రద్దుపై మరో ఎమ్మెల్యే నిరసన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం టీడీపీ ఎమ్మెల్యే గంటా తన ఎక్స్ ఖాతాలో "ఆంధ్రా తెలంగాణ" అంటూ చేసిన పోస్టు రచ్చ రచ్చగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు మద్దుతుగా బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సైతం విమాన సర్వీసుల రద్దుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై రాష్ట్రంలోని ఎన్డీఏ ఎమ్మెల్యేలు విమర్శలు గుప్పించడం తీవ్ర చర్చకు దారతీస్తోంది.ఏపీ ఆర్థిక, పారిశ్రామిక రాజధానిగా చెప్పే విశాఖ నుంచి రాజధాని అమరావతికి విమాన సర్వీసులు లేకపోవడంపై తీవ్రవిమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదే విషయాన్ని ఎత్తిచూపుతూ రెండు రోజుల క్రితం టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా ట్వీట్ చేయగా, ఆయనకు పార్టీ అధిష్టానం క్లాసు తీసుకుందని వార్తలు వచ్చాయి. ప్రభుత్వం మనది, ఏవియేషన్ మినిస్టర్ మనోడు ఉన్నప్పుడు సీనియర్లు ఇలా మాట్లాడవచ్చా? అంటూ గంటాను టీడీపీ అధిష్టానం ప్రశ్నించినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఆయనకు తోడుగా బీజేపీ ఎమ్మెల్యే, ఆ పార్టీ శాసనసభా పక్ష నేత విష్ణుకుమార్ రాజు కూడా తన గళాన్ని విప్పారు.విశాఖ నుంచి రాజధానికి ఎయిర్ కనెక్టవిటీ లేకపోవడంతో చాలా ఇబ్బంది ఎదురవుతోందని విష్ణుకుమార్ రాజు తాజాగా ఆవేదన వ్యక్తం చేశారు. బయటకు చెప్పడం లేదు కానీ, విజయవాడకు విమాన సర్వీసులు రద్దుచేయడం వల్ల పారిశ్రామిక, వ్యాపార వర్గాల వారు కూడా ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మెల్యే విష్ణు వ్యాఖ్యానించారు. దీంతో కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి ఎక్కువవుతోందని అంటున్నారు. విశాఖ-విజయవాడ మధ్య ఆక్యుపెన్సీ ఉన్నప్పటికీ సర్వీసులను రద్దు చేయడం, అందుకు కేంద్ర పౌర విమానయానశాఖ అనుమతించడం తప్పని వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే సమయంలో కేంద్ర పౌరవిమానయాన శాఖ చూస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ ప్రాంతానికి చెందిన వారు కావడంతో మరిన్ని విమర్శలు ఎక్కువవుతున్నాయి. ఇప్పటికైనా ఈ సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకుని విమానాలను పునరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తోంది.

# ఏప్రిల్ 18, 20 తో పాటు 19న కూడా వారికి సెలవే... రెండుకాదు వరుసగా మూడ్రోజులు హాలిడేస్



**హైదరాబాద్ :**సెలవులంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి... స్కూల్ విద్యార్థుల నుండి ఉద్యోగుల వరకు సెలవు సమాచారం వింటే ఎగిరి గంతేస్తారు. ఇక వీకెండ్ తో ఈ సెలవులు కలిసివస్తే వారి ఆనందానికి అవధులుండవు. లాంగ్ వీకెండ్ వస్తే కుటుంబంతో హాయిగా గడిపుదామని, స్నేహితులతో సరదాగా ట్రిప్ ప్లాన్ చేద్దామని, ఇష్టమైన పనులు చేద్దామని... ఇలా ఎన్నో ప్లాన్స్ వేసుకుంటారు. అయితే మీ ప్లాన్స్ అమలుచేసేందుకు మరో లాంగ్ వీకెండ్ సిద్దమయ్యింది. ముఖ్యంగా ఐటీ, కార్పోరేట్ ఉద్యోగులు రాబోయే మూడ్రోజులు పండగే. తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రదేశ్ లోని విద్యాసంస్థలకు కూడా రాబోయే మూడ్రోజులు సెలవులు రానున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని విద్యాసంస్థలకు రెండ్రోజులే సెలవు... కానీ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు మాత్రం మూడ్రోజులు సెలవు ఇచ్చారు. ఇలా ఏ విద్యాసంస్థల విద్యార్థులకు ఏప్రిల్ 18,19,20 తెలుసుకుందాం.

# ఆ విషయంలో జగన్ ని ఏ-3 చేసిన షర్మిల



**అమరావతి:**ఏపీలో మరోసారి టీడీపీ - బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోడీ హాజరవుతోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆయన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఈ సమయంలో గతంలో చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి అంటూ మొదలుపెట్టి తీవ్ర విమర్శలు గుప్పించారు షర్మిల.అవును... అమరావతి రాజధాని పనుల పునఃప్రారం భానికి వస్తున్న ప్రధాని మోడీపై పీసీసీ చీఫ్ షర్మిల ముందస్తుగా నిప్పులు చెరిగారు. గతంలో చెంబుడు నీళ్ళ, గుప్పెడు మట్టి ఇచ్చిపోయారు.. ఇప్పుడు సున్నం కొట్టడానికి వస్తున్నారని.. అమరావతిని శంకుస్థాపనల ప్రాజెక్ట్ గా అమరావతిని మార్చేశారంటూ ఫైర్ అయ్యారు.ఇందులో భాగంగా... ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తి మీద మట్టి కొట్టిన మోడీ.. ఇప్పుడు మళ్ళీ సున్నం కొట్టడానికి వస్తున్నారని మొదలుపెట్టిన షర్మిల.. చివరికి ఆత్మగౌరవం అమరావతిని "మోడీ శంకుస్థాపనల ప్రాజెక్ట్" కింద మార్చేశారని మండిపడ్డారు. రాజధాని నిర్మాణంపై బీజేపీ చేస్తున్నది ఘరానా మోసమని ఫైరయ్యారు.ఇదే సమయంలో... పోలవరం ఎత్తు తగ్గించి తీరని అన్యాయం చేసి.. రూ.15వేల కోట్లు అప్పు ఇచ్చి రాజధానిని ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పడం సిగ్గుచేటని ఏపీ పీసీసీ చీఫ్ ఫైరయ్యారు. నిజంగా అమరావతిపై మోడీకి చిత్తశుద్ధి ఉంటే 9 ఏళ్లు గాడిదలు కాశారా? రాజధాని పనులపై ఒక్కనాడైనా బాధ్యతగా అడిగారా? అని ప్రశ్నించారు.ఇదే సమయంలో.. ఒక్క రూపాయి నిధులైనా అమరావతికి కేటాయించారా? 3డీ గ్రాఫిక్స్ అమలు సంగతేంటని చంద్రబాబును ప్రశ్నించారా? గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుంటే వేడుక చూసింది మీరు కాదా? ఇది తప్పని మీ దత్తపుత్రుడిని ఎందుకు వారించలేదు? అని నిలదీశారు.

ఇదే క్రమంలో.. నాడు ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేసి ఇప్పుడు మళ్ళీ ఏ మొహం పెట్టుకొని రాజధాని శంకుస్థాపనకు వస్తున్నారో మోడీ సమాధానం చెప్పాలని ప్రశ్నించి షర్మిల... 10 ఏళ్లు దాటినా రాష్ట్రానికి రాజధాని లేదంటే ఇందుకు ప్రధాన ముద్దాయి ఏ1 మోడీ.. ఏ2 చంద్రబాబు.. ఏ3 జగన్ అని వైఎస్ షర్మిల మండిపడ్డారు.ఈ సందర్భంగా వచ్చే నెల 2న అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న మోడీని ఏపీ కాంగ్రెస్ పక్షాన్న డిమాండ్ చేస్తున్నట్లు చెబుతూ పలు విషయాలను లేవనెత్తారు షర్మిల. ఇందులో భాగంగా... ఏపీ నూతన రాజధాని నిర్మాణం విభజన హామీల్లో ఒకటని.. ఇది కేంద్రమే పూర్తి నిధులతో నిర్మించాల్సిన ప్రాజెక్ట్ అని గుర్తుచేశారు.ఈ సమయంలో 10 ఏళ్ల ప్రత్యేక హొదా హామీని నిలబెట్టుకోవాలని.. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఎస్.ఏ.ఐ.ఎల్. విలీనంతో పాటు.. కడప స్టీల్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు వంటి పెండింగ్ విభజన హామీలపై వైఖరి తేల్చాలని మోడీ క్లారిటీ ఇవ్వాలని షర్మిల డిమాండ్ చేశారు.

# గిరిజనుల పాదాలకు పవన్ చెప్పులు.. డిప్యూటీ సీఎం దాతృత్వం పీక్స్

**పిఠాపురం:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా.. తన శాఖల పనితీరు విషయంలో తనదైన దూకుడు ప్రదర్శిస్తూ.. ఆసక్తికర నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారు పవన్ కల్యాణ్. ఈ సమయంలో ఆయన వ్యక్తిగత దాతృత్వం విషయంలోనూ పార్టీ అభిమానుల, సామాన్య ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు.అవును... ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తనదైన దాతృత్వాన్ని చాటుకుంటున్న సంగతి తెలిసిందే. తన సొంత నిధుల నుంచి తరచూ ఆయన కష్టాల్లో ఉన్నవారికి సాయం అందిస్తున్నారు. ఈ ఏడాది ఉగాది పండుగ సందర్భంగా పిఠాపురంలో 10,000 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసిన విషయం ఇందుకు ఓ ఉదాహరణ.ప్రధానంగా తనను ఎంతో ఆదరించి, భారీ మెజారిటీతో గెలిపించిన పిఠాపురం నియోజకవర్గంలోని ప్రతీ కుటుంబానికీ తాను పసుపు కుంకుమ కింద వీటిని పంపించారు. స్వయంగా ఆయన పంపిణీ చేయలేకపోయినప్పటికీ, అది ప్రాక్టికల్ గా



సాధ్యం కానప్పటికీ.. పార్టీ నాయకులతో ఆయన పంపిణీ చేశారు.ఈ వ్యవహారం స్థానికంగా పవన్ గ్రాఫ్ పెంచడమే కాకుండా.. పవన్ కల్యాణ్ లోని దాతృత్వ గుణంతో పాటు ఆయనకున్న కృతజ్ఞతా భావాన్ని చర్చకు తెచ్చింది. ఆ సమయంలో ఆయన అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఫుల్ ఫిదా అయిన పరిస్థితి. ఈ సమయంలో మరోసారి పవన్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఇందులో భాగంగా... తాజాగా తన సొంత డబ్బులతో 300 మంది గిరిజనులకు తాజాగా ఆయన నాణ్యమైన పాదరక్షలు పంపిణీ చేశారు. వీటిని తన కార్యాలయ అధికారులకు ఇచ్చి పవన్ పంపించారు. దీంతో.. గురువారం నాడు కురిడి, పెదపాడు గ్రామాల్లో పర్యటించిన అధికారులు.. పవన్ పంపిన పాదరక్షలు గిరిజనులకు పంపిణీ చేశారు.కాగా... ఇటీవల గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు "అడవితల్లి బాట" పేరుతో పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... పెదపాడు, కురిడి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సమయంలో అక్కడ రోడ్లు సక్రమంగా లేకపోవడంతోపాటు.. ఎక్కడికక్కడ ముళ్లు, రాళ్లు ఉండటం గమనించారు. అయితే అలాంటి రోడ్లపై చెప్పులు లేకుండా గిరిజనులు నడుస్తున్న తీరును చూసి విన్నారు.

# భారత్‌లో టెస్లా ట్రయల్ రన్.. ఇదే తొలి కారా

**ముంబయి:**ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం టెస్లా ఎట్టకేలకు భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోందా? ముంబయి-పుణె ఎక్స్‌ప్రెస్‌వేపై భారీగా కప్పి ఉంచిన టెస్లా కారు కనిపించడంతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. రహదారిపై ప్రయాణిస్తున్న కొందరు ఈ కారును గుర్తించి వీడియోలు తీయగా, అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇది కేవలం సాధారణ టెస్ట్ డ్రైవ్ కాదని, భారత మార్కెట్లోకి ప్రవేశించేందుకు టెస్లా వేస్తున్న తొలి అడుగు కావచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రత్యేకంగా గుర్తించిన ఈ కారు టెస్లా 'మోడల్ వై' యొక్క ఫేస్‌లిఫ్ట్ వెర్షన్. అంతర్జాతీయంగా దీనిని 'జూనిపర్' అనే కోడ్ నేమ్‌తో పిలుస్తున్నారు. ఈ కారు డిజైన్‌లో పలు మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సి-ఆకారపు టెయిల్ లైట్లు, మల్టీ-స్పోక్ అల్లాయ్ వీల్స్, విశాలమైన గ్లాస్ రూఫ్ వంటి ప్రత్యేకతలు ఈ కారుకు మరింత ఆకర్షణను తీసుకొచ్చాయి. దీంతో ఇది సాధారణ మోడల్ కాదని స్పష్టంగా తెలుస్తోంది.ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న మోడల్ వై స్పెసిఫికేషన్ల ప్రకారం, ఇది ఆల్-వీల్ డ్రైవ్ ఎస్‌యూవీ. దీని టాప్ వేరియంట్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే దాదాపు 520 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. కేవలం 4.6 సెకన్లలో 0 నుంచి 100 కి.మీ వేగాన్ని అందుకోగలదు. అంతేకాకుండా, ఇందులో 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, వెనుక ప్రయాణికుల కోసం 8 అంగుళాల సెకండరీ స్క్రీన్ వంటి అధునాతన ఫీచర్లు ఉండే అవకాశం ఉంది.అయితే, భారత్‌లో విడుదలయ్యే మోడల్ స్పెసిఫికేషన్లలో స్వల్ప మార్పులు ఉండొచ్చని వాహన నిపుణులు అంచనా వేస్తున్నారు. భారతీయ వినియోగదారుల అభిరుచులు, ధర, బ్యాటరీ పరిధి, ఫీచర్ల వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని స్థానికీకరణ చేసే అవకాశం ఉంది. అంతేకాకుండా టెస్లా తన వాహనాలను చైనా లేదా ఇండోనేషియాలోని అసెంబ్లీ యూనిట్ల



నుంచి దిగుమతి చేసుకునే వ్యూహాన్ని అనుసరించవచ్చని తెలుస్తోంది.మొత్తానికి ముంబయి-పుణె ఎక్స్‌ప్రెస్‌వేపై టెస్లా మోడల్ వై కనిపించడం భారతీయ ఎలక్ట్రిక్ వాహన ప్రియులకు ఒక శుభవార్త. టెస్లా రాకతో దేశీయ మార్కెట్‌లో పోటీ మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే, టెస్లా అధికారికంగా ఎప్పుడు తమ వాహనాలను విడుదల చేస్తుందో వేచి చూడాల్సి ఉంది.

# ముస్లింలను హిందూ మత ట్రస్టులలో అనుమతిస్తాం సుప్రీం సూటి ప్రశ్న



**ఢిల్లీ:**దేశ అత్యున్నత న్యాయ స్థానం కేంద్రం తీసుకుని వచ్చిన వక్ఫ్ చట్టం మీద వచ్చిన పిటిషన్లను గురువారం కూడా విచారించింది. ఈ సందర్భంగా కేంద్రం మీద ఘాటు వ్యాఖ్యలు చేసింది. అంతే కాదు కేంద్రం వక్ఫ్ చట్టం మీద తన అభిప్రాయాన్ని వారం రోజులలోగా చెప్పాలని ఆదేశించింది.ఈ కేసులో సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. వక్ఫ్ బోర్డులో కొత్త నియామకాలు చేయవద్దని సూచించింది. పిటిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాల మీద కేంద్రం వారంలోగా అఫిడవిట్ ని దాఖలు చేయాలని ఆదేశించింది.

అప్పటిదాక వక్ఫ్ ఆస్తులలో ఎలాంటి మార్పులు చేయవద్దని, అలాగే వఫ్క్ వక్ఫ్ బై యూజర్ అస్తులను డీ నోటిఫై చేయవద్దు అని కూడా కోరింది. ఇదిలా ఉంటే నిన్న బుధవారం వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా దాఖలు అయిన 72 పిటిషన్ల మీద సుప్రీం కోర్టు విచారణను చేపట్టింది.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాధన్ లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసుని విచారించింది. ఈ సందర్భంగా కీలకమైన వ్యాఖ్యలను ఈ కేసు విషయంలో ధర్మానసనం చేసింది. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు ఎలా భాగం కల్పిస్తారని ప్రశ్నించింది. అంతే కాదు ఇప్పుడు ముస్లింలను హిందూ మత ట్రస్టులలో భాగం కావడానికి అనుమతిస్తారా అని కేంద్రాన్ని సూటిగానే ప్రశ్నించింది.మతపరమైన దాతృత్వ వినియోగం ఆధారంగా వచ్చిన ఆస్తిని వక్ఫ్‌గా పరిగణించే పద్ధతి గురించి కూడా విచారణ జరిగింది. కేంద్రం అలాంటి వక్ఫ్‌లను ఎలా గుర్తిస్తుందని ప్రశ్నించింది. వారి వద్ద ఏ పత్రాలు ఉంటాయని కూడా సందేహం వ్యక్తం చేసింది. చివరికి ఇది ఏదో రద్దుకు దారితీస్తుందని పేర్కొంది.వక్ఫ్ సృష్టించడానికి వ్యక్తుల అర్హతను నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి ఉండాలా అని ప్రశ్నించింది. దీనికి కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ సవరించిన వక్ఫ్ చట్టం ద్వారా వేరే విధంగా పెత్తనం చేయాలని కోరుకోవడం లేదని అన్నారు.దీన్ మీద స్పందించిన ధర్మాసనం ఇక నుండి ముస్లింలను హిందూ ఎండోమెంట్ బోర్డులలో భాగం కావడానికి అనుమతిస్తున్నట్లు మీరు చెబుతున్నారా అని ప్రశ్నించింది. అలా అయితే దానిని బహిరంగంగా చెప్పండి అని కూడా స్పష్టం చేసింది.శతాబ్దం క్రితం వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను ఏకపక్షంగా తిరిగి వర్గీకరించలేమని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు పేర్కొంది.ఇక పిటిషనర్ల తరపున వాదించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ముస్లింలు మాత్రమే వక్ఫ్‌ను సృష్టించడానికి అనుమతించే నిబంధన రాజ్యాంగ విరుద్ధమని వాదించారు. ఒకరు ముస్లింనా కాదా అని ప్రభుత్వం ఎలా నిర్ణయించగలదు అని ప్రశ్నించారు. గత ఐదు సంవత్సరాలుగా ఇస్లాంను ఆచరిస్తున్న వారు మాత్రమే వక్ఫ్‌ను సృష్టించగలరని ప్రభుత్వం ఎలా చెప్పగలదని ఆయన లీగల్ పాయింట్ ని లేవనెత్తారు.సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి మాట్లాడుతూ, ఈ చట్టం దేశవ్యాప్తంగా అనేక చిక్కులను కలిగి ఉందని అభిప్రాయపడ్డారు. వినియోగదారుడి ద్వారా వక్ఫ్ అనేది చాలా కాలంగా కొనసాగుతున్న ఇస్లామిక్ ఆచారమని దానిని కొట్టివేయలేమని సీనియర్ న్యాయవాది హుజెఫా అహ్మది అన్నారు.ఇదిలా ఉంటే వక్ఫ్ సవరణ చట్టం, 2025 ను ఇటీవలనే పార్లమెంట్ ఉభయ సభలలో వేడి చర్చల మధ్య ఆమోదించారు. తర్వాత ఏప్రిల్ 5న రాష్ట్రపతి ఆమోదం పొందింది. రాజ్యసభలో, 128 మంది సభ్యులు బిల్లుకు మద్దతు ఇవ్వగా, 95 మంది దీనిని వ్యతిరేకించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శబరి దూకుడు.. కూటమికి తంటానా



**కర్నూలు:**కర్నూలు ఎంపీ, టీడీపీ నాయకురాలు బైరెడ్డి శబరి దూకుడు చూపిస్తున్నారు. ముఖ్యంగా రాజకీయంగా ఆమె ప్రతిపక్షం వైసీపీని టార్గెట్ చేస్తున్న విషయం తెలిసిందే. వైసీపీ నేతల గోదాముల్లో అక్రమ రేషన్ బియ్యం నిల్వలు ఉన్నాయని ఆరోపించిన ఆమె.. 24 గంటలు గడవకముందే.. వాటిని సీజ్ చేయించేలా వ్యవహరించారు. అయితే.. ఉమ్మడి ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్నా వైసీపీ నేతల అక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగుతుండడంపై.. ఆమె నిప్పులు చెరగడం గమనార్హం.పాణ్యం మండలం కాటసాని రాంభూపాల్ రెడ్డి గోరుకల్లు తాండ లో అక్రమంగా నిల్వ ఉంచిన 500 రేషన్ బియ్యం,అలాగే తమ్మరాజుపల్లె గ్రామంలో కూడా అక్రమంగా నిల్వ ఉంచిన 1000 క్వింటాళ్ల రేషన్ బి య్యం అక్రమ గోదాములపై బుధవారం రాత్రి ఎంపీ బైరెడ్డి శబరి స్వయాన అధికారులతో కలిసి మెరుపు దాడి చేశారు. 1500 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం సిజ్ చేశారు. వీటిని పాణ్యం ఎం ఆర్ ఓ కు అప్పగించారు. బాధ్యులపై కేసులు నమోదు చేయాలని కూడా ఆదేశించారు.ఇక, శబరి దూకుడుతో వైసీపీ నాయకులు మౌనంగా ఉండిపోయారు. సరిచేసుకునే అవకాశం కూడా ఇవ్వ కుండానే.. శబరి దూకుడుగా వ్యవహరించడంతో నాయకులు విస్తుపోతున్నారు. వాస్తవానికి.. కర్నూలులో రేషన్ బియ్యం వ్యవహారం ఎప్పుడూ పార్టీలకు టార్గెట్ గానే మారింది. అయితే.. అందరూ సర్దు పోయే రాజకీయాలు మాత్రమే చేశారు. దీంతో ఎప్పుడు బయట పడడం అన్నది చాలా చాలా తక్కువ గానే జరిగింది.అయితే.. తొలిసారి శబరి.. వ్యక్తిగత అజెండాను పెట్టుకుని ముందుకు సాగు తున్నారన్న చర్చ ఉంది. దీంతో వైసీపీ నాయకులను ఆమె టార్గెట్ చేస్తున్నారు. కానీ, వాస్తవానికి.. దీనిలో కొందరు అధికార పార్టీ నాయకుల హస్తం కూడా ఉందని ప్రచారం జరుగుతోంది. దీంతో అధికార పార్టీ నాయకులు.. ఇదేం పద్ధతని గొణుక్కుంటున్నారు. ఇప్పటి వరకు ఎవరికివారు వ్యాపారాల విషయంలో జోక్యం చేసుకోలేదని.. కానీ.. ఇప్పుడు వ్యాపారాలపై దాడులు చేస్తే.. రేపు అది మన మెడకే చుట్టుకునే అవకాశం ఉంటుందని అంటున్నారు. కానీ.. శబరి మాత్రం తన నియోజకవర్గంలో ఎలాంటి తప్పులు జరిగినా ఊరుకునేది లేదని చెబుతున్నారు.

# బాబు గారు ఇక ఆపేయండి..
## మండుతున్న అమరావతి రైతు

**అమరావతి:**రాజధాని అమరావతి నిర్మాణంపై గందరగోళం సృష్టించొద్దని ప్రభుత్వానికి అమరావతి రైతులు కోరుతున్నారు. అమరావతి కోసమంటూ తీసుకున్న 34 వేల ఎకరాల్లో ఇంకా ఎలాంటి అభివృద్ధి కనిపించకపోవగా, కొత్తగా మరో 44 వేల ఎకరాలు కావాలంటూ ప్రభుత్వం ప్రకటనలు చేస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయానికి గురైన రైతులు.. కూటమి ప్రభుత్వంపై కొండంత ఆశ పెట్టుకుంటే ఇప్పుడు కూడా కాలయాపన చేసే ప్రణాళికలు మళ్లీ తెరపైకి తెస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో రైతులు బహిరంగంగా మాట్లాడకపోయినా, రైతు నాయకుడు, మాజీ మంత్రి వడ్డే శోభనాదీశ్వరరావు చేసిన విమర్శలు అమరావతి రైతుల అభిప్రాయమేనన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతో రాజధాని అమరావతిలో 34 వేల ఎకరాలను రైతులు స్వచ్ఛందంగా సమకూర్చారు. 2014-19 మధ్య రాజధాని నిర్మాణానికి జరిగిన ప్రయత్నాలు కన్నా, ప్రచారమే ఎక్కువన్న విమర్శలను అప్పట్లో ఎదుర్కొన్నారు. అయితే నిధుల సమీకరణ, న్యాయ వివాదాలు, భూ సమీకరణ వంటి చిక్కుముడుల వల్ల అప్పట్లో తాత్కాలిక భవనాల నిర్మాణానికే ప్రభుత్వం పరిమితమైంది. ఇక 2019 తర్వాత వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల అమరావతి రైతులు తీవ్రంగా నష్టపోయారనే అభిప్రాయం ఉంది. ఈ పరిస్థితుల్లో వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి



చంద్రబాబుపైనే ఉంది. అయితే చంద్రబాబు 4.0 ప్రభుత్వం గద్దెనెక్కిన నుంచి రాజధాని నిర్మాణం దిశగా అనేక చర్యలు తీసుకుంటున్నారని అంటున్నారు. కానీ, వాస్తవంగా పనులు ఎక్కడా జరుగుతున్నట్లు కనిపించకపోవడంతో క్రమంగా అసంతృప్తి విస్తరిస్తోంది.ఒకవైపు నిధులు సేకరణలో తలమునకలైన ప్రభుత్వం, మరోవైపు టెండర్ల ప్రక్రియను పది నెలలుగా కొనసాగిస్తోంది. ఇవి ఇప్పుడిప్పుడే కార్యరూపం దాల్చి పనులు పట్టాలెక్కుతాయనే పరిస్థితి కనిపిస్తోంది. అయితే ఈ పనులు మొదలు కాకముందే రాజధానికి 34 వేల ఎకరాలు సరిపోవని, ఇంకా 44 వేల ఎకరాలు అవసరమని ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తేవడం అమరావతి రైతులతోపాటు రాజధాని కోసం ఎదురుచూస్తున్న ప్రజలు నైరాశ్యంలోకి జారిపోతున్నారు. 34 వేల ఎకరాల్లో కనీసం వెయ్యి ఎకరాల్లో కూడా అభివృద్ధి పనులు జరగడం లేదని అంటున్నారు. రాజధాని భూముల్లో ప్రభుత్వ పరంగా సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ మాత్రమే నిర్మించాల్సివుంటుంది. అదేవిధంగా రోడ్లు, కాలువలకు కొంత భూమి అవసరం ఉంటుంది. ఇక భవిష్యత్తులో ఎప్పుడో అవసరమయ్యే మెట్రో, ఎయిర్ పోర్టు వంటి వాటి కోసం ఇప్పుడు ప్రయత్నాలు చేయడమంటే అమరావతి నిర్మాణ పనులను మరింత ఆలస్యం చేయడమేనా? అంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి.గతంలో చేసిన పొరపాటు వల్ల వైసీపీ ప్రస్తుతానికి ప్రభుత్వాన్ని ప్రశ్నించలేకపోతోందని అంటున్నారు. కానీ, కొత్తగా 44 వేల ఎకరాలు అంటూ ప్రభుత్వం అడుగులు వేస్తే, మొత్తం ప్రాజెక్టుకే కొర్రీ పడేలా ఆ పార్టీ వ్యవహరించొచ్చని రైతులు భయపడుతున్నారు. తమ బాధను ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎలా చెప్పుకోవాలో అర్థం కావడం లేదని వాపోతున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిధులతో ప్రభుత్వ పరంగా చేయాల్సిన పనులు చేయొచ్చు కదా? అంటూ నిరసన గళం వినిపిస్తున్నారు. మరో రెండుదశాబ్దాల తర్వాత అవసరమయ్యే వసతుల కోసం ఇప్పుడు ఆలోచించడాన్ని తన విజన్ గా చెప్పుకోవడంలో తప్పులేదు కానీ, ఇప్పుడు జరగాల్సిన పనులను ఆలస్యం చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని గుర్తించాలని ప్రభుత్వానికి హితవు పలుకున్నారు.

# గోల్డ్ కార్డ్ మార్కెటింగ్ స్ట్రాటజీ ఇదే.. మస్క్ టెక్నాలజీతో అమెరికా వీసా మరింత సులభం




**అమెరికా:**డొనాల్డ్ ట్రంప్ కలల ప్రాజెక్ట్ 'గోల్డ్ కార్డ్' ఇప్పుడు టెక్నాలజీ, మార్కెటింగ్ సరికొత్త కలయికతో ప్రపంచ కుబేరుల కోసం అమెరికా తలుపులు తెరువడానికి సిద్ధంగా ఉంది. ఎలాన్ మస్క్ డోజ్ టీమ్ అభివృద్ధి చేస్తున్న అత్యాధునిక సాఫ్ట్‌వేర్, ఈ ప్రత్యేక వీసా అప్లికేషన్, ప్రాసెసింగ్ విధానాన్ని పూర్తిగా మార్చివేయనుంది. అంతేకాదు, సంపన్నులను ఆకర్షించేలా దీని మార్కెటింగ్ వ్యూహాలు కూడా ప్రత్యేకంగా రూపొందిం చబడుతున్నాయి. గోల్డ్ కార్డ్ తయారీ ఎలా జరుగుతోంది? మస్క్ టెక్నాలజీ ఇందులో ఎలా ఉపయోగపడుతుంది? దీని మార్కెటింగ్ ఎలా ఉండబోతోందనే వివరాలను తెలుసుకుందాం.ట్రంప్ 'గోల్డ్ కార్డ్' కేవలం ఒక సాధారణ వీసా కాదు. ఇది సంపన్నుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఒక ప్రతిష్టాత్మకమైన పత్రం. దీని తయారీలో అత్యున్నత నాణ్యత కలిగిన మెటీరియల్స్‌తో పాటు, అత్యాధునిక భద్రతా ఫీచర్లు ఉంటాయి. ట్రంప్ ఆమోదించిన ప్రత్యేక చిహ్నాలు దీనిపై ముద్రించబడతాయి. ఈ ప్రత్యేకమైన వీసాను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంపన్నులకు చేరువ చేయడానికి ఒక ప్రత్యేకమైన మార్కెటింగ్ వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. లగ్జరీ లైఫ్‌స్టైల్ మ్యాగజైన్‌లు, ప్రైవేట్ వెల్త్ మేనేజ్‌మెంట్ సంస్థలు, హై-ఎండ్ ట్రావెల్ ఏజెన్సీల ద్వారా దీనిని ప్రమోట్ చేయనున్నారు. "మీ పెట్టుబడితో అమెరికా పౌరసత్వం పొందండి" లేదా "అమెరికాలో మీ ప్రత్యేక స్థానం కోసం ఆహ్వానం" వంటి ఆకర్షణీయమైన ట్యాగ్‌లైన్‌లను ఉపయోగి స్తారు.అయితే ఈ ప్రాజెక్ట్‌లో అత్యంత కీలకమైన అంశం ఎలాన్ మస్క్ డోజ్ టీమ్ అభివృద్ధి చేస్తున్న సాఫ్ట్‌వేర్. ఈ సాఫ్ట్‌వేర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ వంటి లేటెస్ట్ టెక్నాలజీలతో నిండి ఉంటుంది. ఇది దరఖాస్తుల వేగవంతమైన ప్రాసెసింగ్‌కు మాత్రమే కాకుండా, భద్రతను కూడా పర్యవేక్షిస్తుంది. మోసపూరిత దరఖాస్తులను గుర్తించడం, వ్యక్తిగత డేటాను సురక్షితంగా ఉంచడం దీని ప్రధాన లక్ష్యాలు. అంతేకాకుండా, ముఖ గుర్తింపు వంటి బయోమెట్రిక్ టెక్నాలజీని కూడా ఉపయోగించే అవకాశం ఉంది.
వాణిజ్య శాఖ మంత్రి హోవార్డ్ లుట్నిక్ అభిప్రాయం ప్రకారం.. ఈ గోల్డ్ కార్డ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంపన్నుల నుండి భారీ డిమాండ్ ఉంది. ఇది వారికి అమెరికాలో స్థిరపడటానికి ఒక సువర్ణావకాశం. ట్రంప్ విజన్, మస్క్ టెక్నాలజీ కలయికతో ఈ ప్రాజెక్ట్ ఒక కొత్త మైలురాయిని చేరుకోనుంది. మంత్రి హోవార్డ్ లుట్నిక్ ఈ కార్డుకు భారీ డిమాండ్ ఉందని, ఒక్క రోజులోనే 1000 కార్డులు అమ్ముడయ్యాయని తెలిపారు. వీటి ద్వారా 5 బిలియన్ డాలర్లు వసూలు చేశామని కూడా చెప్పా రు. ప్రపంచవ్యాప్తంగా 3.7 కోట్ల మంది ఈ కార్డును కొనే సామర్థ్యం కలిగి ఉన్నారని ఆయన అంచనా వేశారు. అయితే, ఆ సమయంలో వీటికి సంబంధించిన ఆర్థిక లావాదేవీల వివరా లను మాత్రం ఆయన వెల్లడించలేదు. ప్రస్తుతం ఉన్న వీసాల స్థానాన్ని ఈ గోల్డ్ కార్డ్ భర్తీ చేయనుంది. గత ఏడాది ఈ ప్రోగ్రామ్ ద్వారా అమెరికాకు దాదాపు 4 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చింది.

# పేరెంట్స్ కి ఇష్టం లేని పెళ్లి... హైకోర్టు కీలక వ్యాఖ్యలు



**అలహాబాద్ :**ఈ పెద్దోళ్లున్నారే మా ప్రేమను ఎప్పటికీ అర్థం చేసుకోరు.. అనేది ఓ తెలుగు సినిమాలో ఫేమస్ డైలాగ్! ప్రేమించుకున్న మెజారిటీ జంటలు బయటకో, లోలోపలో ఈ మాట అనుకుంటూనే ఉంటారని అంటారు. ఈ సమయంలో.. ఇలా తల్లితండ్రులకు ఇష్టం లేకుండా పెళ్లి చేసుకున్న జంటలు పోలీస్ సెక్యూరిటీ కోరడంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.అవును... తల్లితండ్రులకు ఇష్టం లేకుండా పెళ్లి చేసుకున్న జంటల రక్షణ విషయంలో హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పేరెంట్స్ కు ఇష్టం లేదనే ఓకే ఒక్క కారణం చూపించి పోలీసు సెక్యూరిటీ కోరలేరని అలహాబాద్ హైకోర్టు వ్యాఖ్యానించింది. ఆ సమయంలో జంటలు ఒకరికొకరు అండగా నిలుస్తూ సమాజాన్ని ఎదుర్కోవాలని న్యాయస్థానం సూచించింది. వివరాల్లోకి వెళ్తే... ఉత్తరప్రదేశ్ కు చెందిన శ్రేయ కేసర్వానీ పెద్దలను ఎదురించి తన ఇష్టపూర్వకంగా వివాహం చేసుకున్నారు. ఈ క్రమంలో తమకు రక్షణ కల్పించాలని.. తమ వైవాహిక జీవితంలో ఇతరులు ఎవ్వరూ జోక్యం చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఇటీవల శ్రేయ కేసర్వానీ, ఆమె భర్త అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందులో భాగంగా... కేవలం తల్లితండ్రుల ఇష్టానికి వ్యతిరేకంగా వివాహం చేసుకున్నంత మాత్రాన్న అలాంటి జంటకు పోలీసు రక్షణ కల్పించాల్సిన అవసరం లేదని.. ఈ మేరకు గతంలో సుప్రీంకోర్టూ ఇదే తరహా కేసులో తీర్పునిచ్చిందని తెలిపింది.పైగా వీరి పిటిషన్ ను పరిశీలించిన తర్వాత ఈ జంటకు తీవ్రమైన ముప్పు పొంచి లేదని అర్థమవుతోందని అభిప్రాయపడింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ఆధారంగా తాజా పిటిషన్ పై ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం లేదని.. వీరి జీవితానికి ప్రమాదం ఉందని చెప్పేందుకు ఒక్క కారణం కూడా లేదని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.ఒక వేళ నిజంగా పిటిషనర్ల జీవితానికి, స్వేచ్ఛకు ముప్పు ఉండే కేసులకు తాము భద్రత కల్పిస్తామని.. కానీ, అలాంటి ప్రమాదం లేనప్పుడు.. సమాజాన్ని ఎదుర్కోవడానికి దంపతులిద్దరూ ఒకరికొకరు అండగా నిలబడాలని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. వీరి పిటిషన్ ను కొట్టివేసింది

# జూపల్లి వర్సెస్ వేముల.. స్టేజ్‌పైనే వాగ్వాదం!

**నిజామాబాద్ :**తెలంగాణలో బీఆర్ ఎస్, కాంగ్రెస్ నాయకులకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొన్న విషయం తెలిసిందే. కాంగ్రెస్‌పై సూటి పోటి విమర్శలతో బీఆర్ ఎస్ నాయకులు, బీఆర్ ఎస్ తప్పులను ఎండగడుతూ.. కాంగ్రెస్ నాయకులు వాగ్యుద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా గురువారం.. నిజామాబాద్ జిల్లాలోని భీంగల్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావుకు బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తల నుంచి భారీ సెగ తగిలిందికల్యాణ లక్ష్మి పథకం కింద లబ్దిదారులైన వారికి చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమంలో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు పంపిణీ చేసిన తర్వాత ఆయన మాట్లాడేందుకు మైకు తీసుకున్న సమయంలో బీఆర్ ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అక్కడకు చేరుకున్నారు. తొలుత పోలీసులు వద్దని వారించినా.. ఆయన వారిని లెక్క చేయకుండా.. నేరుగా స్టేజ్ ఎక్కి.. మంత్రి చేతిలోని మైకు లాక్కున్నారు. ఏం చేశారని.. డబ్బా కొట్టుకుంటున్నారు? అని ప్రశ్నిం చారు.మహిళలకు తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చా రని.. అది ఏమైందని వేముల ప్రశ్నిం చారు. అంతేకాదు.. ఎన్నికల సమయంలో



తప్పుడు వాగ్దానాలు చేసి.. దొడ్డిదారిలో ప్రజలను వశం చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు.. బీఆర్ ఎస్ డౌన్ డౌన్ అంటూ.. నినాదాలతో హోరెత్తించారు. మరోవైపు.. వేముల వర్గీయులు కూడా అక్కడకు చేరుకుని మంత్రి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అయితే.. వేముల విమర్శలకు జూపల్లి కూడా ఘాటుగానే స్పందించారు. బీఆర్ ఎస్ ఇచ్చిన హామీల సంగతేంటని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి ఇస్తామని.. ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నిం చారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రులు అందరూ కలిసి చేసిన అప్పునకు సరిసమానంగా పదేళ్లలో కేసీఆర్ అప్పులు చేశారని..రాష్ట్రాన్ని దివాలా తీసేలా చేశారని ఎదురుదాడి చేశారు. ఓ సందర్భంలో వీరి వాగ్వాదం శృతి మించడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువురికి సర్ది చెప్పి.. వేములను అక్కడ నుంచి పంపేశారు.

# వయసు దాచిన 'వాంఛ' సంచలన నివేదిక

**ఢిల్లీ:**దేశంలో పెరుగుతున్న అత్యాలిచార ఘటనలు సభ్య సమాజాన్ని నివ్వెరపోయేలా చేస్తున్నాయి. ఈ రాష్ట్రం ఆ రాష్ట్రం అని కాదు.. దాదాపు దేశవ్యాప్తంగా వయసుతో సంబంధం లేకుండా.. చిన్నారులు, మహిళలపై దార ుణాలు జరుగుతున్నాయి. ఇక. పురుషుల విషయానికి వస్తే.. 70-90 ఏళ్ల వాళ్లు కూడా.. ఈ ఘటనల్లో



నిందితులుగా తేలు తున్నారు. జైళ్ల పాలవుతున్నారు. మరి ఇలా ఎందుకు జరుగుతోంది? కారణాలు ఏంటి? అనేది ఆసక్తిగా మారింది.దీనిపై ఢిల్లీకి చెందిన ఓ సర్వే సంస్థ గత ఆరుమాసాలుగా దేశవ్యాప్తంగా సర్వే చేసింది. దీనిలో కొన్ని సంచ లన విషయాలు వెలుగు చూశాయి. తీసుకునే ఆహారంలో పెరుగుతున్న రసాయన పదార్థాలు వాంఛలను పేట్రేగేలా చేస్తున్నాయన్నది ప్రధాన అంశం. అయితే.. ఇది అందరిలోనూకనిపించాలి కదా? అనే ప్రశ్న వస్తుంది. కానీ, దాదాపు కొన్నాళ్లుగా కోరికలను అణిచిపెట్టుకున్న వారిలో ఈ రసాయనాల ప్రభావం ఎక్కువగా ఉంటోందని తెలిపింది.ముఖ్యంగా షుగర్ వ్యాధిలేని పురుషులు.. మహిళల్లోనూ రసాయనాల ప్రభావం ఎక్కువగా ఉంటోందని తెలిపింది. ఢిల్లీలో కొన్నాళ్ల కిందట.. జరిగి ఓ ఘటనను ప్రస్తావిస్తూ.. దీనిలో బాధితులైన ఇద్దరు యువకుల వ్యవహారాన్ని ప్రస్తావించడం గమనార్హం. 50-60 ఏళ్ల మధ్య వయసున్న ఓ మహిళ.. ఇద్దరు యువకులను నిర్బంధించిన తీరు అప్పట్లో సంచలనం రేపింది. దీని కి కారణం.. రసాయనాలేనన్నది సర్వే సారాంశం.ఇక, చిన్నారులపై లైంగిక దాడులు పెరిగిపోవడానికి.. అసహజచెబుతున్న మాట.

# ప్రభుత్వ ఉద్యోగుల సంతకాలకు 'భాష' ఫిక్స్..
## సర్కార్ సంచలన నిర్ణయం

**తమిళనాడు:**రాష్ట్ర స్థానిక భాషతో సంబంధం లేకుండా ఏ ప్రభుత్వ ఆఫీసులో చూసినా, మెజారిటీ ప్రభుత్వ ఉత్తర్వులను చూసినా అవన్నీ గరిష్టంగా ఇంగ్లిష్ భాషలోనే ఉంటున్న సంగతి తెలిసిందే! ఇక ప్రభుత్వాల నుంచి వచ్చే నోటీసులు, ప్రభుత్వాధికారుల వివరాలు సైతం ఇంగ్లిష్ లోనే ఉంటున్నాయి! ఈ సమయంలో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.అవును... జాతీయ విద్యా విధానంపై కేంద్ర ప్రభుత్వానికి, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య గత కొంతకాలంగా వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. పైగా 2026లో రాష్ట్రంలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఈ వివాదం మరింతగా చినికి చినికి గాలివానగా మారుతోందని అంటున్నారు. దీంతో... స్టాలిన్ సర్కార్ తగ్గేదేలే అన్నట్లుగా ముందుకు వెళ్తోంది.ఇందులో భాగంగా... ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో రూపాయి సింబల్ ను తొలగించి.. ఆ స్థానంలో "రూ" అనే అర్థం వచ్చేలా తమిళ అక్షరాన్ని చేర్చారు. ఈ నిర్ణయాన్ని తమిళ సంఘాలు స్వాగతించాయి. స్టాలిన్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని.. మాతృభాషను కాపాడుకునేందుకు తీసుకొన్న చర్యగా అభివర్ణించాయి.ఈ నేపథ్యంలో మరిన్ని సంచలనాత్మక నిర్ణయాలు



తీసుకొంటోంది స్టాలిన్ సర్కార్. ఇందులో భాగంగా.. ఇప్పటికే వాణిజ్య సంస్థలు, షాపింగ్ మాల్స్, రెస్టారెంట్లు మొదలైన వాటి బోర్డులు తమిళ భాషలోనే ఉండాలని సూచించింది. అలాకానిపక్షంలో జరిమానాలు తప్పవని హెచ్చరిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది.ఈ క్రమంలో మరో ముందడుగు వేసింది తమిళనాడు ప్రభుత్వం. ఇందులో భాగంగా... ఇకపై రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులంతా తప్పనిసరిగా వారి వారి సంతకాలను తమిళ భాషలోనే పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేస్తూ స్టాలిన్ తీసుకుంది.

# కన్నవారు దూరమై..
## కలత చెందిన బాలిక ఘోర నిర్ణయం



**జంగారెడ్డి :**సెల్ ఫోన్ వాడొద్దన్నారని.. సరిగ్గా చదవడం లేదని మందలించారాని.. స్నేహితులతో ఎక్కువగా తిరగొద్దన్నారని.. ఆన్ లైన్ గేమ్స్ ఆడొద్దన్నారని.. రకరకాల కారణాలతో పిల్లలు ఆత్మహత్య చేసుకు ంటున్న ఘటనలు తరచూ వినిపిస్తూనే ఉన్న సంగతి తెలిసిందే! అయితే.. తాజాగా కన్నవారు కలిసి ఉండాలని ఓ బాలిక ఆత్మహత్య చేసుకున్న ఘటన తెరపైకి వచ్చింది.అవును... చిన్నప్పుడే కన్నవారు దూరమై అమ్మమ్మగారింట్లో ఉంటున్న బాలిక తీవ్ర మనస్థాపానికి గురైంది! అలా చిన్నప్పటి నుంచీ కన్నవారు దూరమై కలత చెందిన ఆమె దారుణ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా.. సూసైడ్ నోట్ రాసి, ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన జంగారెడ్డి గూడెంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జంగారెడ్డి గూడెం పట్టణానికి చెందిన బాలిక (16) తల్లితండ్రులు చిన్నప్పుడే విడిపోయారు. దీంతో.. స్థానిక రోటరీ కమ్యునిటీ హాలు రోడ్డులోని ఆమె అమ్మమ్మవద్దే ఉంటుంది. ఈ క్రమంలో ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్ చదువుతోంది. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితల్లో ఓ సబ్జెక్ట్ లో ఫెయిల్ అయ్యింది.ఈ నేపథ్యంలో బుధవారం ఎవరూ ఇంట్లో లేని సమయంలో దారుణ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా.. గదిలోని ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సందర్భంగా... తాను చనిపోయిన తర్వాతైనా తన తల్లితండ్రులు కలిసి ఉండాలని.. తన చావుకు ఎవరూ కారణం కాదని.. జీవితంపై విరక్తి చెంది ఈ పని చేసినట్లు సూసైడ్ నోట్ లో పేర్కొంది.ఈ లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, బాలిక మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసుకున్నాట్లు పోలీసులు వెల్లడించారు. కాగా... ఆ బాలిక తల్లితండ్రులు ఆమె మూడో ఏట నుంచే రాజమండ్రిలో వేరు వేరుగా ఉంటున్నారు.

# అమ్మతనం కోసం ఒక మహిళ దారుణమైన చర్య



**ఢిల్లీ:**అమ్మతనం అనేది ప్రతి మహిళ జీవితంలో ఒక మధురమైన కల. అయితే, కొందరికి ఆ కల నెరవేరక బాధపడుతుంటారు. ఢిల్లీకి చెందిన పూజా అనే మహిళ ఏడేళ్లుగా సంతానం కోసం ఎదురుచూస్తోంది. తాను తల్లి కాలేనని తెలుసుకున్న ఆమె, అమ్మతనం కోసం ఎంతకైనా తెగించింది. చివరికి ఆమె చేసిన పనికి పోలీసుల చేతికి చిక్కింది.ఢిల్లీలో నివసిస్తున్న పూజాకు ఏడేళ్ల క్రితం వివాహమైంది. అయితే, ఎంత ప్రయత్నించినా ఆమెకు సంతానం కలగలేదు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన పూజ, ఒక దారుణమైన నిర్ణయం తీసుకుంది. తాను గర్భవతిగా ఉన్నట్లు భర్తను నమ్మించింది. డెలివరీ తేదీ దగ్గరపడుతుండటంతో తల్లిదండ్రులతో కలిసి ఆసుపత్రికి వెళ్తున్నట్లు భర్తకు చెప్పింది.అక్కడే అసలు ట్విస్ట్ చోటుచేసుకుంది. ఆసుపత్రికి వెళ్లిన పూజ, అక్కడ ఉన్న ఒక పసిపాపను కిడ్నాప్ చేసింది. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి పూజను గుర్తించారు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. తాను తల్లి కాలేనని తెలుసుకున్నందునే ఆ పసిపాపను కిడ్నాప్ చేసినట్లు పూజ పోలీసుల ఎదుట ఒప్పుకుంది.ఈ ఘటనతో ఒక్కసారిగా అందరూ షాక్‌కు గురయ్యారు. అమ్మతనం కోసం ఒక మహిళ ఇంత దారుణమైన చర్యకు పాల్పడటం కలిచివేస్తోంది. పోలీసులు ప్రస్తుతం ఈ కేసుపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# ఈసారి శాలరీ హైక్స్ లేనట్టే.. టెక్కీలకు షాక్

**అమెరికా:**ట్రంప్ టారిఫ్ ల నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ పైన ప్రభావం చూపించింది. మనదేశంలోని టాప్ టెన్ కంపెనీలలో ఒకటిగా ఉన్న విప్రో కూడా ట్రంప్ తాజాగా తీసుకున్న నిర్ణయాలతో ప్రభావితమైంది. కొత్త ఆర్థిక సంవత్సరంలో ట్రంప్ నిర్ణయాలతో ఐటీ సేవల రంగం భారీగా ప్రభావితమైంది.టెక్కీలకు విప్రో షాక్ఈ క్రమంలోనే యూరప్, అమెరికాలో ఎక్కువ మంది క్లైంట్ లు ఉన్న కంపెనీ అయిన విప్రో తాజాగా తమ కంపెనీలో పనిచేస్తున్న టెక్కీలకు ఊహించని షాక్ ఇచ్చింది. ప్రస్తుతం కంపెనీలో పని చేసే



ఉద్యోగులకు వేతనాల పెంపు విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. తన నాలుగవ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేసిన విప్రో ప్రస్తుతం లాభాల విషయ ంలో మార్కెట్ అ ం చ ౕ న ా ల న ు అందుకోలేకపోయింది .ఇక నేడు ఇంట్రాడేలో షేర్ ధర భారీగా క్షీణించింది. ప్రస్తుతం వ్యాపా రంలో కొనసాగుతున్న ఒడిదుడుకుల నేపథ్యంలో, ఈ త్రైమాసికంలో నష్టాలను చూసిన విప్రో ప్రస్తుతం ఉద్యోగులకు వేతనాల పెంపు లేదని తేల్చి చెప్పేసింది. తమ ఉద్యోగులకు శాలరీ హైక్స్ విషయంలో ప్రస్తుతం తాము చాలా దూరంగా ఉన్నామని, సమయం వచ్చినప్పుడు హైక్స్ గురించి ప్రకటన చేస్తామని చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ సౌరభ్ గోవిల్ పేర్కొన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరం ఆరంభంలోనే ఒడిదుడుకులుగత ఆర్థిక సంవత్సరంలో విప్రో పదివేల మంది టెక్ ఫ్రెషర్ లను రిక్రూట్ చేసుకుంది. ఇక కొత్త ఆర్థిక సంవత్సరంలో ఒడిదుడుకుల కారణంగా నియామకాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని విప్రో భావిస్తుంది. 2024 సెప్టెంబరు కంపెనీ చివరగా తన ఉద్యోగులకు వేతన పెంపు లను అందించింది. దానికి ముందు డిసెంబర్ 2023 లోను కంపెనీ హైక్స్ ఇచ్చింది .వేతన పెంపు కోసం చూస్తున్న టెక్కీలకు నిరాశఇక ఈ క్రమంలో ఈ సంవత్సరం కూడా మూడవ త్రైమాసికం చివర్లో లేదా లాస్ట్ క్వార్టర్లో విప్రో హైక్స్ ఇచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఏదేమైనా ఇప్పుడు వేతన పెంపు కోసం ఎదురుచూస్తున్న టెక్కీలకు మాత్రం విప్రో భారీ షాకే ఇచ్చిందని చెప్పాలి.

# నిజం చెప్పినందుకు 40 సెకన్లలో భారతీయుడి అమెరికా వీసా తిరస్కరణ



**అమెరికా:**అమెరికా వెళ్లాలని కలలు కంటున్న ఓ భారతీయుడి ఆశ నిమిషాల్లోనే ఆవిరైంది. వీసా ఇంటర్వ్యూలో అతడు చెప్పిన ఒకే ఒక్క సమాధానం అతడికి ఊహించని షాక్ ఇచ్చింది. కేవలం 40 సెకన్లలోనే అతడి వీసా దరఖాస్తును తిరస్కరించారు. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటూ అతడు తన ఆవేదనను వెళ్లగక్కాడు. నిజాయితీగా సమాధానం చెప్పినా తనకు వీసా ఇవ్వకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఇంతకీ ఏం జరిగిందంటే..అనే రెడిట్ యూజర్ తన బాధను ఓ పోస్ట్ ద్వారా వెల్లడించాడు. తాను ఇటీవల బీ1/బీ2 వీసా కోసం యూఎస్ ఎంబసీకి వెళ్లానని తెలిపాడు. అక్కడ తనను కేవలం మూడు ప్రశ్నలు మాత్రమే అడిగారని, నిమిషం తిరిగేలోపే తన వీసాను తిరస్కరించారని వాపోయాడు. అమెరికా ఎందుకు వెళ్లాలనుకుంటున్నారు? మీరు ఇంతకుముందు భారత్ వెలుపల ఎప్పుడైనా పర్యటించారా? అమెరికాలో మీకు బంధువులు లేదా స్నేహితులు ఎవరైనా ఉన్నారా? అని అధికారులు ప్రశ్నించారట. ఈ ప్రశ్నలకు ఆ వ్యక్తి నిజాయితీగా సమాధానం చెప్పాడు. "నేను రెండు వారాల పాటు వెకేషన్ కోసం ఫ్లోరిడా వెళ్లాలనుకుంటున్నాను. ఇప్పటివరకు నేను భారత్ దాటి ఎక్కడికీ వెళ్లలేదు. ఫ్లోరిడాలో నాకు ఒక గర్ల్‌ఫ్రెండ్ ఉంది" అని బదులిచ్చాడు. అయితే, ఆ వ్యక్తి సమాధానాలు యూఎస్ ఎంబసీ అధికారికి నచ్చలేదని తెలుస్తోంది. అతడు వీసాకు అర్హుడు కాదని చెబుతూ తిరస్కరణ పత్రాన్ని అతడి చేతిలో పెట్టారు.తాను కేవలం పర్యటన కోసమే అమెరికా వెళ్లాలనుకున్నానని, తన గర్ల్‌ఫ్రెండ్‌ను కలవడం అనేది ఒక అదనపు అవకాశం మాత్రమేనని ఆ వ్యక్తి స్పష్టం చేశాడు. తాను కేవలం రెండు వారాలు మాత్రమే అక్కడ ఉండి తిరిగి భారత్‌కు వచ్చేస్తానని చెప్పినా అధికారులు తన అభ్యర్థనను తిరస్కరించడం అతడికి బాధ కలిగించింది. వీసా ఎందుకు తిరస్కరించారో అర్థం కావడం లేదని అతడు ఆవేదన వ్యక్తం చేశాడు.ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది "మీరు మీ గర్ల్‌ఫ్రెండ్ గురించి చెప్పడం వల్లే మీ వీసాను తిరస్కరించారు. మీరు ఆమె సహాయంతో అమెరికాలో అక్రమంగా ఉండిపోతారని వారు భయపడి ఉంటారు" అని కామెంట్లు పెడుతున్నారు. మరికొందరు మాత్రం నిజాయితీగా సమాధానం చెప్పినా వీసా తిరస్కరించడం అన్యాయమని అభిప్రాయపడుతున్నారు.

# మహిళా జడ్జిల్లో టాప్ తెలంగాణ.. ఇండియా జస్టిస్ రిపోర్టు వెల్లడి

**హైదరాబాద్ :**దేశ న్యాయ వ్యవస్థ స్వరూపాన్ని కళ్లకు కట్టినట్లుగా చెప్పే రిపోర్టు ఒకటి విడుదలైంది. ఇందులో దేశ వ్యాప్తంగా ఉన్న న్యాయమూర్తుల సంఖ్యతో పాటు ఖాళీలు.. పెండింగ్ కేసులు.. జనాభాకు తగ్గట్లు కోర్టు.. న్యాయమూర్తులు ఉన్నారా? ఎంత తేడా ఉంది? లాంటి ఎన్నో ఆసక్తికర అంశాల్ని ఇండియన్ జస్టిస్ 2025 రిపోర్టు కళ్లకు కట్టినట్లుగా చూపింది.2025 జనవరి నాటికి దేశంలో పెండింగ్ కేసుల సంఖ్య 5.1 కోట్లు దాటినట్లుగా పేర్కొంది. జడ్జిల నియామకంలో ఆలస్యం.. జనాభాకు సరిపడా న్యాయమూర్తులు లేకపోవటం కూడా దీనికి కారణంగా పేర్కొంది. కరోనా నేపథ్యంలో ఆన్ లైన్ విచారణ.. వర్చువల్ పద్దతిలో విచారణలు జరపటం కారణంగా కేసుల విచారణలో వేగం పుంజుకున్న విషయాన్ని వెల్లడించింది. ఏటా నమోదవుతున్న కేసులకు మించి పిటిషన్లను పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్న వైనాన్ని రిపోర్టులో పేర్కొన్నారు. అదే సమయంలో హైకోర్టు.. ఇతర కిందిస్థాయి కోర్టుల్లోనూ కేసుల పరిష్కార రేటు మెరుగు పడినట్లుగా వెల్లడైంది. పలు సంస్థల సాయంతో ఈ అధ్యయనాన్ని చేపట్టారు.దేశ వ్యాప్తంగా ఈ ఏడాది ఆరంభానికి హైకోర్టుల్లో మొత్తం మంజూరు చేసిన పోస్టుల్లో 33 శాతం మంది జడ్జిల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అత్యధికంగా అలహాబాద్.. మధ్యప్రదేవ్ హైకోర్టుల్లో ఒక్కో న్యాయమూర్తి మీద 15 వేల కేసుల పని భారం ఉంది. తెలంగాణలో 42 మంది జడ్జిలకు 30 మంది మాత్రమే ఉన్నారు. సుమారు 30 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నిజానికి ప్రతి 98.8 లక్షల మంది జనాభాకు ఒక హైకోర్టు జడ్జి ఉండాలి. కానీ.. ప్రస్తుతం ప్రతి 12.3 లక్షల మంది జనాభాకు ఒక హైకోర్టు జడ్జి ఉన్నారు. తెలంగాణలో ఒక్కో న్యాయమూర్తి మీద 4వేల కేసుల పని భారం పడుతుంది. తెలంగాణలో మొత్తం 655 మంది జడ్జీలు ఉండాల్సి ఉండగా.. కేవలం 440 మంది జడ్జిలు మాత్రమే ఉన్నారు.దేశంలోని జిల్లా కోర్టుల్లో మహిళా జడ్జిల ప్రాతినిధ్యం పెరిగిన వైనం వెల్లడైంది. 2017లో వీరి సంఖ్య 30 శాతం ఉంటే.. 2025లో ఇది కాస్తా 38.3 శాతానికి



పెరిగింది. ఆసక్తికరంగా తెలంగాణ రాష్ట్రంలో 55.3 శాతం మందితో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉంది. హైకోర్టుల్లో మహిళా జడ్జిల ప్రాతినిధ్యం దేశ వ్యాప్తంగా 14 శాతం ఉండగా.. తెలంగాణలో అత్యధికంగా 33.3 శాతం ఉండటం గమనార్హం. దేశంలోని అన్ని హైకోర్టులతో కలిపి ఒకే ఒక్క మహిళా ప్రధాన న్యాయమూర్తి ఉన్నారు.

# పాతబస్తీలో మెట్రో నిర్మాణం.. హైకోర్టు కీలక ఆదేశాలు

**హైదరాబాద్ :**హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనులపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనులపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు గురువారం విచారణ జరిపింది. యాక్ట్ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ వేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది.మెట్రో నిర్మాణం వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయని యాక్ట్ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ తన పిటిషన్‌లో పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏఏజీ వాదనలు వినిపించారు. పురావస్తు శాఖ గుర్తించిన చారిత్రక కట్టడాలకు నష్టం లేకుండా చూస్తున్నామని ఈ సందర్భంగా కోర్టుకు స్పష్టం చేశారు. చారిత్రక కట్టడాలను కూల్చడం లేదని తెలిపారు.

పరిహారం చెల్లించాకే స్థలాలు సేకరించి నిర్మాణాలు చేపడతామని, దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏఏజీ హైకోర్టును కోరారు. ఈ క్రమంలో హైకోర్టు ధర్మాసనం స్పందించింది. మెట్రో నిర్మాణ పనుల్లో భాగంగా



చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం చేయకూడదని సూచించింది.పురావస్తు శాఖ గుర్తించిన చారిత్రక కట్టడాల వద్ద ఎలాంటి పనులు చేపట్టకూడదని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఏప్రిల్ 22 లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇక, పిటిషన్‌పై తదుపరి విచారణను ఈ నెల 22కి వాయిదా వేసింది.ఇది ఇలావుండగా, హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలు పెంచేందుకు సిద్ధమైనట్లు సమాచారం. మెట్రో రైలు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ఎల్ అండ్ టీ సంస్థ నష్టాలు చవిచూస్తుండటంతో ఛార్జీలను పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. 2017 నవంబర్ నుంచి దశలవారీగా మెట్రో రైలు సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. అప్పట్నుంచి గత ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు మెట్రో రైలు నష్టాలు రూ. 6500 కోట్లకు చేరాయని ఎల్ అండ్ టీ సంస్థ పేర్కొంది.స్టేషన్లు, మాల్స్‌లో రిటైల్ స్పేస్ లీజ్, ప్రకటనలతో ఆదాయ మార్గాలను మెరుగుపర్చుకోవడానికి నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నా.. నష్టాలు భరించలేని స్థాయికి చేరాయని పేర్కొంది. ఈ క్రమంలోనే మెట్రో రైలు ఛార్జీలను పెంచక తప్పడం లేదని సంస్థ చెబుతోంది. కాగా, ఇటీవల బెంగళూరులో మెట్రో ఛార్జీలు 44 శాతం పెంచడంతో తాజాగా హైదరాబాద్ మెట్రో కూడా రైలు ఛార్జీలను పెంచేందుకు సిద్ధమైంది. త్వరలోనే ఛార్జీలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఇదేం పిచ్చి పని.. కుటుంబం పట్టించుకోవడం లేదని ఓ యువకుడు ఏం చేశాడంటే

**ఆదిలాబాద్:**ఆదిలాబాద్ జిల్లాలో సంచలనంగా మారిన స్కూల్లో విషప్రయోగం ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని ధర్మపురి గ్రామానికి చెందిన సోయం కిస్టుగా గుర్తించారు. అయితే కుటుంబం పట్టించుకోవడం లేదని.. అందుకే ఏదైనా సంచలనంగా చేయాలని ఇలా చేశానంటూ చెప్పుకొచ్చాడు. దీంతో ఈ ఘటన సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే..ఇచ్చోడ మండలం ధర్మపురిలోని ప్రభుత్వ పాఠశాలకు గత శనివారం, ఆదివారం సెలవుల నేపథ్యంలో.. సిబ్బంది వంట గదికి తాళం వేసి ఇంటికెళ్లారు. సోమవారం ఉదయం వంట చేసే ముందు పాత్రలు కడుగుతుండగా వాటిలోంచి చెడు వాసనతో పాటు నురుగలు వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది చుట్టూ గమనించగా, అక్కడ




పురుగుల మందు డబ్బా కనబడింది.తాగు నీటి ట్యాంక్‌ను పరిశీలించగా, అందులోనూ అదే విషాన్ని కలిపినట్లు గుర్తించారు. సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ మేరకు సంబంధిత ఘటనపై విచారణ చేపట్టాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.పాఠశాల సిబ్బంది కంప్లైంట్ మేరకు.. రంగంలోకి దిగిన పోలీసులు ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షణలో పాఠశాల ప్రాంగణాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, ఖాళీ పురుగుల మందు డబ్బా లభ్యమైంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కొండిభ పంచాయతీ కప్పటివలసలో పౌష్టికహార పక్షోత్సవం..

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జన్ని సింహాద్రి..**



**అనంతగిరి:** అనంతగిరి మండలం కొండిభ పంచాయితీ కప్పటివలస అంగన్వాడీ కేంద్రంలో సూపెర్వైజర్ సత్యవతి ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మాట్లాడుతూ ఏప్రిల్ 8 నుండి 22 వరకు పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అందులో భాగంగా 1000 రోజుల సంరక్షణ అనగా గర్భవతి అని నిర్ధరించుకున్న మొదటి నెల నుండి పిల్లలు రెండు సంవత్సరాలు వచ్చే వరకు తీసుకోవలసిన పౌష్టికాహారం కోసం, గర్భిణి బాలింత అయ్యాక తీసుకోవాల్సిన జాగ్రత్తలు పిల్లల తల్లితండ్రులకు వివరించడం జరిగింది. మూడు సంవత్సరాలు దాటిన ప్రతి పిల్లవానికి అంగన్వాడి కేంద్రంలో పంపాలని అలాగే అర్హులైన లబ్ధిదారులు పోషణ ట్రాకర్ యాప్ లో ఎలా నమోదు చేసుకోవాలో వివరించారు. గ్రామస్తుడైన అయిన యువ నాయకుడు సింహాద్రి మాట్లాడుతూ పౌష్టికాహారం అనేది గర్భిణీలకు మరియు చిన్న పిల్లలకు ఎంతో అవసరమని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కలిమ్మ, పద్మిని, మినీ అంగన్వాడీ టీచర్ అప్పలమ్మ, ఆయాలు ఆశవర్కర్లు గ్రామస్తులు మచుబాబు, సన్యాసిరావు, అప్పన్న, దొబులు, అప్పలరాజు, రామచందర్, అంగన్వాడి పిల్లల యొక్క తల్లిదండ్రులు దొ తదితరాలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షుడు నైని సన్యాసినాయుడు



**హుకుంపేట ప్రతినిధి:** హుకుంపేట మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్ల నూతన కార్యవర్గం ఎన్నుకోను న్నారు. మండల అధ్యక్షుడుగా నైని సన్యాసి నాయుడు, ఉపాధ్యక్షురాలిగా బాడం ధనలక్ష్మి, ట్రెజరరిగా అల్లంగి బాలయ్య, కార్యవర్గ సభ్యులుగా బడ్నాయిని ఆసన్న, పురుసకారి మత్య కొండబాబు, శోభ సూర్య కుమారి, దొబ్బటి నారాయణమ్మ, గోమంగి శ్యామల, వంతల రామయ్యను ఎన్నుకు న్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి. రామస్వామి మరియు సేవమ్ ఉపాధ్యక్షులు మజ్జి సురేష్ కుమార్, ముత్యాంగి సుబ్బారావు, పాంగి కృష్ణ, మండలానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుదాం



**గోపాలపురం మండలం**

గోపాలపురం మండలం వాదలకుంట గ్రామంలో వెదుళ్లకుంట, వాదలకుంటకు సంబందించిన ప్రకృతి వ్యవసాయ చేస్తున్నారైతులు జొన్నలగడ్డ రాంబాబు, వై. కొండలరావు, కే. మార్క్ గారికి సర్పంచ్ మణెమ్మ గారి చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. నవధాన్యాలు వేయడం వలన భూమి నిరజీవంగా మారకుండా శరవంతంగా మారి మొక్కకు బలాన్ని చేకూర్చి మంచి దిగుబడిని ఇస్తుంది, మనిషి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని జి. జోగేంద్ర ప్రసాద్ అన్నారు. పాల్గొన్న వారు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాజ్యలక్ష్మి, అరుణ, శేషగిరి, అంగన్వాడీ సిబ్బంది, గ్రామంలో రైతులు.

# రోజూ ఒక గ్లాస్ మజ్జిగను సేవిస్తే ఇన్ని లాభాలు కలుగుతాయా..?



సాధారణంగా చాలా మంది పెరుగును ఇష్టంగా తింటుంటారు. కానీ మజ్జిగను మాత్రం తీసుకోరు. అందులో నీటి శాతం అధికంగా ఉంటుందని చెప్పి మజ్జిగను సేవించేందుకు అంతగా ఇష్టపడరు. అయితే పెరుగు కన్నా మజ్జిగనే ఎక్కువ ఆరోగ్యకరమైందని పోషకా హార నిపుణులు చెబుతు న్నారు. మన శరీరంలోని వేడిని తగ్గించేందుకు రెండూ ఉపయోగకరమైనవే. కానీ మజ్జిగలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఇది మనకు ఇంకా ఎక్కువ మేలు చేస్తుందని అంటున్నారు. ఇక వేసవి కాలంలో రోజూ ఒక గ్లాస్ మజ్జిగను మధ్యాహ్నం సమయంలో తాగితే ఎంతో మేలు జరుగుతుంది. మజ్జిగ మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మజ్జిగను రోజూ సేవించడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. జీర్ణ వ్యవస్థ పనితీరుకు..మజ్జిగ ప్రొ బయోటిక్ ఆహారాల జాబితాకు చెందినది. అందువల్ల మజ్జిగను రోజూ తాగితే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. కడుపు ఉబ్బరం, అసిడిటీ, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది. మజ్జిగలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల మజ్జిగను రోజూ సేవిస్తే ఎముకలు, దంతాలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుంది. బరువు తగ్గేందుకు..అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి మజ్జిగ మంచి ఆహారం అని చెప్పవచ్చు. మజ్జిగలో ప్రోటీన్లు ఎక్కువగా, కొవ్వు తక్కువగా ఉంటాయి. పెరుగుతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి మంచి ఆహారం అని చెప్పవచ్చు. దీన్ని తాగితే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆకలి వేయదు. దీంతో ఆహార్ తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. మజ్జిగను తాగడం వల్ల వేసవిలో శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. దీంతో వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. ఎండ దెబ్బ నుంచి సురక్షితంగా ఉండవచ్చు. గుండె ఆరోగ్యానికి.. మజ్జిగలో అనేక ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మజ్జిగలో ఉండే బయో యాక్టివ్ సమ్మేళనాలు శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు మజ్జిగను సేవిస్తుంటే ప్రయోజనం ఉంటుంది. దీంతో గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా నివారించవచ్చు.

# దీపం-2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్ ఏప్రిల్ 1 నుంచి జూలై 31వరకు బుకింగ్ నమోదు



**ఏలూరు:**- దీపం-2 కింద రెండో విడత ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి జూలై 31 వ తేదీ వరకు ఈ ఉచిత రెండో సిలిండర్‌ను బుక్ చేసుకోవల్సిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను ఇవ్వడం జరుగుతున్నదన్నారు. అయితే మొదటి విడత 2024 నవంబర్‌లో మొదలై ఈ ఏడాది మార్చి 31తో ముగిసిందన్నారు. ప్రస్తుతం రెండో విడత ఏప్రిల్ 1 నుంచి మొదలైందని, ప్రతీ నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఉచితంగా ఇవ్వబడుతుందన్నారు. దీపం-2 పథకం కింద రెండో విడతలో గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకుంటే.. రెండు రోజుల్లో సిలిండర్ ఇంటికి డెలివరీ చేస్తారన్నారు. మొదట లబ్ధిదారులు డబ్బులు చెల్లిస్తే.. ఆ తర్వాత 48 గంటల్లో ఆ డబ్బును ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్‌లోకి జమ చేస్తుందన్నారు. ఒకవేళ ఏవైనా సమస్యలు వస్తే, పౌరసరఫరాల శాఖ, గ్యాస్ ఏజెన్సీలు వెంటనే పరిష్కరిస్తాయన్నారు. ఒకవేళ గ్యాస్ రాయితీ డబ్బులు జమ కాకపోతే, వినియోగదారులు ఫిర్యాదు చేయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. దీనికి సంబంధించి ఏమైనా అనుమానాలుంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునన్నారు. ఇంకనూ ఎవరైనా లబ్ధిదారులు సంబందిత గ్యాస్ ఏజెన్సీలో ఈకేవైసీ (%జుఖ్జ%) చేసుకోకపోయినా, బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం కాకపోయినా మరియు ఆధార్ అప్ డేట్ చేయించుకోక పోయినా...వెంటనే చేసుకోవాలని తెలిపారు.

# సుప్రీంకోర్టు వెసులుబాటు కల్పించడం శుభ పరిణామం ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**కొల్లేరు సమస్య పరిష్కారానికి మొదటి అడుగు పడింది.**
**ఎట్టకేలకు ఎన్డీఏ ప్రభుత్వాల కృషి ఫలించింది.**
**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**



**ఏలూరు:** ఏలూరు కొల్లేరు ప్రాంత ప్రజల వాదనలు వినిపించేందుకు సుప్రీంకోర్టు మూడు నెలలు వెసులుబాటు కల్పించడం శుభ పరిణామం అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి మొదటి అడుగు పడిందని ఎంపీ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాల మార్గదర్శకత్వంలో తనతో పాటు కైకలూరు, దెందులూరు, ఉంగుటూరు ఎమ్మెల్యేలు డాక్టర్ కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి చేసిన కృషి ఫలించిందని ఎంపీ స్పష్టం చేశారు. కొల్లేరు సరిహద్దులు నిర్ణయించాలని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అధికారులు చేపట్టిన చర్యలతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురికావలసిన పరిస్థితిని ఎమ్మెల్యేలు డాక్టర్ కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి వివరించడం జరిగిందని ఎంపీ తెలిపారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వచ్చారని ఎంపీ వెల్లడించారు. కొల్లేరు ప్రజల సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన భరోసా మేరకు సుప్రీంకోర్టు ఆశ్రయించడం జరిగిందని ఎంపీ తెలిపారు. కొల్లేరు ప్రజల వాదనలు వినేందుకు సుప్రీంకోర్టు సానుకూలత వ్యక్తం చేస్తూ మూడు వారాల గడువు ఇవ్వడం ఊరట లభించిందని ఎంపీ పేర్కొన్నారు. సమగ్ర వివరాలతో జిల్లా కలెక్టర్ నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో సమర్పిస్తారని ఎంపీ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్డీఏ ప్రభుత్వాలు కొల్లేరు సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తున్నాయని ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు.


# నీలి రంగు అరటి పండ్లు నిజమేనా..? ఇవి అసలు ఉన్నాయా..? ఎలాంటి లాభాలను అందిస్తాయి..?



సోషల్ మీడియాలో వస్తున్న ఫొటోలు లేదా వీడియోల్లో అసలు నిజం ఎంత ఉంది.. అన్న విషయం ఎవరికీ తెలియడం లేదు. చాలా మంది ఫేక్ ఫొటోలు, వీడియోలను కూడా నిజమే అని నమ్మి బోల్తా పడుతున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఫొటోలు లేదా వీడియోల్లో అసలు నిజం ఎంత ఉంది.. అన్న విషయం ఎవరికీ తెలియడం లేదు. చాలా మంది ఫేక్ ఫొటోలు, వీడియోలను కూడా నిజమే అని నమ్మి బోల్తా పడుతున్నారు. ప్రముఖ మీడియా సంస్థలు సైతం ఫేక్ ఫొటోలు, వీడియోలు, అసలు వాటికి తేడా గుర్తించలేకపోతున్నాయి. అయితే అలా ఈ మధ్య కాలంలో వైరల్ అయిన చాలా ఫొటోల్లో నీలి రంగు అరటి పండ్ల ఫొటో కూడా ఒకటి. ఈ అరటి పండ్లను బ్లూ జావా అరటి పండ్లని అంటారని, ఈ రంగులో ఉన్న పండ్లను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని చాలా మంది సోషల్ మీడియాలో నీలి రంగులో ఉన్న అరటి పండ్ల ఫొటోలను షేర్ చేస్తున్నారు. అయితే ఫ్యాక్ట్ చెక్ సంస్థలు చెబుతున్న ప్రకారం ఆ ఫొటోలు నిజమైనవి కావని, అవి మార్ఫింగ్ చేయబడ్డాయని తేలింది. సోషల్ మీడియా ఫొటోలు అసలువి కావు..

నీలి రంగు అరటి పండ్లు ఉన్నాయి. కానీ అవి మరీ అంత నీలి రంగులో ఉండవు. ఆకుపచ్చ రంగుపై కాస్త నీలి రంగు కోటింగ్ వేస్తే ఎలా ఉంటుందో ఆ పండ్లు అలా ఉంటాయి. ఇక ఆ పండ్లు పండే కొద్దీ మీద తొక్క పసుపు రంగులోకి మారుతుంది. సాధారణ అరటి పండ్లలాగే ఆ తొక్క కూడా పసుపు రంగులో ఉంటుంది. కానీ లోపల గుజ్జు మాత్రం ఐస్ క్రీమ్‌లా చాలా మెత్తగా మారుతుంది. దీంతో బ్లూ జావా అరటి పండ్లనే ఐస్ క్రీమ్ అరటి పండ్లు అని కూడా పిలుస్తారు. సాధారణ అరటి పండ్లతో పోలిస్తే వీటి గుజ్జు చాలా మెత్తగా ఉంటుంది. ఐస్ క్రీమ్ ఫ్లేవర్‌ను కలిగి ఉంటుంది. కనుకనే ఈ అరటి పండ్లను ఐస్ క్రీమ్ బనానాస్ అని కూడా పిలుస్తారు. అంతేకానీ ఈ పండ్ల తొక్క లేదా లోపలి గుజ్జు చిత్రాల్లో చూపించినట్లు నిజంగానే నీలి రంగులో ఉండదు. కొందరు యూజర్లు నెటిజన్లను తప్పుదోవ పట్టించేందుకే సాధారణ అరటి పండ్లను ఫోటోషాప్ చేసి అలా నెట్‌లో వైరల్ చేశారని ఫ్యాక్ట్ చెక్ సంస్థలు తేల్చాయి. ఆగ్నేయాసియాలో సాగు ఎక్కువ..ఇక బ్లూ జావా అరటి పండ్లు కేవలం కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పండుతాయి. ఆగ్నేయ ఆసియా ప్రాంతంతోపాటు హవాయి దీవుల్లో బ్లూ జావా అరటి పండ్లను బాగా పండిస్తారు. ఇండోనేషియా, ఫిలిప్పీన్స్‌లలోనూ ఈ అరటి పండ్లను ఎక్కువగా సాగు చేస్తారు. వీటి ధర చాలా ఎక్కువగా ఉంటుంది. వీటి ఐస్ క్రీమ్ ఫ్లేవర్ కారణంగా చాలా మంది ఈ పండ్లను ఇష్టంగా తింటారు. ఈ పండ్లు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. బ్లూ జావా అరటి పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అనేక ప్రయోజనాలు..ఈ అరటి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా కూడా ఉంటుంది. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ పండ్లలో విటమిన్ బి6 అధికంగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. మూడ్‌ను మారుస్తుంది. ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. మానసిక ప్రశాంతత లభించేలా చేస్తుంది. విటమిన్ బి6 వల్ల మెదడు యాక్టివ్‌గా మారి ఆరోగ్యంగా ఉంటుంది. గర్భిణీలు ఈ పండ్లను తింటే వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా బ్లూ జావా అరటి పండ్లను తింటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కానీ సామాజిక మాధ్యమాల్లో షేర్ అవుతున్న ఫొటోల మాదిరిగా ఇవి అచ్చం నీలి రంగులో ఉంటాయని భ్రమ పడకండి.

# తలనొప్పి తగ్గేందుకు ఇంగ్లీష్ మెడిసిన్‌తో పనిలేదు..ఈ ఇంటి చిట్కాలను పాటిస్తే చాలు..



ప్రస్తుతం చాలా మంది నిత్యం తలనొప్పి సమస్యతో బాధపడుతున్నారు. దీన్ని పట్టించుకోకుండా అలాగే నిర్లక్ష్యం చేస్తే అది మైగ్రేన్‌గా కూడా మారుతోంది. తలనొప్పి వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. పని ఒత్తిడి, ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు వంటి కారణాల వల్ల చాలా మంది తలనొప్పి బారిన పడుతుంటారు. ఇక ఎండకాలం శరీరంలో నీరు త్వరగా ఆవిరైపోతుంది. దీంతో తలనొప్పి వస్తుంది. డీహైడ్రేషన్ బారిన పడితే తలనొప్పి వస్తుంది. అయితే తలనొప్పి వస్తే అందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పలు పదార్థాలతోనే సహజసిద్ధంగా తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

అల్లం టీ..ఎండాకాలంలో శరీరంలోని నీరు త్వరగా బయటకు పోతుంది. దీంతో డీహైడ్రేషన్ బారిన పడతారు. ఇది తలనొప్పిని కలగజేస్తుంది. ఒక వేళ మీకు వచ్చిన తలనొప్పి ఇలాంటిదే అయితే నీళ్లను బాగా తాగాలి. నీటి శాతం అధికంగా ఉండే పుచ్చకాయలు, తర్బూజా వంటి పండ్లతోపాటు కీరదోసను తినాలి. దీంతో శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందుతుంది. అలాగే శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. దీంతో తలకు రక్త ప్రసరణ మెరుగు పడి తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అల్లం టీని సేవిస్తున్నా కూడా తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి తలనొప్పిని తగ్గిస్తాయి. చిన్న అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీటిలో కాస్త తేనె కలిపి రోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఒక కప్పు మోతాదులో అల్లం టీని సేవించాలి. దీంతో కూడా తలనొప్పి తగ్గిపోతుంది. పెప్పర్‌మింట్ ఆయిల్..పెప్పర్‌మింట్ ఆయిల్ మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీని ఎసెన్షియల్ ను తెచ్చి అందులో కాస్త ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరినూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని నుదుటిపై రాయాలి. రోజుకు ఇలా 2 సార్లు చేస్తే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. బాగా కాంతి ఎక్కువగా ఉండే వస్తువులను తదేకంగా చూసినా కొందరికి తలనొప్పి వస్తుంది. అంటే ఉదాహరణకు టీవీలు లేదా కంప్యూటర్లు, ఫోన్లకు బ్రైట్‌నెస్‌ను అధికంగా పెట్టి కొందరు చూస్తారు. ఇది అసలు మంచిది కాదు. కళ్లపై తీవ్రమైన ఒత్తిడి పడేలా చేస్తుంది. దీంతో తలనొప్పి వస్తుంది. కనుక డిజిటల్ తెరలను ఎల్లప్పుడూ చాలా తక్కువ బ్రైట్ నెస్‌లోనే వీక్షించాలి. అలాగే తలనొప్పి అధికంగా ఉన్నవారు అరటి పండ్లను తింటే మేలు జరుగుతుంది. ఈ పండ్లలో ఉండే మెగ్నిషియం, యాంటీ ఆక్సిడెంట్లు తలనొప్పిని తగ్గిస్తాయి. పండ్లు, నట్స్..రాస్ప బెర్రీలు, బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. యాప్రికాట్స్ లేదా అంజీర్ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అలాగే మెగ్నిషియం అధికంగా ఉండే బాదం పప్పు, జీడిపప్పు, అవిసె గింజలు, చియా విత్తనాలు, గుమ్మడి కాయ విత్తనాలు, బ్రెజిల్ నట్స్ ను తింటుండాలి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ ఇ కూడా ఉంటాయి. ఇవి వాపులను, నొప్పులను తగ్గించేందుకు అద్భుతంగా పనిచేస్తాయి. కనుక తలనొప్పి అధికంగా ఉన్నవారు మెడిసిన్లను వాడకుండా ఈ చిట్కాలను పాటిస్తే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే ఏం చేసినా తలనొప్పి తగ్గడం లేదు అనుకునేవారు డాక్టర్‌ను కలిస్తేనే మంచిది.

## మత్తు పదార్థాల జోలికి వెళితే భవిష్యత్ అంధకారం .. సిఐ నాగరాజు....

**భీమవరం :**విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, హెరాయి న్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని వన్ టౌన్ సిఐ ఎం నాగరాజు అన్నారు. భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణ లో ఈగల్ ఎన్ జీవో ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణపై ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ నాగరాజు మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ట్లయితే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండాలని, చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఈగల్ ఎన్ జీవో చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల నివారణపై ఉక్కుపాదం మోపిందని, అన్ని కళాశాలలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని అన్నారు. కార్య క్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## గురువులకే గురువు డాక్టర్ సర్వేపల్లి...

**భీమవరం :** గురువులకే గురువు డా సర్వేపల్లి రాధా కృష్ణన్ అని, ఆయన జీవితం ఓ స్ఫూర్తి పాఠమని, వృత్తి రీత్యా, వ్యక్తిత్వ రీత్యా, సంస్కార రీత్యా సర్వేపల్లి మహోన్న తుడని జనసేన రాష్ట్ర నాయకులు వబిలి శెట్టి రామకృష్ణ అన్నా రు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సర్ సివి రామన్ స్కూల్లో డా సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శం సర్వేపల్లి అని అన్నారు. న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు, తెలుగు పండితులు కలిగొట్ల గోపాల శర్మ మాట్లాడుతూ ఎదుటివారికి బోధించటం వల్ల తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని మనసా వాచా నమ్మి, ఆచరించిన వ్యక్తి సర్వేపల్లి అని, కష్టమైన అంశాన్ని కూడా విద్యార్థులకు అతి సులభంగా బోధించేవారాయన అని, ఉపాధ్యాయుడి బాధ్యత ఎప్పుడూ గురుతరమైనదేనని అన్నారు.నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 30 మంది విద్యార్థులకు సర్వేపల్లి జీవిత చరిత్రపై పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమ తులను అందజేశామ న్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పెండ్యాల సరిత, ఉపాధ్యాయులు రాధ, కే పార్వతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి

**అరకులోయ:**అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు ఆదేశాల మేరకు డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ ఆధ్వర్యంలో ఈ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాని కి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అధ్యాపక బృందం రాధాకృష్ణ సేవలను కొనియాడా రు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాజకీయాలకు భారతీయ రాజకీయాలకు ఒక రూపు తీసుకువచ్చారని అంతేకాకుండా ఆయన రాజనీతిజ్ఞుడు అని ఆయన అన్నారు. భారతదేశం భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పనిచేసి అనేక సంచలన నిర్ణయాలు తీసుకొని దేశ పురోభివృద్ధిలో భాగస్వాములయ్యారని ఆయన ప్రశంసించారు.



స్వాతంత్రం వచ్చిన రెండేళ్లకు సోవియట్ యూనియన్ లో దేశానికి రెండవ రాయబారిగా ఉన్నారని ఆయన తెలియజేశారు. 1939 నుండి 2948 వరకు బనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి నాలుగవ వైస్ ఛాన్సర్ గా 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయని రెండవ వైస్ ఛాన్సర్ గా ఉన్నారని ఆయన తెలిపారు. రాధాకృష్ణన్ తులనాత్మక మతం తత్వశాస్త్రం ఆవుపాసన పట్టారని ఆయన తెలిపారు. భారత్ అభివృద్ధిలో ఆయన కీలకం గా మారారని చెప్పక తప్పదని అన్నారు. చైనా పాకిస్థాన్ లతో జరిగిన యుద్ధ సమయం లో ప్రధాన మంత్రులకు మార్గ నిర్దేశం కూడా చేశారని ఆయన గుర్తు చేస్తారు.విద్యార్థిని విద్యార్థు లంతా సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలను, ఆశయాలను అనుగుణంగా ముందుకు సాగాలని ఆయ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిస్టరీ అధ్యాపకులు ఎస్.లాలి కుమారి, సీనియర్ అధ్యాపకులు కే ధర్మారావు, డాక్టర్ బలరాం, డాక్టర్ సిహెచ్ మురళీకృష్ణ, ప్రసాద్, డాక్టర్ కే స్వర్ణలత, డాక్టర్ కే లక్ష్మి,పి.దివ్య, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సోనియా రాహుల్ గాంధీ లపై బిజెపి కక్ష సాధింపు చర్య తగదు.

**అరకులోయ:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, ఎంపీలు, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లపై బిజెపికక్ష సాధింపు చర్యలు తగదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచిపెంట చిన్నస్వామి ధ్వజమెత్తారు. గురువారం అరకులోయ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించి స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పాచిపెంట చిన్నస్వామి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేయాలని పార్టీని



నాశనం చేయాలని కంకణం కట్టుకుందని ఆయన అన్నారు. దీనిలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లపై కక్ష సాధింపు చర్యలో భాగంగానే ఈడి కేసులకు ఉపక్రమిస్తుందని ఆయన అన్నారు. సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు నమోదు చేసినంతమాత్రాన వారి ప్రతిష్ట దిగజారదని వారు ఎప్పటికీ దేశములో కాంగ్రెస్ పార్టీకి అగ్రనేతలేనని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తుందన్న భయంతో ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటినుండే కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని ఆయన విచారం వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడం దారుణం అన్నారు. ఎప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేశ ప్రజలు మరచిపోరని వారి త్యాగాలు, సాహసాలు గుర్తుపెట్టుకుని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తిరిగి వస్తారని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ఆయన స్పష్టపరిచారు.ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాంగి గంగాధర్, శెట్టి భగత్ రన్, భీమారావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరకధారుడ్యంతో పాటు మానసిక ప్రశాంతత : మాజీమంత్రి ప్రత్తిపాటి

**- అంతర్జాతీయ క్రీడల నిర్వహణతో అమరావతి పేరుప్రఖ్యాతులు ప్రపంచానికి తెలియచేసేందుకే రాజధానిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం : ప్రత్తిపాటి**
**- రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల బహుమతి ప్రదానంలో విజేతల్ని, నిర్వాహకుల్ని ప్రత్యేకంగా అభినందించిన ప్రత్తిపాటి.**



**చిలకలూరిపేట :**యువత సాంకేతిక పరిజ్ఞానంతో పాటు క్రీడలపై కూడా దృష్టిపెట్టాలని, దానివల్ల శారీరక ధారుడ్యంతో పాటు, మానసిక ప్రశాంతత కూడా ఉంటుందని, తద్వారా అనా రోగ్యసమస్యలు దరిచేరవని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయ ంతి సందర్భంగా పట్టణంలోని తూర్పుమాలపల్లిలో మూడు రోజు లుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ముగింపు కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. కూటమిప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, పాఠ శాలస్థాయి నుంచే విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకునేలా చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రికి చంద్రబాబు క్రీడలంటే ఎంతో మక్కువని, గతంలో ఉమ్మడి రాష్ట్ర సీఎంగా ఆయన క్రీడారంగంలో అనేక సంస్కరణలు అమలుచేశారన్నారు. క్రీడాకారులకు విద్య, ఉద్యోగాల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించారన్నారు. అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణంతో అంతర్జాతీయస్థాయి క్రీడల నిర్వహణకు రాజధానిని వేదికగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచనని ప్రత్తిపాటి తెలిపారు. పోటీల్లో ఓటమి పాలైన వారు నిరుత్సాహపడకుండా రెట్టింపు ప్రతిభతో తరువాతి పోటీల్లో రాణించాలని ప్రత్తిపాటి సూచించారు. కబడ్డీపోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ప్రత్తిపాటి వారిని ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులకు ఇబ్బంది లేకుండా పోటీలు సమర్థవంతంగా నిర్వహించిన అంబేద్కర్ మెమోరియల్ కమిటీ నిర్వాహకుల్ని ప్రత్తిపాటి ప్రశంసించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మోహన్, మద్దుమలా రవి, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, గట్టినేని రమేష్, ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, చిన్న బాబు, పిల్లి కోటి, మైల గణేష్, గెరా రాము, గట్టుపల్లి మాణిక్యరావు, పిల్లి లెనిన్, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ప్రత్తిపాటి ఆదేశాలతో శ్మశాన వాటికల్లో జంగిల్ క్లియరెన్స్...

**చిలకలూరిపేట:**ఈనెల 20వ తారీకు జరగబోవు క్రైస్తవ సమాజానికి ప్రధానమైన పండుగఅయిన "ఈస్టర్" పండుగ సందర్భంగా స్మశానవాటికలు అభివృధి పరచాలని మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, కొంద వీరయ్య, కొండేపాటి రమేష్, తదితర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు తీసుకెళ్లడంతో, ఈస్టర్ పండుగను జరుపుకునే విధంగా శ్మశాన వాటికలలోని పిచ్చి మొక్కలను తొలగించి బోర్ల మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని,ఆయన ఆదేశాల మేరకు పట్టణంలోని ఏ.ఏం.జి.పక్కనున్న స్మశాన వాటిక, ఆది ఆంధ్ర కాలనీకి సంబంధించిన పురుషోత్తం పట్నంలోని స్మశాన వాటిక, రాగన్నపాలెం స్మశాన వాటిక, చీరాల రోడ్డు వెంగళ రెడ్డి నగర్ స్మశాన వాటిక శారద హైస్కూల్ పక్కన ఉన్న శ్మశాన వాటికలను పూర్తిస్థాయిలో జంగిల్ క్లియరెన్స్ చేయడం



జరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు.శ్మశాన వాటికలలో జరుగుతున్న పనులను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,టీడీపీ నాయకులు మద్దుమాల రవి,కొండ వీరయ్య,గట్టుపల్లి మాణిక్యాల రావు , మచ్చ వెంకటేశ్వర్లు,ముకిరి వీరాంజనేయులు, కొండె పాటి రమేష్ లు శ్మశాన వాటికలలో జరుగుతున్న పిచ్చి మొక్కల తొలగింపు పనులు పరిశీలించారు.. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ లు రమణారావు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న శ్మశాన వాటికలు అన్ని జంగిల్ క్లియరెన్స్ చేయడం జరిగింది. టెలిగ్రాఫ్



ఆఫీసు ఎదురు ఏ.ఏం.జి పక్కనున్న శ్మశాన వాటిక రెండు రోజుల్లో జంగిల్ క్లియరెన్స్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ శ్మశాన వాటికలో యంత్రాల తో కాకుండు మనుషుల ద్వారా పిచ్చి మొక్కలు,గడ్డి తొలగించటం వలన ఆలస్యం అవుతుందని పండగకు అన్ని పనులు పూర్తి చేయడం జరుగుతుందనీ తెలిపారు,

## సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేద్దాం స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగరేద్దాం

**తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ప్రభుత్వ విప్ కాలవ పిలుపు.**



**డి హీరేహాల్ :** యువరక్తం ఉరకలేసేలా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ కేతనం ఎగరేద్దామని శ్రేణులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. డి హీరేహాల్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమా వేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా దోపిడీ దొంగల నుంచి ఈ రాష్ట్రాన్ని రక్షించి కూటమి ఆధ్వర్యంలో ప్రజారంజక పాలన ఏర్పడటానికి కష్టపడ్డ ప్రతి కార్యకర్త రుణం తీర్చుకొంటామ న్నారు. రాయదుర్గం నియోజకవర్గ ప్రజానీకం తనను ఎంతో ఆదరించారన్నారు. ఉమ్మడి అనంతపూర్, కర్నూల్ జిల్లాలో సాటిలేని 42వేల పైచిలుకు మెజారిటీతో తెలిపిటానికి శ్రమించిన ప్రతి కార్యకర్త నాయకుడి మేలు మరవలేనన్నారు. ప్రతి సామాన్య కార్యకర్త కూడా నేరుగు తన వ్యక్తిగత గదిలోకి వచ్చి సమస్యలు చెప్పుకొనే స్వేచ్ఛ ఇచ్చామన్నారు. తన కుటుంబ సభ్యులతో సమానంగా చూసుకుంటానన్నారు. ఆపదలో ఉన్న ఏ ఒక్కరిని వదలనన్నారు. కాస్త అటు ఇటు కావచ్చేమోకానీ అందరికి తప్పక న్యాయం చేస్తానని చెప్పారు. చిన్నచిన్న తగవులు వస్తూ. పోతూ ఉంటాయని.వాటిని పెద్దవి చెసుకుని విరోధం పెంచుకోకుండా అంతా ఈ కుటుంబంలా కలిసిమెలిసి మెలగాలని సూచించారు. వైకాపా అఘాయిత్యాలకు జంకకుండా ధైర్యంగా వారి అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన వారిని అదుకుంటానని హామీ ఇచ్చారు. పార్టీ పిలుపు నందుకొన్న ప్రతి కార్యక్రమాన్ని మొట్టమొదట వందశాతం డి హీరేహాల్ మండల నేతలే జవాబు దారితో పూర్తి చేస్తారన్నారు. ఆ అభిమానంతోనే కీలకమైన రెండు పదవులు మీ మండలానికి ఇచ్చామన్నారు. మారుతున్న పరిస్థితిల నేపత్యంలో పార్టీలో 40శాతం యువతకు అవకాశాలు ఇవ్వాలన్నది నారా లోకేష్ అభిమతమన్నారు. బూతు గ్రామ మండల పార్టీ అనుబంధ కమిటీల్లో ఆవిధంగా యువతకు ప్రాధ్యాన్యత ఇచ్చేలా కమిటిలను రూపకల్పన చేయాలని సూచించారు. త్వరితగటిన కమిటీల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రతి కమిటీ కాల పరిమితి రెండేళ్లనన్నారు. ఆ తరువాత పనితీరు ఆశాజనకాంగా ఉంటేనే కమిటీలో కొనసాగిస్తారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కమిటీల్లో బలమైన సభ్యుల ఎన్నిక జరగాలన్నారు. పార్టీ నిర్ణయం మేరకు స్థానిక సంస్థల్లో పోటీచేసే గ్రామ సర్పంచు మొదలు ఎంపీటీసీ జెడ్పిటిసి సభ్యులందరు విజయదభేరి మోగించాలన్నారు. అలాగే పదవులు ఆశించే ప్రతి ఒక్కరు తప్పక సాధికార సారధిగా ఉండాలన్నారు. ప్రభుత్వ పాలన గురించి విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## పంచాయితీ వాణిజ్య సముదాయ భవనాన్ని గిరిజన నిరుద్యోగులకు కేటాయించాలి. పంచాయతీ నిరుద్యోగులు విజ్ఞప్తి.

**అరకులోయ:**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం పెదలబుడు మేజర్ పంచాయతీ పరిధిలో పశు సంవర్ధక శాఖ కార్యాలయం ఎదురుగా అరకు- పాడేరు ప్రధాన రహదారిని ఆనుకొని పెదలబుడు పంచాయతీ నిర్మాణం చేపట్టిన వాణిజ్య భవన సముదాయంలో ఉన్న 9 షాపులను గిరిజన నిరుద్యోగులకు కేటాయించాలని పంచాయతీ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. పంచాయితీకి ఘననీయంగా ఆదాయం సమకూరాలన్న సంకల్పంతో పెదలబుడు మేజర్ పంచాయతీ నిర్వాహకులు పశు సంవర్ధక శాఖ కార్యాలయం ఎదుట పశుసంవర్ధక శాఖకు చెందిన స్థలంలోనే 9 దుకాణాలు నిర్మించారు.మెయిన్ రోడ్ లోనే ఉండడంతో ఈ దుకాణాలు గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు కేటాయిస్తే పంచాయితీకి ఘననీయమైన ఆదాయంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కూడా లభిస్తుందని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు.ఇప్పటికే వాణిజ్య భవన నిర్మాణ సముదాయం పూర్తి కావడంతో దరఖాస్తులు నిరుద్యోగుల నుండి ఆహ్వానించి లాటరీ పద్ధతిలో నిరుద్యోగులకు దుకాణాలు



కేటాయించాలని షాపులో కేటాయింపులు కూడా పంచాయితీ నిర్వాహకులు,జిల్లా పంచాయతీ అధికారులు పారదర్శకంగా వ్యవహరించి షాపులు కేటాయింపు జలపాలని నిరుద్యోగులు కోరుతున్నారు.9 షాపులే ఉండడంతో ఎక్కువ మంది నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని దరఖాస్తుదారుల అర్హతను సమగ్రంగా పరిశీలించి జిల్లా పంచాయతీ అధికారి,కలెక్టర్ నేతృత్వంలో నిరుద్యోగులకు దుకాణాలు కేటాయించాలని ప్రజాసంఘాల నేతలు,స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులు,పౌర హక్కుల సంఘాల నాయకులు, నిరుద్యోగ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.దరఖాస్తులు ఆహ్వానించకుండా ఇష్టారాజ్యంగా షాపులు కేటాయిస్తే అనేక అక్రమాలు జరిగే అవకాశం ఉందని ఈ ప్రాంత ప్రజలు గుర్తు చేస్తున్నారు.దరఖాస్తులు ఆహ్వానించకపోతే బంధుప్రీతి, ధన దాహం,రాజకీయ ప్రలోభాలు ఎక్కువై వారికి చెందిన యువకులకే షాపులు కేటాయించే అవకాశం ఉందని దీనివలన నిరుపేద గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు నష్టపోక తప్పదని వారంతా అంటున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పెదలబుడు మేజర్ పంచాయతీ వాణిజ్య సముదాయం కేటాయింపు కోసం అధికారులతో ఓ కమిటీని నియమించిఆ కమిటీ ద్వారానే దరఖాస్తులను ఆహ్వానిం చి ఆ కమిటీ ఆధ్వర్యంలోనే అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులకు దుకాణాలు కేటాయించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో గిరిజన నిరుపేద యువతి యువకులకు అన్యాయం జరుగుతుందని అలా జరిగితే ఊరు కోబమని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని నిరుపేద నిరుద్యోగులు హెచ్చరిస్తున్నారు.

## ఐఐటి ఫౌండేషన్ టాలెంట్ టెస్ట్ లో ఏ.ఎం.జి విద్యార్థుల ప్రతిభ



**చిలకలూరిపేట:** చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక ఏఎంజి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వార్షిక ఐఐటి ఫౌండేషన్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంజి ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ.ఎం.జి పాఠశాలలో 6,7 మరియు 8 వ తరగతుల వారికి రెగ్యులర్ క్లాసులతోపాటు ఐఐటి క్లాసులు కూడా నిర్వహిస్తున్నట్లు తెలియజేయడం జరిగింది.ఈ ఐఐటి ఫౌండేషన్ టాలెంట్ టెస్ట్ లో విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభను కనపరచడం జరిగింది అని,మంచి ప్రతిభను కనపరచినటువంటి విద్యార్థులకు ఏ ఎం జి సంస్థ డైరెక్టర్ మెమెంటో మరియు సర్టిఫికెట్లు బహుకరించడం జరిగింది.భవిష్యత్తులో వీరంతా బాగా చదివి అత్యున్నత శిఖరాలను అందుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంజి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కృపాదానం ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూస్-9
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఆయిల్ పామ్ అవగాహన సదస్సు



**షాద్ నగర్ ఏప్రిల్17:** బుధవారం కిషన్ నగర్ గగ్రామం కాశీనాథ్ ఫీల్డ్ లో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు గూర్చి అవగాహన సదస్సు నిర్వహిం చారు. రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలో దాదాపు 252 ఎకరాల ఆయిల్ ఫామ్ పంట సాగు అయిందని తెలిపారు. ఇంకా ఆసక్తి ఉన్న రైతులు వెంటనే అధికారులను మరియు కంపెనీ ప్రతినిధులను సంప్రదించాలని కోరారు.ఫరూక్ నగర్ మండలం లో ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతులకు ఆర్థిక సహాయంగా రైతుల ఖాతాల్లో జమ అయిందని తెలిపారు .ఆయిల్ ఫామ్ పంట సాగు చేసే రైతులకు 90% డ్రిప్ సబ్సిడీ ఉన్నదని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటకు కావల్సిన ఎరువులకు ఒక ఎకరానికి 4200 రూపాయల చొప్పున 4 సంవత్సరాలకు 16,800 రూపాయలు ప్రభుత్వం రైతులకు చెల్లిస్తుందని తెలిపారు. ఎకరాకు 8నుండి 10 టన్నుల పైనే గెలల దిగుబడి వస్తుందని తెలిపారు. ప్రస్తుతం టన్ను పామాయిల్ గెలల మద్దతు ధర 21,000/- వుందని చెప్పారు.
మన జిల్లాకు కేటాయించిన ఆయిల్ వాల్యూ కంపెనీ వారు పొలం దగ్గరికి వచ్చి పంట కొనుగోలు చేస్తుందన్నారు.జాయిన్ కంపెనీ ప్రతినిధులు,డ్రిప్ నుండి పామ్ ఆయిల్ కి ఫోర్టిగేషన్ పై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో షాద్‌నగర్ డివిజన్ హార్టికల్చర్ అధికారి హిమబిందు, ఆయిల్ వాల్యూ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రాం మోహన్రావు, ఆయిల్ వాల్యూ కంపెనీ ఏరియా మేనేజర్ - ప్రమోద్ కుమార్, ఆయిల్ వాల్యూ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ టి, మల్లారెడ్డి వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష, 1000/- జరిమానా

**సిద్దిపేట :**సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 11, మందికి ? 24,000/- వేల రూపాయల జరిమానాసిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 11 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 11 మందికి కలసి ? 24,000/-వేల రూపాయల జరిమాన విధించారు ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధించారు మూడు రోజుల జైలు శిక్ష పడిన అతని వివరాలు షేక్ షరీఫ్ తండ్రి షేక్ బాబా నివాసం గణేష్ నగర్ సిద్దిపేట పట్టణం.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.కె. ప్రవీణ్ కుమార్‌సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

## రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని మంత్రికి వినతిపత్రం

**మద్దూరు, (ఏప్రిల్ 17) :**మద్దూరు మండలం పల్లెర్ల, నంది పహాడ్ గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలవల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డికి గురువారం ఖాజీపూర్ లో వినతి పత్రం ఇచ్చారు. మొహ్మద్ అలీ, భారత్ కుమార్, భీమప్ప, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## బిల్లు ప్రభుత్వానికి త్రిల్లు సార్ కి ఇరిగేషన్ ఆఫీస్ ఆ లేక ఈ వి చార్జింగ్ స్టేషన్ ఆ

**ప్రభుత్వ కార్యాలయాలు కాస్త చార్జింగ్ స్టేషన్ లా మారిపోతున్నాయా**
**ప్రభుత్వ కార్యాలయాలను చార్జింగ్ స్టేషన్ లుగా మార్చేసిన ఇరిగేషన్ అధికారులు**
**దర్జాగా విద్యుత్ చౌర్యం చేస్తూ దొరికిపోయిన నీటిపారుదల శాఖ అధికారి**
**షాద్ నగర్ పట్టణంలో ఇరిగేషన్ అధికారుల రూటే సపరేటు**

**షాద్ నగర్ ఏప్రిల్17:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని నీటి పారుదల శాఖ కార్యాలయంను ఈవీ కారులకు చార్జింగ్ స్టేషన్ అడ్డాగా తయారు చేశారు. అధికారులు దర్జాగా కార్లలో ఇంటి నుండి బయలుదేరి వచ్చి ఎంచక్కా ఆఫీస్ కార్యాలయంలో విద్యుత్ చౌర్యం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో విద్యుత్ కార్ల వాడకం అధికమైన నేపథ్యంలో ఇంటి దగ్గర చార్జింగ్ పెడితే వందలు దాటి వేలల్లో బిల్లు తడిచి మోపడౌతుందన్న కారణంతో చూసేవారెవరు అడిగే వారెవరు అనే ధీమాతో ఎంచక్కా కార్యాలయంలోనే చార్జింగ్ స్టేషన్ గా ఏర్పాటు చేసుకున్నారు. పేదవారికి 200 యూనిట్లు దాటిందంటే చాలు దాదాపు 1500 రూపాయల తగ్గకుండా బిల్లులు వేస్తున్న విద్యుత్ శాఖ మరి ఇలా విద్యుత్తు చౌర్యం చేస్తున్న అధికార కార్యాలయాలపై ఎందుకు ఉదాసనీయంగా వ్యవహరిస్తున్నారు. దర్జాగా విద్యుత్ చౌర్యం చేస్తున్న ఇరిగేషన్ అధికారులపై విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. చార్జింగ్ స్టేషన్ అడ్డాగా మారిన నీటిపారుదల శాఖ అధికారులను ప్రశ్నించేదెవరు చర్యలు తీసుకునేది ఎవరో చూడాల్సిందే.

## అకాల వర్షాల వల్ల మామిడి, బొప్పాయి తోటల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



**షాద్ నగర్ ఏప్రిల్17:** ఫరూఖ్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామంలో అకాల వర్షాలు, తీవ్ర గాలుల వల్ల 32 ఎకరాల కౌలు మామిడి రైతు శ్రీనివాస్ గౌడ్, 4 ఎకరాల బొప్పాయి తోట రైతు పసుల జంగయ్య తోటలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సందర్శించి పరామర్శించడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ
మొన్న పడిన అకాల వర్షాల వల్ల కౌలు రైతు శ్రీనివాస్ గౌడ్, బొప్పాయి తోట రైతు పసుల జంగయ్య ను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు.కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పసల్ బీమా యోజన పథకం తెలంగాణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంప్లిమెంటేషన్ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.అధికారులు తోటలను సందర్శించి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. హార్టిక్చర్ ఆఫీసర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్, చేగు సుధాకర్ అప్ప, అత్తాపురం మహేందర్ రెడ్డి, భాను, మహేందర్ రెడ్డి, కరెడ్ల నరేందర్ రెడ్డి, రాజు నాయక్, తదితరులు ఉన్నారు.

# సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూ భారతి అమలు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**రాష్ట్రంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భూభారతి పోర్టల్ అమలులో భాగంగా గుండాల మండలం ఆళ్లపల్లి గ్రామం రైతు వేదికలో భూభారతి చట్టం - 2025 అవగాహన కార్యక్రమంలో గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరిం చుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ)ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి ఐదు లక్షలపైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు.భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమ స్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మెయింటెన్ చేస్తారని ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరు స్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అక్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసుకునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవ గాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో కొత్తగూడెం ఆర్డీవో మధు, గుండాల తాసిల్దార్ ఇమాన్యుల్ , ఎంపీడీవో సత్య నారాయణ, రైతులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కష్టాన్ని తీర్చాలనేదే ముఖ్యమంత్రి తపన

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**మద్దూరు, నారాయణపేట జిల్లా (ఏప్రిల్ 17) :**తెలంగాణ రాష్ట్రంలోని భూమి కలిగిన ప్రతి రైతుకు అందుబాటులో ఉండే విధంగా భూ భారతి చట్టం 2025 ను అందుబాటులోకి తీసుకొచ్చామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం పైలట్ మండలంగా ఎన్నుకోబడ్డ మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో అన్నారు. భూ భారతి చట్టం 2025 ప్రకారం గతంలో ఉన్న సమస్యలను తొలగించి రైతులకు న్యాయం చేస్తామని, గత సార్వత్రిక ఎన్నికలకు ముందు తెల ంగాణ రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు భూ భారతి చట్టం 2025 అమలు చేయటంతో పాటు అనేక ప్రజా సంక్షేమ పథకా లను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టం వల్ల భూమి కలిగిన ప్రతి వ్యక్తి ఇబ్బందులకు గురయ్యారని మంత్రి అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రైతు, పేదవాడికి అందుబాటులో ఉండే విధంగా భూ భారతి చట్టం 2025 ను తీసుకొచ్చామని, ఇది యావద్భారత దేశానికే ఒక రోల్ మోడల్ కాబోతుందన్నారు. రైతులు గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులలో పాల్గొని తమ భూసమస్యల పరిష్కారానికై దరఖాస్తు చేసుకోవాలని, అందుకోసం ఏ ఒక్క రైతు కూడా అణా పైస చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ధరణి చట్టం 2020 లో ఉన్న తప్పులను సరిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రైతులకు న్యాయం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దుచేసి రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించిందని ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక అధికారిని నియమించి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. భూ భారతి చట్టం 2025 ను రాష్ట్రవ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయడం కోసం మొదటి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 6000 మంది లైసెన్స్ కలిగిన సర్వేయర్లను నియమిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. నేటి నుండి ఈ నెల చివరి నాటికి పైలట్ మండలాలలో భూ భారతి చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేసి, రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2, 2025 నాడు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని అన్నారు. ఇందుకుగాను వచ్చే నెల నుండి కలెక్టర్లు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి రైతులకు భూ భారతి చట్టం 2025 పై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ప్రతిపక్షాలు రైతు సంక్షేమమే లక్ష్యంగా ఏర్పాటుచేసిన భూ భారతి చట్టాన్ని అభినందించక పోయిన పర్వాలేదు కానీ విమర్శించవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యే లు డాక్టర్ వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి, బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి, భూ భారతి ప్రత్యేక అధికారి యాదగిరి, ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవిన్యూ శాఖ జ్యోతి
బుద్ధ ప్రకాష్ ఐ ఏ ఎస్, ప్రిన్సిపాల్ సెక్రటరీ రెవిన్యూ శాఖ,సీసీ ఎల్ ఏ సెక్రెటరీ మంద మకరంద్ ఐఏఎస్ ,జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్,జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, న్యాయవాది భూమి సునీల్,
ఆర్డీఓ రామచందర్ నాయక్, డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి,మద్దూరు సింగిల్ విండో చైర్మన్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్



**నారాయణపేట్ జిల్లా :**ఈరోజు అనగా తేదీ 17.04.2024 నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం అమీనాపూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ.కే. లక్ష్మిపతి గౌడ్ న్యాయన్యాయ విజ్ఞాన సదస్సు విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతయా. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చుఅన్నారు. అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన మరియు ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ మరియు పురుష ఆధికృత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డేగే హెూమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ మరియు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మిపతి గౌడ్ మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారి రజిత , పోలీస్ అధికారి దేవేందర్, శేఖర్ రెడ్డి ఎంపీటీసీ, పార లీగల్ వాలంటీర్స్, సత్య సుకన్య , ఉమా , వర్ష మరియు అంగన్వాడీ టీచర్స్, ఆశావర్కర్లు, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# క్రైస్తవులు అంతా కలిసి ర్యాలీ

**-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో గుడ్ ఫ్రైడే పండుగను పురస్కరించుకొని కేసముద్రం మరియు ఆయా ప్రాంతాల నుండి క్రైస్తవులు అంతా కలిసి ర్యాలీ ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. యేసే నిజమైన రక్షకుడు ఆయన మానవుల రక్షణ కొరకు నరావతారం ఎత్తి మనకోసం తన ప్రాణాన్ని పెట్టాడని కొనియాడారు. అదేవిధంగా దైవ సేవకులు కుమాప్రాఫ్ మండల అధ్యక్షులు మునిగె జోసెఫ్ సురేష్ మాట్లాడుతూ సర్వ మానవాళికి యేసే నిజమైన రక్షకుడని అని కొనియాడుతూ , నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమిచాలనే మాటను గుర్తు చేస్తూ అలా జీవించాలి అని సూచించారు అలాగే కుమాసిఫ్ అధ్యక్షులు వెంకట్ కన్న మాట్లాడుతూ కేసముద్రం ప్రజల కోసం ప్రార్థనలు చేసి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు అల్లం నాగేశ్వర్ రావు, రావుల మురళీ, చిలువేరు సమ్మయ్య గౌడ్ , నీలం దుర్గేశ్, బిర్రు వెంకన్న, పురం రాజమని రమేష్, జాతోత్ హరీష్ నాయక్, వల్లందాస్ రవి, కొమ్ము నాగరాజు, గొడిశాల వెంకన్న, శంకర్, చాగంటి కిషన్ దైవసేవకులు మల్లెపాక తిమోతి , పిల్లి కుమార స్వామి, ఆశీర్వాదం, ప్రభుజీవన్, థామస్ రెడ్డి, రూబెన్ పాల్, మహేందర్, సుధాకర్, ఫిలిప్, పేతురు, ఇశ్రాయేలు, కశ్మీనాథ్, రవి కుమార్, జాన్ వెస్లీ, జాన్ మెహబూబ్, శ్రీధర్, పీటర్ సింగ్, లాజరస్ గౌడ్, కర్నాకర్, విల్సన్, పృథ్విరాజ్, బనిషెట్టి వెంకటేష్ మరియు ఎంసీఫ్ నాయకులు జన్ను మహేందర్, తిప్పర్తి శ్రీధర్, కర్నాకర్ యువకులు, విశ్వాసులు క్రైస్తవులు అంతా పాల్గొన్నారు.



## మంత్రుల పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 17** :భూభారతి పోర్టల్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన వెంకటాపూర్ మండల కేంద్రం లో శుక్రవారం నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సు కు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరవుతున్నందున నేపధ్యంలో వెంకటాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్యవేక్షిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన సందర్భంగా రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రాతినిథ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గంలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా శుక్రవారం రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూ భారతి రెవిన్యూ సదస్సును మండల కేంద్రం లో ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ లో ఏర్పాట్ల ను కలెక్టర్ దగ్గరుండి పరిశీలించారు. మంత్రులు పాల్గొనే భూభారతి సదస్సుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచే యాలని కలెక్టర్ అధికారులను పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సదస్సుల ఇంచార్జ్ ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డిఓ వెంకటేష్, ఎం పి డి ఓ రాజు, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అదృశ్యం



**సైబరాబాద్ :** పెద్దమ్మ ఇంటికి వెళ్తున్నానని చెప్పి స్కూల్ బ్యాగులో బట్టలు పెట్టుకుని ఇంటి నుంచి వెళ్ళిపోయిన సంఘటన సనత్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ప్రేమ్నగర్ కు చెందిన పురుషోత్తం కూతురు శృతి (17) విద్యార్థి ఈ నెల 16న మధ్యాహ్నం 12 గంటల సమయంలో పెద్దమ్మ వల్ల ఇంటికి వెళ్తున్నాను అని చెప్పి స్కూల్ బాగ్ లో బట్టలు పెట్టుకుని ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది. తిరిగి ఇంటికి రాలేదు. ఆమె ఆచూకి కోసం చుట్టు పక్కల , బంధువుల వద్ద వెతికిన ఆచూకి లభించలేదు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అమ్మాయి గురించి తెలిసిన వారు ఎవరైనా ఉంటే సనత్నగర్ పోలీసులకు తెలియ చేయాలని, 8331013246, :8712567916, :9490617132 తెలిపారు.

## నేటితో 172 ఏళ్లు పూర్తి చేసుకున్న ఇండియన్ రైల్వే...

బండి బండి రైలు బండీ.. వేలకంటూ రాదులెండి అంటూ భారతీయ రైల్వే ప్రయాణం మీద అప్పట్లో ఒక పాట వచ్చింది. ఆ పాట ఏదో ఆ సిచ్యువేషన్ కోసం రాసుకొని సరదాగా చిత్రీకరించారు కానీ.. మన దేశంలో నిత్యం కోట్లాది మంది ప్రయాణికులకు సేవలందిస్తుంది 'భారతీయ రైల్వే'. తక్కువ ఖర్చుతో ప్రయాణం అందిస్తూ.. కేవలం రవాణా మార్గం గానే కాకుండా.. రైలు ప్రయాణం అనేది కోట్లాది మంది జీవితాల్లో భాగంగా మారింది. ఇప్పుడు భారతీయ రైల్వే చరిత్రలో నేడు మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. భారతీయ రైల్వే మరో నూతన ఏడాది లోకి అడుగుపెట్టింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన పోస్ట్ వైరల్ గా మారింది. ఆ పోస్టులో.. 172 సంవత్సరాల క్రితం, అంటే 1853 ఏప్రిల్ 16న భారతదేశంలో రైల్వేలు ప్రారంభమయ్యాయి. ఆ రోజు ముంబయిలో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ఆ రోజున అక్కడ ప్రభుత్వ సెలవు ప్రకటించారు. మధ్యాహ్నం 3:35 గంటలకు, బోరీ బందర్ నుంచి తొలిసారిగా 14 బోగీలతో కూడిన రైలు ఠాణే వైపు ప్రయాణం ప్రారంభించిందని రాసుకొచ్చారు. అలానే ఆ రైలుకు 21 తుపాకీ గుంజులతో సెల్యూట్ ఇచ్చారు. ఆ రైలులో 400 మంది ఆహ్వానిత ప్రయాణికులు ఉన్నారు. ఆ రైలును 'సింద్', 'సుల్తాన్', 'సాహెబ్' అనే పేర్లున్న మూడు ఇంజిన్లు లాగాయి. ఆ రైలు 34 కిలోమీటర్ల దూరాన్ని 1 గంట 15 నిమిషాల్లో పూర్తిచేసింది. అప్పటి నుంచి భారతీయ రైల్వే దేశ ప్రజలకు సేవలందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉందని ట్వీట్ చేశారు. అంతే కాకుండా ఆ పోస్టుతో పాటు తొలి రైలు వెళ్తున్న ఫోటోను.. ఇటీవల దేశంలో నిర్మించిన మూడు అద్భుత రైల్వే వంతెనల ఫోటోలను ఆయన పోస్టు చేశారు. ఆ మూడు ఫోటోల్లో జమ్మూ కాశ్మీర్‌లో ఉన్న చెన్నాబ్ బ్రిడ్జ్, అసోంలోని బోగిబీల్ బ్రిడ్జ్ బ్రహ్మపుత్ర నదిపై నిర్మితమైన ద్విమార్గ వంతెన... అంజి ఖాడ్ బ్రిడ్జ్ ఉన్నాయి. ఇప్పుడు భారతీయ రైల్వే ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద రైల్వే వ్యవస్థగా ఎదిగింది. శతాబ్దాల చరిత్రను సొంతం చేసుకున్న ఈ వ్యవస్థ.. ప్రస్తుతం ఆధునికత వైపు వేగంగా దూసుకుపోతుంది. దేశవ్యాప్తంగా వందశాతం ఎలక్ట్రిఫికేషన్ అందిస్తోంది.

## వంద రకాల వ్యాధులకు నయం చేయగలిగే దివ్యమైన ఆకు ఇది

మునక్కాయలను మనం వివిధ రకాల వంటలలో చేర్చి ఆహారంగా తీసుకుంటాము , అయితే మునక్కాయలే కాకుండా మునగ ఆకులోను అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలున్నాయని చాలా మంది ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వందల ఏళ్ల నుంచే మన పూర్వీకులు మునగాకును ఒక మెడిసిన్ గా కూడా ఉపయోగిస్తున్నారు. మునగాకు లో విటమిన్స్, అమైనో యాసిడ్స్, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. మునగాకు ఇలా తీసుకుంటే షుగర్ తగ్గుతుంది మునగాకులో పోషకాలు కూడా అధికంగా ఉంటాయి. మునగాకు తినడం వలన కంటి చూపు మెరుగుపడుతుంది. మహిళలు రోజుకి 7గ్రాముల మునగాకు పొడిని 3 నెలల పాటు రెగ్యులర్ గా తీసుకుంటే, వారి శరీరంలో 13.5శాతం బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఇలా ఉపయోగిస్తే చర్మ సంబంధిత వ్యాధులు మాయం యాంటి ఆక్సిడెంట్ లు మునగాకులో ఉండటం వలన చర్మ సంబంధిత వ్యాధుల సమస్యలను అరికడతాయి. చర్మం పై మొహం మీద నల్లమచ్చలు ,మొటిమలు ఏర్పడిన మునగాకుతో నయం చేసుకోవచ్చు . మునగాకు చర్మాన్ని మృదువుగా మరియు తేమగా వుంచుతుంది అయితే మునగాకుని నేరుగా ఉపయోగించకుండా లేత ఆకులను తీసుకొని చల్లటి నీటిలో శుభ్రంగా కడిగి కడిగిన ఆకులను ఎండలో ఎండబెట్టుకొని వాటిని పొడి చేసుకోవాలి. మునగాకుతో ఈ లాభాలు ఆ పొడిని నీళ్లలో కలిపి మొహం మీద లేదా బాడీకి నల్ల మచ్చలు ఏర్పడినచోట రాసుకుంటే మచ్చలు తగ్గుతాయి..లేదా ఆకులను కడిగి కొద్దిసేపు నీటిలో మరిగించి ఆ నీటిని తాగడం వలన చర్మ సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అలాగే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం సమస్య ఉన్నవారికి మేలు జరుగుతుంది. మూత్ర పిండాల సమస్యతో బాధపడుతున్నారా? మునగాకుల రసం తాగితే మూత్ర పిండాల సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. మూత్ర పిండాలలో రాళ్ళు ఉండి కడుపులో నొప్పి రావడం, మూత్ర విసర్జన సమయంలో మంట ఉన్న వారికి మంచి ఉపశమనం కలుగుతుంది.. క్రమం తప్పకుండా ఒక వారం రోజులు తాగితే వారికి మూత్ర పిండాలలో రాళ్ళు కరిగిపోతాయి.. మునగాకు రసం తాగిన ఒక గంట తరువాత తగిన మోతాదులో చల్లని మంచినీరు తాగాలి. మూత్ర విసర్జనలో రాళ్ళు పోతాయి. ళ్ళనొప్పులు ,రేచీకటి సమస్యతో

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ అవగాహన సదస్సు..





**రేగొండ,ఏప్రిల్ 17** :రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస(పోషణ పక్వాడ) ఐసిడిఎస్ ఇబ్బంది అంగన్వాడీ టీచర్స్ ఆయాలు ఆశ వర్కర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. పోషణ మాస పక్వాడ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఐసిడిఎస్ సిడిపిఓ మల్లేశ్వరి, ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీడీవో ఎం వెంకటేశ్వర్రావు, జిల్లా హెల్త్ సూపర్వైజర్ డాక్టర్ ఆస్మా,లు పాల్గొని మాట్లాడారు. ఈ అవగాహన సదస్సులో సిడిపిఓ మల్లేశ్వరి మాట్లాడుతూ పోషన పక్వాడ మాస అవగాహన సదస్సులో ఏప్రిల్ 8 నుండి 22 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవగాహన సదస్సులో ముఖ్యంగా మహిళలు గర్భిణులు పాటించాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ పక్వాడ కార్యక్రమం ఉద్దేశం 1000 రోజులపాటు స్త్రీలు బిడ్డకు జన్మనిచ్చిన అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీ దశ నుంచి(270) 9 నెలల కాలంలో పాటించాల్సిన జాగ్రత్తలు, 0-2 పిల్లలనుంచి 730 రోజులు పౌష్టిక ఆహారం తీసుకుంటూ ఆరోగ్య జాగ్రత్తలను పాటిస్తే ఆరోగ్యవంతమైన పిల్లలను దేశానికి అందించిన వరమవుతామన్నారు. స్త్రీ జన్మనిచ్చిన పిల్లలకు పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్య సూచనలు , ప్రేమానురాగాలు, ఉద్దీపన (శానిటేషన్ )పాటిస్తూ ఉంటే ఆరోగ్యవంతంగా పిల్లలు ఎదుగుతారని సిడిపిఓ మల్లేశ్వరి అవగాహన కల్పించారు. ఈ1000 రోజుల దశ స్త్రీలకు పిల్లల అభివృద్ధికి కీలకమైన కాలం కాబట్టి పోషణ పక్వాడ అవగాహన సదస్సులో వివరించి చెప్పడంతో గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని సిడిపిఓ మల్లేశ్వరి సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో వెంకటేశ్వరరావు, అంగన్వాడి టీచర్ రంగులతో వేసిన తల్లులు పిల్లలకు చేసి పెట్టే వంటకాల స్టాల్ ను చూసి అభినందించారు. అనంతరం కార్యక్రమంలో బాలింతల కు అన్నప్రాసన, శ్రీమంతాలు, అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాల ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వి సంధ్య,ఏ రమాదేవి, ఏఎన్ఎంలు,అంగన్వాడీ టీచర్స్ బొట్ల విమల,ఏడెల్లి సునీత,నామల రజిత,బండి ఉమామహేశ్వరి, మాడగాని సుజాత, కొంకాల పుష్పలత, మొతుకుపేల్లి దేవేంద్ర, రజిత, స్థానిక ఏఎన్ఎం యాదలక్ష్మి,ఆశ వర్కర్స్ దోపతి ఇందిరా, సాధన పల్లి స్వప్న,కూరాకుల దేవేంద్ర,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం

**అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం.**
**భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 17**:రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్విని యోగం చేసుకోవాలని, భూములపై వచ్చిన దరఖాస్తులన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలుపై పరిశీలించడానికి రాష్ట్రంలోని నాలుగు మండలాలను ఎంపిక చేయగా జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించడంతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ మహేందర్ జి తో కలిసి గురువారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో భూమిపై హక్కుల రికార్డుల చట్టం 2025 పై భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గతంలో భూముల సమస్యలను పరిష్కరించడానికి ధరణి పోర్టల్ ఏర్పాటు చేయగా నేడు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. గత చట్టంలోని అంశాలే కాకుండా మరో 14 నూతన అంశాలను పొందుపర్చి క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించడానికి చట్టాన్ని రూపొందించడం జరిగిందని వివరించారు. 2014 సంవత్సరంలో సాదా బైనమా ద్వారా భూ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోగా 2020 సంవత్సరంలో భూముల సమస్యలపై అత్యధిక దరఖాస్తులు వచ్చాయని, భూములపై హక్కు పత్రాలు పొందడానికి భూ భారతి చట్టం దోహదపడుతుందని అన్నారు. రైతులు సమర్పించే ప్రతి దరఖాస్తును మండల స్థాయి అధికారులు పరిశీలించడమే కాకుండా కలెక్టర్ స్థాయిలో ప్రతి విషయాన్ని పరిశీలించి భూములకు హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, చట్టానికి సంబంధించిన వివరాలను తెలియజేయడానికి గ్రామస్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు దరఖాస్తు చేసుకున్న అనంతరం సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, దరఖాస్తు స్వీకరణ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించిన అనంతరం పూర్తిస్థాయిలో రికార్డులను ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, రెవెన్యూ సదస్సుల ఇన్చార్జి ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ గిరిబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం

**పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం.**
**భూమికి భూదార్ సంఖ్య కేటాయింపునకు ప్రణాళిక.**
**భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు.**
**భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమము లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**తాడ్వాయి ఏప్రిల్ 17** :భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం తాడ్వాయి మండలం కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమము లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇంచార్జ్ సురేష్, , ఎంపిడిఓ సుమన వాణి, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బొద్దింక పాలుతో శాస్త్రవేత్తలు ఏం చేస్తారో తెలుసా..?

భూమిపై అత్యంత నిలకడగా ఉండే జీవుల్లో బొద్దింకలు ఒకటి. అవి ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకుని జీవించగలవు. అయితే, శాస్త్రవేత్తలు వాటిని కేవలం పరిశీలించి వదిలేయడం లేదు. వారి దృష్టి ఇప్పుడు బొద్దింకలు ఉత్పత్తి చేసే ప్రత్యేకమైన "పాలు"పై పడింది! అవును, మీరు విన్నది నిజమే. కొన్ని రకాల బొద్దింకలు తమ పిల్లలకు పోషకాలు అందించడానికి పాల వంటి ద్రవాన్ని ఉత్పత్తి చేస్తాయి. ముఖ్యంగా డిప్లోప్టెరా పంక్టేటా అనే జాతి బొద్దింకలు ఉత్పత్తి చేసే ఈ "పాలు" సాధారణంగా మనం తాగే ఆవు పాల కంటే ఎన్నో రెట్లు ఎక్కువ పోషక విలువలు కలిగి ఉంటాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. వీటిలో ప్రోటీన్లు, కొవ్వులు, చక్కెరలు మరియు ముఖ్యమైన అమైనో ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. ఒక స్ఫటికం రూపంలో ఉండే ఈ "బొద్దిం కల పాలు" శక్తికి ఒక గొప్ప మూలంగా పరిగణించబడుతోంది. మరి శాస్త్రవేత్తలు ఈ ఆసక్తికరమైన ద్రవంతో ఏం చేస్తున్నారు? ప్రధానంగా వారు దీనిలోని పోషక విలువలను అధ్యయనం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇది ఆహార పరిశ్రమలో ఒక విప్లవాత్మక మార్పును తీసుకురావచ్చని వారు భావిస్తున్నారు. పెరుగుతున్న ప్రపంచ జనాభాకు పోషకమైన ఆహారాన్ని అందించడానికి ఇది ఒక ప్రత్యామ్నాయ వనరుగా మారే అవకాశం ఉంది. అంతేకాకుండా, ఈ "పాలు"లోని ప్రత్యేకమైన ప్రోటీన్ శ్రేణులు శరీరానికి తక్షణ శక్తిని అందించగలవని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది అథ్లెట్లు మరియు ఎక్కువ శారీరక శ్రమ చేసేవారికి ఒక గొప్ప శక్తి వనరుగా ఉపయోగపడవచ్చు. అయితే, బొద్దింకల నుండి ఈ "పాలను" పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేయడం అనేది ఒక సవాలుతో కూడుకున్న పని. శాస్త్రవేత్తలు ఇప్పుడు దానిపైనే దృష్టి సారించారు. చివరగా,బొద్దింకలు మనకు అసహ్యంగా అనిపించినప్పటికీ, వాటిలో దాగి ఉన్న ఈ పోషక నిధి భవిష్యత్తు లో మానవాళికి ఎంతో ఉపయోగపడగలదని శాస్త్రవేత్తలు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిశోధనలు ఆహార భద్రత మరి యు పోషకాహార రంగంలో కొత్తఅవకాశాలను తెరిచే అవకాశం ఉంది

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రోజా లవ్ స్టోరీకి 34 ఏళ్లు..సినిమాలో కూడా ఇన్ని ట్విస్టులు ఉండవు భయ్యా



మాజీ మంత్రి, వైసీపీ ఫైర్ బ్రాండ్ రోజా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తాను ఏ రంగంలో ఉన్నా అంకితభావంతో పని చేయడం ఆమెకు ఉన్న అలవాటు. అటు సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రోజా, ఇటు రాజకీయ రంగంలో కూడా తనదైన ముద్ర వేయగలిగారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా అవడంతో పాటు, మంత్రి కూడా పని చేసిన అనుభవం ఆమె సొంతం. అయితే రోజా పెళ్లి విచిత్రంగా జరిగింది. ప్రశాంత్ హీరోగా, రోజా హీరోయిన్‌గా 34 ఏళ్ల క్రితం చామంతి సినిమా విడుదలైంది.బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. అయితే ఇదే సినిమాకు రోజా భర్త సెల్వమణి సైతం పని చేయడం జరిగింది. షూటింగ్ సమయంలోనే రోజాను ఇష్టపడ్డారు సెల్వమణి.అయితే ఈ విషయాన్ని తొలుత రోజా కంటే ముందు ఆమె తల్లిదండ్రులకు తెలియజేశారు సెల్వమణి. ఆ తర్వాత రోజాకు అసలు విషయాన్ని తెలియజేశారాయన.వారి అంగీకారం కోసం సుమారు 11 ఎదురు చూశారు. రోజా , సెల్వమణి వేర్వేరు కులాలు మరియు ప్రాంతాలకు చెందినవారు. దీనివల్ల వారి వివాహం విషయంలో రోజా కుటుంబ సభ్యులు ఒప్పుకుంటారా లేదా అని సెల్వమణి కొంత ఆందోళన చెందారు. సెల్వమణి రోజాను వివాహం చేసుకోవడానికి దాదాపు 11 సంవత్సరాలు వేచి చూడాల్సి వచ్చింది.రోజా అప్పటికే స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె తన కెరీర్‌లో ఉన్నత స్థానానికి చేరుకునే వరకు సెల్వమణి ఓపికగా ఎదురు చూశారు.చివరికి, రోజా తల్లిదండ్రులు సెల్వమణిని వివాహం చేసుకోవడానికి అంగీకరించారు. వేర్వేరు నేపథ్యాలు ఉన్నప్పటికీ వారి ప్రేమను అర్థం చేసుకుని అంగీకరించడం విశేషం. రోజా మరియు సెల్వమణి 2002 ఆగస్టు 21న వివాహం చేసుకున్నారు.ఈ దంపతులకు ఒక కుమార్తె అన్షు మాలిక ఉన్నారు.

## మంచు లక్ష్మి ఇన్ స్టా గ్రామ్ హ్యాక్.. నైజీరియా నుంచి బెదిరింపు కాల్స్.. తీవ్ర ఆవేదనలో నటి



సినీ ఇండస్ట్రీకి చెందిన ప్రముఖ సెలబ్రిటీల సోషల్ మీడియా అకౌంట్స్?ను హ్యాక్?చేస్తుంటారు కొందరు ఆకతాయిలు. అలా హ్యాక్ చేసి తమకు నచ్చినట్లుగా అసభ్యకర పోస్టులు, వీడియోలు షేర్?చేస్తుంటారు. ఇలా హ్యాక్?గురైన సెలబ్రిటీలు ఎంతోమంది ఉన్నారు. ఈ క్రమంలోనే సినీ నటి, టాలీవుడ్ ప్రముఖ నటుడు మోహన్ బాబు కుమార్తె మంచు లక్ష్మికి బిగ్ షాక్ తగిలింది. ఆమె అధికారిక ఇన్ స్టా గ్రాం అకౌంట్ హ్యాక్ అయింది. ఈ విషయాన్ని మంచు లక్ష్మి స్వయంగా ప్రకటించింది. తన అధికారిక ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని ఆమె తెలిపింది. తనకు నైజీరియా నుంచి కాల్స్ వస్తున్నాయని.. తనకు మెసేజ్ చేయాలని, కాల్స్ చేయాలని బెదిరింపులు వస్తున్నాయని తనకు భయంగా ఉందని ఆవేదన చెందింది మంచు లక్ష్మి.మంచు లక్ష్మీ తాజాగా తన ఇన్ స్టా గ్రామ్ హ్యాక్ అయిందని ఎక్స్ వేదికగా ట్వీట్ వేసింది. కాస్త జాగ్రత్తగా ఉండమని, ఏదైనా మెసెజ్ వస్తే తనకు చెప్పుకొచ్చింది

# కచ్చితంగా విడాకులు తీసుకుంటాం ఒట్టు.. మరో స్టార్ కపుల్ సంచలనం.. కారణం అదేనా



ఇటీవల కాలంలో సెలబ్రిటిల విడాకులకు సంబంధించి తరచూ వార్తలు వస్తుండటం మనం చూస్తూనే ఉన్నాం. టాలీవుడ్ టూ బాలీవుడ్ ఈ విడాకుల జాబితా పెరిగిపోతూనే ఉంది. ఎవరు ఎప్పుడు విడాకులు తీసుకుంటారో తెలియడం లేదు. ప్రేమ వివాహాలు చేసుకున్నా నెలల వ్యవధిలోనే సెలబ్రిటీ కపుల్స్ విడాకుల బాట పడుతున్నారు. తాజాగా మరో జంట విడాకుల విషయం తెరపైకి వచ్చింది.

బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా, జహీర్ ఇక్బాల్ దంపతులపై సోషల్ మీడియాలో విడాకుల ప్రచారం జోరుగా సాగుతోంది. సోషల్ మీడియాలో వారిపై ట్రోలింగ్ అధికమైంది. ఈ జంట ఏ పోస్టు పెట్టినా విడాకుల గురించే కామెంట్లు చేస్తున్నారు. ఆఖరికి ఓ వ్యక్తి మీరు విడాకులు తీసుకునే రోజు దగ్గర్లోనే ఉందని ఓ పోస్ట్ కింద షాకింగ్ కామెంట్ చేశాడు. అది చూసిన సోనాక్షికి ఒక్కసారిగా కోపం వచ్చింది. అవునా.. ముందు మీ అమ్మానాన్నకు విడాకులు అవనీ.. తర్వాత కచ్చితంగా మేము తీసుకుంటాం. ఒట్టు అని వ్యంగ్యంగా రిప్లై ఇచ్చింది. అది చూసిన నెటిజెన్లు.. ఇలాంటి వాళ్లకు ఇలాగే గడ్డిపెట్టాలని సోనాక్షిని సపోర్ట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈమె కామెంట్స్ సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతున్నాయి.ఇక సోనాక్షి, జహీర్ ఇక్బాల్ ఏడేళ్లపాటు ప్రేమించుకున్నారు. 23 జూన్, 2024న వీరి పెళ్లి ఘనంగా జరిగింది. అయితే వీరిది మతాంతర విహహం కావడం వల్ల అప్పటినుంచి వీరిపై ట్రోలింగ్ జరుగుతూనే ఉంది. మరోవైపు ఇదే వ్యవహారంపై సోనాక్షి తండ్రి శతృఘ్న సిన్హా తీవ్రంగా స్పందించారు. తన కూతురు రాజ్యాంగవిరుద్ధంగా,చట్టాన్ని అతిక్రమించే విధంగా ఏ తప్పు చేయలేదే? పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులు తీసుకునే నిర్ణయం. వారి మధ్యలోకి దూరేందుకు ఎవరికీ అర్హత లేదు. వాళ్లను విమర్శించేవాళ్లకు నేనొక్కటే చెప్పదల్చుకున్నా.. వెళ్లి మీ పని చూసుకోండి. మీ జీవితాన్ని ముందు చక్క దిద్దుకోండి అని చెప్పుకొచ్చారు.ఇక హీరోయిన్ సోనాక్షి సిన్హా. దబాంగ్ సినిమాతో హిందీలో ఒక్కసారిగా పాపులర్ అయింది. ఆ తర్వాత కొన్ని హిందీ సినిమాల్లో నటించింది. జటాధర సినిమాతో తొలిసారి సిద్ధమవుతోంది.

## ఈసారి ఆ గోల్డెన్ లెగ్ బ్యూటీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్న అక్కినేని హీరో..




యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య చాలా కాలం తర్వాత సక్సెస్ ని ఎంజాయ్ చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా వరుస సినిమాలతో ప్రేక్షకులను నిరాశపరిచిన చైతూ ఈసారి 'తండేల్' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. హిట్ అవ్వడం ఒకటి అయితే రూ.100 కోట్ల క్లబ్‌లో కూడా చేరిపోవడం అక్కినేని అభిమానులకు ఫుల్ కిక్ ఇచ్చింది. ప్రస్తుతం చైతన్య 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో అనే మూవీలో నటిస్తున్నాడు. మిథికల్ యాక్షన్ థ్రిల్లర్‌లో రూపొందుతున్న ఈ చిత్రంలో చైతన్య మునుపెన్నడూ కనిపించని డిఫరెంట్ రోల్ లో నటిస్తున్నారు.అయితే ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించి ఓ వార్త ఫిల్మ్ సర్కిల్స్ లో ఫుల్ గా చక్కర్లు కొడుతుంది. నాగ చైతన్య సరసన ఈ మూవీలో గోల్డెన్ లెగ్ బ్యూటీ మీనాక్షి చౌదరి నటిస్తున్నట్టు తెలుస్తోంది. అంతే కాకుండా హీరో, హీరోయిన్స్ మధ్య జరిగే సన్నివేశాలకు సంబంధించి షూటింగ్ కూడా ప్రారంభించారని అంటున్నారు. గతేడాది చివర్లో లక్కీ భాస్కర్ సినిమాతో హిట్ అందుకున్న మీనాక్షి, ఈ ఇయర్ సంక్రాంతికి వస్తున్నాంతో మరో బ్లాక్ బస్టర్ ను అందుకుంది. దీంతో వెంకీ మామకి అదిరిపోయే హిట్ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. అల్లుడు చైతన్యకి కూడా బ్లాక్ బస్టర్ ఇవ్వడం ఖాయమని ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌లో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు.

## కన్నా చిన్నవాడే.. కానీ మగతనం ఎక్కువే..

సినీ ఇండస్ట్రీలో ఎఫైర్స్ అనేవి సర్వ సాధారణం. హీరో, హీరోయిన్ల మధ్య రొమాన్స్, ఎఫైర్లు చాలానే తెర మీదకు వచ్చాయి వస్తున్నాయి కూడా. సౌత్‌లో పోలిస్తే బాలీవుడ్ ఇలాంటివి కాస్తా ఎక్కువే అని చెప్పాలి. బాలీవుడ్‌లో హీరో, హీరోయిన్ల మధ్య రూమర్స్ చాలానే వినిపిస్తుంటాయి. బాలీవుడ్‌లో ఇప్పుడున్న హీరో , హీరోయిన్లందరూ కూడా ఒకరితో రిలేషన్ మెయిన్‌టైన్ చేసి, మరొకర్ని వివాహం చేసుకున్న వారే.మెచురిటీ పేరుతో వారు శృంగారం గురించి కూడా బహిరంగంనే మాట్లాడుతుంటారు.తాజాగా ఓ నటి తన జీవితంలో ఎదురైన అనుభవాలు గురించి వెల్లడించింది. ఆ నటి మరెవరో కాదు కునిక సదానంద్ లాల్. బాలీవుడ్ నటిగా, పాప్ గాయని, బిజినెస్ ఉమెన్ ఇలా ప్రసిద్ధి చెందిన వ్యక్తిగా కునిక సదానంద్ లాల్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. తాజాగా ఈమె తాజాగా సిద్ధార్థ్ కన్నన్ షోలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఆమె పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఆ షో లో ఆమె చాలా ఓపెన్ అయ్యారు గాయకుడు కుమార్ సానుతో తన ప్రేమ వ్యవహారం గురించి అంతేకాదు బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్ పలువురు హీరోయిన్లతో నడిపిన వ్యవహారాల గురించి అన్ని విషయాలను ఆమె ఓపెన్‌గా మాట్లాడారు.అక్షయ్ కుమార్ చాలా హ్యాండ్సమ్‌గా , ఫిట్‌గా ఉన్నారని, అంతేకాకుండా అతను తన కంటే ఒక సంవత్సరం చిన్నవాడని అన్నారు.ఆమె వ్యాఖ్యానించారు.

## మహేష్‌బాబు చేయాల్సింది బాలయ్య చేశాడు.. బొమ్మ బ్లాక్‌బస్టరే



సినీ పరిశ్రమలో నందమూరి బాలకృష్ణ, సూపర్ స్టార్ మహేష్ బాబు ఎంతో సన్నిహితంగా ఉంటారు. సూపర్ స్టార్ కృష్ణ అంటే బాలయ్యకు ప్రత్యేక అభిమానం. రాజకీయాల పరంగా తన తండ్రి ఎన్టీఆర్ ను కృష్ణ వ్యతిరేకించినప్పటికీ ఆయన మనస్తత్వం బాలయ్యకు బాగా నచ్చుతుంది. ఆయనతో కొనసాగించిన అనుబంధాన్నే మహేష్ బాబుతో కూడా కొనసాగిస్తున్నారు. సాధారణంగా సినీ పరిశ్రమలో కొన్ని కథలు ముందుగా ఒక హీరో వద్దకు చేరుకోగా డేట్లు ఖాళీ లేకపోవడం, కథ నచ్చకపోవడంలాంటి కారణాలతో వాటిని తిరస్కరిస్తారు.

## ఇన్ స్టాగ్రామ్ ఫాలోవర్లపై నోరు జారిన పూజా హెగ్డే, అంత మాట అనేసిందేంటి



సోషల్ మీడియా వచ్చిన తరువాత స్టార్స్ కు.. ఫ్యాన్స్ కు మధ్య దూరం తగ్గిపోయింది. ఇది వరకు బయట కనిపిస్తేనే సినిమా తారలను చూసేవారు, కుదిరితే మాట, లేకుంటే ఓ ఆటోగ్రాఫ్. కాని సోషల్ మీడియా వచ్చిన తరువాత డైరెక్ట్ గా తాము అనుకున్నది సోషల్ మీడియా ద్వారా చెప్పేస్తున్నారు. లైవ్ చిట్ చాట్ లో తమ ఫేవరెట్ స్టార్ తో మాట్లాడేస్తున్నారు. ప్రస్తుతం ఎక్కువగా వాడుతున్న సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఇన్ స్టాగ్రామ్.

## "ఓదెల 2" మూవీ రివ్యూ.. తమన్నా సినిమా హిట్టా ఫట్టా

తమన్నా ప్రధాన పాత్రలో నటించిన చిత్రం "ఓదెల 2" అశోక్ తేజ డైరెక్షన్‌లో, సంపత్ నంది డైరెక్షన్ సూపర్‌విజన్‌లో రూపొందింది. ఈ సినిమాను మధు అనే కొత్త నిర్మాత నిర్మించగా, ప్రమోషన్స్‌తో సినిమాపై అంచనాలు పెరుగుతూ వచ్చాయి. కరోనా సమయంలో ఓటీటీలో రిలీజ్ అయిన "ఓదెల రైల్వే స్టేషన్" అనే సినిమాకి సీక్వెల్‌గా ఈ సినిమాను రూపొందించారు. ప్రమోషన్స్ ఆసక్తికరంగా ఉండడం, సినిమా కంటెంట్ కూడా ప్రేక్షకులను ఎంగేజ్ చేసేలా అనిపించడంతో, సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూశారు. అందరూ ఎదురుచూసిన విధంగానే ఈ సినిమా ఏప్రిల్ 17వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. సినిమా ఎలా ఉంది? ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంది అనేది ఇప్పుడు రివ్యూలో చూద్దాం.ఓదెల 2 కథ: ఈ "ఓదెల 2" స్టోరీ "ఓదెల రైల్వే స్టేషన్" కథ ముగిసినప్పటి నుంచి మొదలవుతుంది. ఊరిలో ఎంతోమంది కొత్తగా పెళ్లయిన ఆడవాళ్లను శోభనం రాత్రి రేప్ చేసి చంపేస్తున్న తన భర్త తిరుపతి (వశిష్ఠ సింహా)ను రాధా (హెబ్బా పటేల్) తల నరికి చంపేస్తుంది. దీంతో ఆమె జైలు పాలవుతుంది. అయితే, ఊరివాళ్లందరూ కలిసి తిరుపతికి సమాధి బంధం అనే శిక్ష విధిస్తారు. ఈ క్రమంలో తిరుపతి ఆత్మ ప్రేతాత్మగా మారుతుంది. ఊరిలో మళ్లీ పెళ్లయిన ఆడవాళ్ల శోభనం రోజు రాత్రి వారిని రేప్ చేసి చంపేస్తున్న ఘటనలు మొదలవుతాయి. అయితే, దానికి కారణం ఊరి పూజారి శ్రీకాంత్ అయ్యంగార్, మయన్న అని అనుకుని వాళ్లను శిక్షించడానికి సిద్ధమైతే, తిరుపతి ఆత్మ కారణమని చెబుతాడు ఊరిలో తాయత్తులు వేసే అల్లా భక్షు (మురళీ శర్మ). దీంతో ఈ సమస్య నుంచి కాపాడాలని మళ్లీ రాధను కోరతారు ఊరివాళ్లు. ఇది నా వల్ల కాదని, తన అక్క, ఇప్పుడు మారిన వస్తారు.




# హెూటల్ పై డ్రగ్స్ రైడ్... మూడో అంతస్తు నుంచి దూకి హీరో పరార్



సినీ ఇండస్ట్రీలో డ్రగ్స్ కల్చర్ నానాటికీ పెరిగిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోయింది. డ్రగ్స్ వాడకం నిషిద్ధమని, ఎంతమంది అధికారులు చెప్పినా సరే వినడం లేదు. ముఖ్యంగా పబ్బులు, పార్టీలు పేరిట ఈ డ్రగ్స్ వాడుతూ మనుషులు కాస్త మృగాలుగా మారిపోతున్నారు. అయితే తాజాగా ఒక హెూటల్ లో డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఆ హెూటల్ పై డ్రగ్స్ రైడ్ నిర్వహించారు.పోలీసులు హెూటల్ ను చుట్టుముట్టారని తెలుసుకున్న ఓ హీరో హెూటల్ మూడో అంతస్తు నుంచి స్విమ్మింగ్ పూల్ లోకి దూకి మరీ పరార్ అయ్యాడు. అందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ లో రికార్డు అయ్యాయి. ప్రస్తుతం ఆ క్లిప్స్ సామాజిక మాధ్య మాల్లో వైరల్ అయ్యాయి.ప్రముఖ మలయాళ నటుడు షైన్ టామ్ చాకో కొచ్చి హెూటల్లో డ్రగ్స్ రైడ్ సమయంలో పోలీసుల నుంచి తప్పించుకుని పారిపోయాడు. మూడో అంతస్తు నుంచి స్విమ్మింగ్ పూల్ లోకి దూకి తప్పించుకున్నట్లు తెలిపారు.

## ముగ్గురు హీరోయిన్లతో అల్లు అర్జున్ యాక్షన్ విత్ రొమాన్స్, అట్లీ ప్లాన్ మామూలుగా లేదుగా



సుకుమార్ డైరెక్షన్ లో పుష్ప 2' వంటి ఇండస్ట్రీ హిట్ తరువాత అల్లు అర్జున్ చేస్తోన్న ప్రెస్టేజియస్ ప్రాజెక్ట్ గురించి రీసెంట్ గానే అనౌన్స్ మెంట్ వచ్చింది. త్రివిక్రమ్ తోనా.. అట్లీతోనా అని చానాళ్లు ఊరించారు. చివరకు అట్లీకి ముందుగా కమిట్ అయ్యాడు బన్నీ. ఈమధ్య అల్లు అర్జున్ బర్త్ డే ప్రకటించారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861